RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




పచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 02, సంచిక 30, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -10, సోమవారం - 05 - మే - 2025 , వెల రూ.5/-

## ప్రధాని మోదీతో ఎయిర్ చీఫ్ మార్షల్ కీలక భేటీ..

### సరిహద్దుల్లో ఉద్రిక్తత కారణంగా ప్రధాని మోదీ.. వరస భేటీలు




భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధ వాతావరణం కొనసాగుతున్న వేళ కేంద్రం కీలక నిర్ణయం

దేశ సైనిక దళాలకు ఆయుధాలను సరఫరా చేసే మ్యునిషన్స్ ఇండియా లిమిటెడ్‌కు చెందిన రెండు ఆయుధ కర్మాగారాల సిబ్బందికి సెలవులు రద్దు

## హడలిపోతున్న దాయాది దేశం...

### భారత వాయుసేన దాడి చేస్తుందేమోనన్న పాక్ మంత్రి

36 గంటల్లో భారత్ దాడి చేస్తుందని ఇటీవల వ్యాఖ్యానించిన పాక్ రక్షణ మంత్రి




తాజాగా భారత వాయుసేన దాడి చేస్తుందంటూ వ్యాఖ్యలు

భారత రఫేల్ యుద్ధ విమానాలను అడ్డుకున్నామని వెల్లడి

భారత్‌తో భవిష్యత్తులో ఘర్షణలు పెరుగుతాయన్న అంచనా

## యుద్ధం వస్తే 4 రోజుల్లో పాకిస్థాన్ వద్ద మందుగుండు ఖాళీ!

పాకిస్తాన్ సైన్యంలో తీవ్రంగా తగ్గిన శతఘ్ని ఆయుధ నిల్వలు.




భారత్‌తో యుద్ధం వస్తే కేవలం 4 రోజులు (96 గంటలు) మాత్రమే పోరాడే సామర్థ్యం

ఉక్రెయిన్‌కు మందుగుండు ఎగుమతి చేయడంతో పాక్ కు ఈ దుస్థితి

తగ్గిన నిల్వలతో పాక్ సైనిక వ్యూహాలపై, సంసిద్ధతపై తీవ్ర ప్రభావం

# హైదరాబాద్‌లో హైడ్రా పోలీస్ స్టేషన్

### మే 8వ తేదీన హైడ్రా పోలీస్ స్టేషన్ ను ప్రారంభించనున్న సీఎం రేవంత్

- భూ ఆక్రమణ కేసులు హైడ్రా పోలీస్ స్టేషన్‌కు
- రాణిగంజ్ లోని బుద్ధభవన్ ను ఆనుకుని ఉన్న భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ తో కలిపి రెండు అంతస్తుల్లో ఏర్పాటు
- 48 కేసులు హైడ్రా పోలీస్ స్టేషన్ కు బదిలీ చేసే అవకాశం




హైదరాబాద్: హైడ్రా స్పెషల్ పోలీస్ స్టేషన్ ను ఈ నెల 8వ తేదీ నుంచి అందుబాటులోకి రానుంది. రాణిగంజ్ లోని బుద్ధభవన్ ను ఆనుకుని ఉన్న భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ తో కలిపి రెండు అంతస్తుల్లో ఇది ఏర్పాటవుతున్నది. ఈ నెల 8వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. సర్కారు ఆస్తులను కాపాడే క్రమంలో అక్కడక్కడ ఆస్తులు కబ్జాల కు, ఆక్రమణకు గురైనట్లు నిర్ధారించిన తర్వాత హైడ్రా కూల్చివేతలు చేపట్టినా, అందుకు బాధ్యులైన వారిపై అమీన పూర్, శేరిలింగంపల్లి తదితర పోలీస్ స్టేషన్లలో ఇప్పటి వరకు నమోదైన 48 కేసులు హైడ్రా పోలీస్ స్టేషన్ కు బదిలీ చేసే అవకాశమున్నట్లు తెలిసింది. వీటిలో ముఖ్యంగా నార్నే సంస్థతో పాటు మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ తదితరులపై నమోదైన కేసులున్నాయి. ముఖ్యంగా హైడ్రాకు పోలీస్ స్టేషన్ లేకపోవటంతో కబ్జాలకు పాల్పడిన ఆక్రమణదారులపై హైడ్రా వివిధ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేయించింది. పోలీస్ స్టేషన్ అందుబా టులోకి వచ్చిన తర్వాత ఆక్రమణలు, కబ్జాలకు సంబంధించిన హైడ్రానే నేరుగా కేసులు నమోదు చేసి, నాంపల్లి కోర్టు కాంప్లెక్స్ లో హైడ్రాకు కేటాయిం చిన ప్రత్యేక కోర్టు ముందు నిందితులను హాజరు పర్చనున్నారు.

హైదరాబాద్ నగరంలో ఈ మధ్య కాలంలో భారీగా క్రేజ్ తెచ్చుకున్న ప్రాజెక్ట్ ఏదైనా ఉందా అంటే అది హైడ్రానే. హైదరాబాద్ విపత్తు స్పందన, ఆస్తుల పర్యవేక్షణ, పరిరక్షణ ఏజెన్సీ(హైడ్రా)కు ప్రజల్లో మంచి ఆదరణ ఉంది. భాగ్యనగరంలో హైడ్రాకు వస్తున్న గుర్తింపును దృష్టిలో ఉంచుకుని.. దాన్ని ఇతర జిల్లాలకు కూడా విస్తరించేందుకు రేవంత్ సర్కార్ రెడీ అయిన సంగతి తెలిసిందే. భాగ్యనగరంలో అక్రమ నిర్మాణాల కూల్చివేత, చెరువులు, పార్కులు, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ ప్రధాన లక్ష్యంగా పనిచేస్తుంది హైడ్రా. ఈ నేపథ్యంలో తాజాగా ప్రభుత్వం హైడ్రా విభాగానికి మరిన్ని అధికారాలు అప్పగించింది. కొన్ని రోజుల క్రితం హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడించినట్లుగా.. త్వరలోనే నగరంలో ప్రత్యేక హైడ్రా పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. దీనిలో భాగంగా.. ఈ నెల 8 (మే 8వ) తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో హైడ్రా పోలీస్ స్టేషన్‌ను అధికారికంగా ప్రారంభించనున్నారు.

## 1984 అల్లర్లపై రాహుల్ గాంధీ ఏమన్నారంటే..?

అమెరికాలోని బ్రౌన్ యూనివర్సిటీ కార్యక్రమంలో రాహుల్ కు సిక్కు యువకుడి ప్రశ్న

ఈ అల్లర్ల నిందితుడు సజ్జన్ కుమార్ పై కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకోలేదేమని నిలదీత

అప్పట్లో జరిగింది తప్పేనని తాను చాలాసార్లు చెప్పానన్న రాహుల్ గాంధీ

ఆ తప్పులు జరిగినప్పుడు తాను లేనని, అయినా బాధ్యత తీసుకుంటానని వెల్లడి




ఢిల్లీ: భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ హత్య అనంతరం చోటుచేసుకున్న పరిణామాలపై ఓ సిక్కు యువకుడు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని నిలదీశారు. అమెరికాలోని బ్రౌన్ యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో రాహుల్ ను నేరుగా ప్రశ్నించారు. మిగతా..2లో




## మావోయిస్టులతో మాటల్లేవు... మాట్లాడుకోవడాల్లేవ్

- మావోయిస్టులతో చర్చలు జరిపే ప్రసక్తే లేదు
- తుపాకీ వీడనంత వరకు మావోయిస్టులతో చర్చల ఊసే ఉండదు
- బీజేపీ, కాంగ్రెస్, టీడీపీ సహా ఎంతో మంది నాయకులను మందుపాతరలు పెట్టి చంపినోళ్లు నక్సల్స్
- కాంగ్రెస్ కులగణన సర్వేకు, మోదీ కులగణను పొంతనే ఉండదు
- కాంగ్రెస్ కులగణనతో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగింది

# నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు

### ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో రాజకీయ జోక్యం లేదు

అనర్హులను ఎంపిక చేస్తే చర్యలు

గ్రామాల్లో లబ్ధిదారుల పేర్లను డిస్ ప్లే చేయాలి

రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్




హుస్నాబాద్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఇందిరమ్మ ఇండ్లు ఇల్లు లేని నిరుపేదలకు అర్హులుగా ఎంపిక చేయాలని ఆదివారం రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గత 10 సంవత్సరాల్లో ఏ గ్రామానికి డబుల్ బెడ్ రూం రాలేదని, ఇప్పుడు ఊరూరికి ఇందిరమ్మ ఇళ్లు వస్తున్నాయన్నారు. మొదటి విడత ప్రతి నియోజకవర్గంలో మిగతా..2లో






## ప్రధాని మోదీతో ఎయిర్ చీఫ్ మార్షల్ కీలక భేటీ..

### సరిహద్దుల్లో ఉద్రిక్తత కారణంగా ప్రధాని మోదీ.. వరస భేటీలు

ఢిల్లీ: భారత్, పాకిస్తాన్ సరిహద్దుల్లో ఉద్రిక్తతల వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ.. జాతీయ భద్రతా సలహాదారు, ఎయిర్‌చీఫ్ మార్షల్ ఏపీ సింగ్‌తో తాజాగా సమావేశమయ్యారు. ఈ నేపథ్యంలో ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నారనేది ఆసక్తికరంగా మారింది. ఇక, సరిహద్దుల్లో ఉద్రిక్తత కారణంగా ప్రధాని మోదీ.. వరస భేటీలు అవుతున్నారు. ఇప్పటికే త్రివిధ దళాల అధికారులతో భేటీ అయ్యారు. ఇదిలా ఉండగా.. భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధ వాతావరణం కొనసాగుతున్న వేళ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. దేశ సైనిక దళాలకు ఆయుధాలను సరఫరా చేసే మ్యునిషన్స్ ఇండియా లిమిటెడ్‌కు చెందిన రెండు ఆయుధ కర్మాగారాల సిబ్బందికి సెలవులు రద్దు చేశారు. మహారాష్ట్రలోని చంద్రపుర్ జిల్లా కర్మాగారంతోపాటు మధ్యప్రదేశ్‌లోని జబల్‌పుర్ జిల్లా ఖమరియాలో ఉన్న ఆర్డినన్స్ ఫ్యాక్టరీ సిబ్బందికి శుక్రవారం ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. జాతీయ భద్రతతోపాటు ప్రస్తుత కీలక సమయంలోని నిర్వహణ అత్యవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు చంద్రపుర్ జిల్లా కర్మాగారం అధికారులు పేర్కొన్నారు. ఏప్రిల్‌లో ఉత్పత్తి లక్ష్యాలను సాధించలేకపోయామని, ఆ లోటును భర్తీ చేయడానికే దీర్ఘకాల సెలవులను తక్షణం రద్దు చేస్తున్నట్లు ఖమరియా ఫ్యాక్టరీ అధికారులు తెలిపారు.

## హడలిపోతున్న దాయాది దేశం...

### భారత వాయుసేన దాడి చేస్తుందేమోనన్న పాక్ మంత్రి

ఢిల్లీ: పహల్గామ్ టెర్రర్ అటాక్ తర్వాత భారత్ తమపై ఏ క్షణంలో ప్రతీకార దాడులు చేస్తుందోనన్న భయం పాకిస్థాన్ నేతల్లో కనిపిస్తోంది. గత కొన్నిరోజులుగా పాక్ మంత్రులు, మాజీ మంత్రులు, ఇతర నేతలు చేస్తున్న వ్యాఖ్యలే అందుకు నిదర్శనం. భారత్ తమపై 36 గంటల్లో దాడి చేయనుందంటూ కొద్ది రోజుల క్రితం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్, తాజాగా మరోసారి అలాంటి వ్యాఖ్యలు చేశారు. ఆ గడువు ముగిసి నాలుగు రోజులు గడిచినా భారత్ నుంచి ఎటువంటి స్పందన లేకపోవడంతో, ఆయన ఇప్పుడు కొత్త వాదనలను తెరపైకి తెచ్చారు. భారత్ వాయుసేన తమపై దాడి చేసే అవకాశాలున్నాయని తాజాగా అంచనా వేశారు. పాకిస్థాన్‌కు చెందిన ఏఆర్‌వై న్యూస్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఖవాజా ఆసిఫ్ ఈ వ్యాఖ్యలు చేశారు. తమ గగనతలంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించిన భారత రఫేల్ యుద్ధ విమానాలను తమ వాయుసేన విజయవంతంగా అడ్డుకుందని చెప్పుకొచ్చారు. అయితే, ఈ ఘటన ఎప్పుడు, ఎక్కడ జరిగిందనే వివరాలను ఆయన వెల్లడించలేదు. మరోవైపు, జియో న్యూస్ ఛానెల్‌తో మాట్లాడుతూ ఖవాజా ఆసిఫ్ మరింత తీవ్ర స్వరంతో హెచ్చరికలు జారీ చేశారు. సింధు నదిపై భారత్ ఏదైనా నిర్మాణం చేపట్టడానికి ప్రయత్నిస్తే, దానిని దాడి చేసి కూల్చివేస్తామని ఆయన బెదిరించారు. భారత్ అలాంటి ప్రయత్నాలు చేయడమే దురాక్రమణగా పరిగణిస్తామని పేర్కొన్నారు. "దౌర్జన్యం అంటే కేవలం తూటాలు పేల్చడం మాత్రమే కాదు, నీటిని ఆపడం, మళ్లించడం వంటివి కూడా దౌర్జన్యమే. అదే జరిగితే పాకిస్థాన్ ఆకలి చావులను చూడాల్సి వస్తుంది. వారు (భారత్) ఏదైనా నిర్మాణానికి ప్రయత్నిస్తే, పాక్ దానిని కూల్చేస్తుంది" అంటూ ఆసిఫ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాలక్రమేణా భారత్‌తో ఘర్షణలు పెరిగే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయని, తగ్గే సూచనలు కనిపించడం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను చక్కదిద్దేందుకు పలు దేశాలు ప్రయత్నాలు చేస్తున్నాయని కూడా ఆయన తెలిపారు. గత నెల చివర్లో, భారత్‌లో జరిగిన సీసీఎస్ (క్యాబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ) సమావేశం అనంతరం, ఉగ్రవాదులపై చర్యలకు భారత సైన్యానికి పూర్తి అధికారాలు లభించిన నేపథ్యంలో, ఖవాజా ఆసిఫ్ సంచలన ప్రకటన చేశారు. భారత్ 24 నుంచి 36 గంటల్లో తమపై సైనిక చర్య చేపట్టే అవకాశం ఉందని ఆయన పేర్కొనడం అప్పట్లో తీవ్ర కలకలం రేపింది. అయితే, ఆయన చెప్పినట్లుగా ఎటువంటి దాడి జరగకపోవడంతో, తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## యుద్ధం వస్తే 4 రోజుల్లో పాకిస్థాన్ వద్ద మందుగుండు ఖాళీ!

ఢిల్లీ: పాకిస్తాన్ సైన్యం వద్ద శతఘ్ని ఆయుధాల (ఆర్టిలరీ) నిల్వలు అత్యంత ప్రమాదకర స్థాయికి పడిపోయాయని, ఒకవేళ భారత్‌తో పూర్తిస్థాయి యుద్ధం సంభవిస్తే కేవలం నాలుగు రోజులు మాత్రమే పోరాడగలిగే పరిస్థితి నెలకొందని ఏఎన్ఐ వార్తా సంస్థ నివేదించింది. ఈ పరిణామం పాకిస్తాన్ సైనిక సంసిద్ధతపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతోంది. పాతబడిన ఆయుధ ఉత్పత్తి కేంద్రాలు, పెరుగుతున్న ప్రపంచ డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తి చేయలేకపోవడం, ఇటీవల ఉక్రెయిన్‌కు పెద్ద ఎత్తున ఆయుధాలను ఎగుమతి చేయడం వంటి కారణాల వల్ల పాకిస్తాన్ ఆయుధ కర్మాగారాలు నిల్వలను తిరిగి భర్తీ చేయడంలో విఫలమవుతున్నాయని సమాచారం. ముఖ్యంగా, అధిక తీవ్రతతో కూడిన పోరాటం జరిగితే, ప్రస్తుత నిల్వలు కేవలం 96 గంటలకు మాత్రమే సరిపోతాయని అంచనా వేస్తున్నారు. ఎం109 హోవిట్జర్ ఫీల్డ్ గన్స్ కోసం అవసరమైన 155ఎంఎం శతఘ్ని గుళ్లు, బిఎం-21 రాకెట్ లాంచర్ల కోసం వాడే 122ఎంఎం రాకెట్ల కొరత కారణంగా సైన్యం రక్షణ సామర్థ్యాలు గణనీయంగా బలహీనపడ్డాయని తెలుస్తోంది. ఈ ఆయుధ నిల్వల కొరత, పాకిస్తాన్ సైనిక సంసిద్ధతపై తీవ్ర ప్రభావం చూపుతోందని, ముఖ్యంగా భారత్ నుంచి ఎదురయ్యే దాడులను ప్రతిఘటించే సామర్థ్యాన్ని ఇది దెబ్బతీస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ పరిస్థితిపై పాకిస్తాన్ సైనిక నాయకత్వంలో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోందని, 2024 మే 2న జరిగిన ప్రత్యేక కార్ప్స్ కమాండర్ల సమావేశంలో కూడా ఈ విషయంపై చర్చించినట్లు సమాచారం. గతంలో మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఖమర్ జావేద్ బాజ్వా కూడా భారత్‌తో సుదీర్ఘకాలం పోరాడేందుకు పాకిస్తాన్‌కు తగినన్ని ఆయుధ నిల్వలు, ఆర్థిక స్థోమత లేవని వ్యాఖ్యానించడం గమనార్హం. ఇప్పటికే పాకిస్తాన్ అధిక ద్రవ్యోల్బణం, పెరుగుతున్న అప్పులు, తగ్గుతున్న విదేశీ మారక నిల్వలు వంటి తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతోంది. ఈ ఆర్థిక సంక్షోభం సైనిక కార్యకలాపాలపై కూడా ప్రభావం చూపుతోంది. సైన్యానికి ఆహార సరఫరా తగ్గించడం, ఇంధన కొరత కారణంగా సైనిక విన్యాసాలను నిలిపివేయడం, వార్ గేమ్స్‌ను రద్దు చేయడం వంటి చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.

## మావోయిస్టులతో మాటల్లేవు... మాట్లాడుకోవడాల్లేవ్

కరీంనగర్: మావోయిస్టులతో చర్చలు జరిపే ప్రసక్తే లేదని సంచలన వ్యాఖ్యలు చేశారు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్. తుపాకీ వీడనంత వరకు మావోయిస్టులతో చర్చల ఊసే ఉండదు అని స్పష్టం చేశారు. మావోయిస్టులతో మాటల్లేవు... మాట్లాడుకోవడాల్లేవ్ అంటూ వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్‌లోని కొత్తపల్లిలో హనుమాన్ విగ్రహాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ..'మావోయిస్టులతో చర్చల ప్రసక్తే లేదు. తుపాకీ చేతపట్టి అమాయకులను పొట్టనపెట్టుకున్నోళ్లతో చర్చలు ఉండవ్. మావోయిస్టులను నిషేధించిందే కాంగ్రెస్. బీజేపీ, కాంగ్రెస్, టీడీపీ సహా ఎంతో మంది నాయకులను మందుపాతరలు పెట్టి చంపినోళ్లు నక్సల్స్. అమాయక గిరిజనులను ఇన్ ఫార్మర్ల నెపంతో అన్యాయంగా కాల్చి చంపి ఎన్నో కుటుంబాలకు మానసిక క్షోభ మిగిల్చినోళ్లు మావోయిస్టులు. తుపాకీ వీడనంత వరకు మావోయిస్టులతో చర్చల ఊసే ఉండదు కేంద్ర కులగణన నిర్ణయం చారిత్రాత్మకం. ఇది కాంగ్రెస్ విజయమని చెప్పడం విడ్డూరం. కాంగ్రెస్ కులగణన సర్వేకు, మోదీ కులగణను పొంతనే ఉండదు. కాంగ్రెస్ కులగణనతో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగింది. బీసీల జనాభాను తగ్గించి చూపారు. కాంగ్రెస్ మాయమాటలను జనం నమ్మడం లేదు. ఆరు గ్యారంటీల అమలులో వైఫల్యాన్ని పక్కదోవ పట్టించేందుకే కాంగ్రెస్ డ్రామాలాడుతోంది. పాస్ పోర్టు లేని విదేశీయులను గుర్తించి పంపిస్తున్నాం. రోహింగ్యాలపై కాంగ్రెస్ వైఖరి ఏమిటో చెప్పాలి. శాంతి భద్రతల సమస్యను రాజకీయం చేయడం సరికాదు. కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చినా చర్యలెందుకు తీసుకోవడం లేదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే. ఆ రెండు పార్టీలు సిగ్గు లేకుండా మావోయిస్టులతో చర్చలు జరపాలని పోటీలు పడుతున్నారు' అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## నేడు తెలంగాణకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ..

### పూర్తి షెడ్యూల్ ఇదే

హైదరాబాద్: నేడు(సోమవారం) తెలంగాణలో కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ పర్యటించనున్నారు. కాగజ్ నగర్, హైదరాబాద్‌లో జాతీయ రహదారులు ప్రారంభోత్సవం, శంకుస్థాపనలను చేయనున్నారు. ఉదయం 9 గంటలకు నాగ్ పూర్ ఎయిర్ పోర్టు నుంచి హెలికాప్టర్‌లో సిర్పూర్ కాగజ్ నగర్‌కు చేరుకోనున్నారు. ఉదయం 10.15కి కాగజ్ నగర్ చేరుకోనున్న గడ్కరీ.. 10.30 నుంచి 11.30 వరకు జాతీయ రహదారుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేయనున్నారు. ఉదయం 11.45 కు కాగజ్ నగర్ నుంచి కన్హా శాంతివనం పయనం కానున్నారు. మధ్యాహ్నం 1 గంట నుంచి 3.30 వరకు కన్హా శాంతి వనం సందర్శించనున్నారు. సాయంత్రం 4 గంటలకు బీహెచ్ఈఎల్ ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవం చేయనున్నారు. సాయంత్రం 5 గంటలకు అంబర్ పేట ఫ్లై ఓవర్ విజిట్ అండ్ ప్రారంభోత్సవం చేయనున్నారు. సాయంత్రం 6 గంటలకు అంబర్ పేట్ గ్రౌండ్‌లో సభలో పాల్గొన్ని.. పలు ప్రాజెక్టులకు వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. రాత్రి 7 గంటలకు తిరిగి బేగంపేట్ ఎయిర్ పోర్ట్ నుంచి ఢిల్లీ పయనం కానున్నారు.

## పాకిస్థాన్‌కు భారత్ మరో షాక్..

### 'బాగ్‌లిహార్' నుంచి నీటి సరఫరా నిలిపివేత



ఢిల్లీ: పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత దాయాది పాకిస్థాన్‌కు దెబ్బమీద దెబ్బ పడుతోంది. కఠిన ఆంక్షలతో పాక్‌ను కోలుకోని విధంగా భారత్ దెబ్బ కొడుతోంది. ఇప్పటికే సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేసిన భారత్... తాజాగా బాగ్‌లిహార్ ఆనకట్ట నుంచి దాయాది దేశానికి నీటి సరఫరాను నిలిపివేసింది. పాక్‌ను ఎండగట్టే చర్యల్లో ఇది రెండోది. బాగ్‌లిహార్ డ్యామ్ నుంచి నీటి ప్రవాహాన్ని ఆపేందుకు ఆ డ్యామ్ స్లూయిస్ స్పిల్‌వేపై ఉన్న గేట్లను కిందకు దించేశారు. దాంతో పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌కు ఇక్కడ నుంచి నీటి సరఫరా నిలిచిపోయింది. అయితే, ఇది స్వల్పకాల చర్యగా అధికారులు పేర్కొన్నారు. తద్వారా అవసరమైతే భారత్ కఠిన చర్యలు తీసుకోగలదని పాక్‌కు తెలియజేసినట్లైందన్నారు. 900 మెగావాట్ల జలవిద్యుత్తు ఉత్పత్తి కోసం ఈ డ్యామ్‌ను చినాబ్ నదిపై 2008లో నిర్మించారు. ఈ డ్యామ్ పొడవు దాదాపు 145 మీటర్లు. సింధు జలాల ఒప్పందం కింద పాకిస్థాన్‌కు అత్యధిక వాటా నీళ్లు లభించిన నదుల్లో చినాబ్ కూడా ఒకటి. పంజాబ్ ప్రావిన్స్‌లో ఎక్కువగా పంటపొలాలు దీనిపై ఆధారపడి ఉన్నాయి. కాగా, ఉగ్రదాడి జరిగిన తర్వాత ఏప్రిల్ 26న సింధు జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేసిన విషయం తెలిసిందే. ఇలా పహల్గామ్ పాశవిక దాడి తర్వాత దాయాది దేశాన్ని భారత్ అన్ని వైపుల నుంచి దిగ్బంధనం చేస్తోంది.

## 1984 అల్లర్లపై రాహుల్ గాంధీ ఏమన్నారంటే..?

మొదటి పేజి తరువాయి




రాహుల్ ను నేరుగా ప్రశ్నించారు. సిక్కు వ్యతిరేక అల్లర్లపై, అల్లర్ల కేసులో దోషిగా తేలిన సజ్జన్ కుమార్ వంటి నేతలపై కాంగ్రెస్ పార్టీ ఏం చర్యలు తీసుకుందని అడిగారు. సజ్జన్ కుమార్ ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నాడని గుర్తుచేశారు. భారత దేశంలో బీజేపీ ప్రభుత్వం వల్ల సిక్కులు భయపడుతూ బతకాల్సి వస్తోందని, తలపై టర్బన్ ధరించకుండా చట్టాలు చేసే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని రాహుల్ చెప్పిన విషయాన్ని ఆ విద్యార్థి గుర్తుచేశాడు. తలపాగా ధరించడం, కడా వేసుకోవడం, గురుద్వారాకు వెళ్లడం మాత్రమే కాదు సిక్కులకు భావప్రకటనా స్వేచ్ఛ కావాలని అన్నాడు. కాంగ్రెస్ పాలనలో అది లభించలేదని ఆరోపించాడు. ఇప్పటికీ కాంగ్రెస్ అగ్ర నేత అయిన మీరు (రాహుల్ గాంధీ) సిక్కులతో సయోధ్య కుదుర్చుకోలేదన్నాడు. బీజేపీ పాలన గురించి మీరు భయపెడుతున్నారు కానీ కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ సజ్జన్ కుమార్ లాంటి నేతలను వెనకేసుకు వస్తోందని విమర్శించాడు. పాకిస్థాన్ లోని ఆనంద్ పూర్ సాహిబ్ ను సిక్కులు దర్శించుకునే వీలు కల్పించేందుకు బీజేపీ సర్కారు ఓ తీర్మానం చేయగా.. కాంగ్రెస్ పార్టీ దానిని వేర్పాటువాద పత్రంగా అభివర్ణించిందని గుర్తుచేశాడు. కాంగ్రెస్ పార్టీ తీరు ఇలాగే ఉంటే బీజేపీ పంజాబ్ లోకి కూడా ప్రవేశిస్తుందని ఆ యువకుడు తేల్చిచెప్పారు. సిక్కు యువకుడి ప్రశ్నలకు రాహుల్ గాంధీ జవాబిస్తూ.. 1980లలో భారత్ లో జరిగింది తప్పేనని తాను చాలాసార్లు బహిరంగంగానే చెప్పానని వివరించారు. కాంగ్రెస్ పార్టీ గతంలో చాలా తప్పులు చేసిందని అంగీకరిస్తూనే ఆ సమయాలలో తాను లేననే విషయం గుర్తుచేశారు. అయినప్పటికీ, కాంగ్రెస్ చరిత్రలో చేసిన ప్రతి తప్పుకు తాను బాధ్యత వహించడానికి సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. అమృత్ సర్ లోని స్వర్ణ దేవాలయాన్ని చాలాసార్లు సందర్శించానని రాహుల్ తెలిపారు. అదేవిధంగా సిక్కులతో తనకు మంచి సంబంధాలు ఉన్నాయని పేర్కొన్నారు. కాగా, బ్రౌన్ యూనివర్సిటీలో జరిగిన ఈ ప్రశ్నోత్తరాలపై బీజేపీ నేత అమిత్ మాలవీయ స్పందిస్తూ.. రాహుల్ గాంధీ కేవలం భారత్‌లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా నవ్వులపాలవుతున్నారని వ్యాఖ్యానించారు.

## నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు



మొదటి విడత ప్రతి నియోజకవర్గంలో 3500 ఇళ్ల చొప్పున లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని చెప్పారు. ఎవరైనా అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు వస్తే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపికలో అవినీతి ఆస్కారం జరిగి అనర్హుల ఎంపిక చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒకటికి రెండు సార్లు పరిశీలించిన తరువాత ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారుల ఎంపిక జరగాలని పేర్కొన్నారు. అధికారులు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను పేర్లను గ్రామాల్లో డిస్ ప్లే చేయాలని ఆదేశించారు. గత పది సంవత్సరాల్లో ఏ గ్రామానికి డబుల్ బెడ్ రూమ్ రాలేదని, ఇప్పుడు ఇందిరమ్మ ఇల్లు ప్రతి గ్రామానికి వస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ఇళ్లు రాని వారు నిరాశపడాల్సిన అవసరం లేదని, రెండు నెలల్లో రెండవ విడత ఇందిరమ్మ ఇల్ల లబ్ధిదారుల ఎంపిక ప్రారంభమవుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో గ్రామాల్లో సయోధ్య లేక ఇబ్బందులు పడవద్దని, గ్రామాల్లో అందరూ కూర్చొని అర్హతలో అతిపెదవాడికి ఇల్లు రావాలని అధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.

## GoAP క్రియేటివ్‌ల్యాండ్ ఆసియాతో చారిత్రాత్మక అవగాహన ఒప్పందం

అమరావతి: ఏపీలోని కూటమి ప్రభుత్వం భారీ పెట్టుబడులే లక్ష్యంగా దూసుకెళ్తోంది. ఈ క్రమంలో తాజాగా మరో ప్రముఖ సంస్థతో కీలక ఒప్పందం చేసుకుంది. ఈ మేరకు సీఎం చంద్రబాబు నాయుడు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ప్రకటించారు. ఇండియాలోనే మొట్టమొదటి ట్రాన్స్‌మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ సిటీ అయిన క్రియేటర్ ల్యాండ్‌ను ప్రజల రాజధాని అమరావతిలో ప్రారంభించడానికి GoAP క్రియేటివ్‌ల్యాండ్ ఆసియాతో ఏపీ ప్రభుత్వం చారిత్రాత్మక అవగాహన ఒప్పందం చేసుకుందని చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు. "భారతదేశపు మొట్టమొదటి ట్రాన్స్‌మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ సిటీ అయిన క్రియేటర్‌ల్యాండ్‌ను ప్రజల రాజధాని అమరావతిలో ప్రారంభించడానికి GoAP క్రియేటివ్‌ల్యాండ్ ఆసియాతో చారిత్రాత్మక అవగాహన ఒప్పందం కుదుర్చుకుందని ప్రకటించడానికి సంతోషంగా ఉంది. 25వేల ఉద్యోగాలను సృష్టించే లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్ ఎఫ్‌డీఐని ఆకర్షించడానికి, పెద్ద ఎత్తున అభివృద్ధిని పెద్ద ఎత్తున అభివృద్ధిని తీసుకురావడానికి, స్థానిక ప్రతిభను క్రియేట్ ఇన్ ఏపీ - క్రియేట్ ఫర్ ది వరల్డ్‌కు శక్తివంతం చేయడానికి సిద్ధంగా ఉంది. ఈ ప్రపంచ స్థాయి సృజనాత్మక టౌన్‌షిప్ చలనచిత్రం, గేమింగ్, సంగీతం, వర్చువల్ ప్రొడక్షన్, లీనమయ్యే కథ చెప్పడం, ఏఐ ఆధారిత కంటెంట్‌కు కేంద్రంగా ఉంటుంది. అత్యాధునిక మౌలిక సదుపాయాలు, ప్రపంచ భాగస్వామ్యాలు, మన యువతకు నైపుణ్యం కల్పించడానికి క్రియేటర్‌ల్యాండ్ అకాడమీతో ఏపీ సృజనాత్మక, డిజిటల్ పరిశ్రమలకు ప్రపంచ గమ్యస్థానంగా మారనుంది" అని సీఎం చంద్రబాబు రాసుకొచ్చారు.

## 60 రోజుల్లోనే 339 అభివృద్ధి పనులు పూర్తి...



నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో రికార్డు సమయంలో అభివృద్ధి పనులు పూర్తి చేసిన స్థానిక శాసనసభ్యుడు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఆయన బృందం పనితీరును రాష్ట్ర ఐటీ, విద్య, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అభినందించారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఇచ్చిన మాటకు కట్టుబడి, కేవలం 60 రోజుల వ్యవధిలోనే రూ.41 కోట్ల అంచనా వ్యయంతో 339 అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయడం ఒక విశేషమని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఇంత తక్కువ సమయంలో ఇన్ని పనులు పూర్తి చేయడం రికార్డు స్థాయి పనితీరుకు నిదర్శనమని అభివర్ణించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే కోటంరెడ్డి, ఆయన బృందం పనితీరు స్ఫూర్తిదాయకమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలల కాలంలోనే నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి పెద్దపీట వేసిందని లోకేశ్ తెలిపారు. ఈ స్వల్ప కాలంలోనే రూ.231 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను నియోజకవర్గంలో ప్రారంభించినట్లు ఆయన వివరించారు. తమపై నమ్మకం ఉంచి ఓటు వేసిన ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అభివృద్ధి ఫలాలను ప్రతి గడపకూ చేర్చడంలో ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి చూపిస్తున్న చొరవ, కృషి ఆదర్శనీయమని మంత్రి కొనియాడారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, అభివృద్ధికి చిరునామాగా నియోజకవర్గాన్ని తీర్చిదిద్దాలనే తపన ప్రశంసనీయమని నారా లోకేశ్ వివరించారు.

## తెలంగాణ అమరుల స్మారకం ఆవిష్కరణకు రెండేళ్లు

హైదరాబాద్: అది ప్రత్యేక రాష్ట్ర సాధనలో అసువులు బాసిన అమరుల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన స్మారక జ్యోతి. గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ చారిత్రక కట్టడాన్ని ఆవిష్కరించి రెండేళ్లు కావస్తోంది. కానీ ఇప్పటి వరకు సందర్శకులకు అనుమతి లేకుండాపోయింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హడావుడిగా దీనిని ప్రారంభించింది. అమరుల మ్యూజియంతో పాటు మరికొన్ని పనులు వాయిదా పడ్డాయి. అలా పెండింగ్ జాబితాలో పడిపోయిన పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు పూర్తి చేయలేదు. ఫలితంగా సందర్శకులు వెళ్లేందుకు అవకాశం లేకుండా పోయింది. సెక్రటేరియట్ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆవిష్కరించారు. కానీ.. తెలంగాణ అమరుల స్మారకానికి మాత్రం ఇంకా తుది మెరుగులే దిద్దలేదు. సందర్శకులను అనుమతించడం లేదు.

ఆ దిశగా అడుగు పడలేదు..

ప్రతిరోజూ వేలాది మంది పర్యాటకులు నెక్లెస్ రోడ్డుకు వస్తుంటారు. శని, ఆదివారాలు, ఇతర సెలవు రోజుల్లో వేలాది మంది ట్యాంక్‌బండ్, లుంబిని పార్కు, ఎన్టీఆర్ పార్కు, అంబేద్కర్ విగ్రహం వంటి ప్రాంతాలను సందర్శిస్తాను. వీటితో పాటు అమరుల స్మారకాన్ని బయటి నుంచి వీక్షించాల్సిందే. కానీ.. ప్రాంగణంలోకి వెళ్లేందుకు అవకాశం లేదు. తొలి, మలి దశ ఉద్యమాల్లో అమరులైన వందలాది మంది జీవితాలను సమున్నతంగా ఎత్తిపట్టేలా మ్యూజియం ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఉంది. తెలంగాణ ఉద్యమాలపై రూపొందించిన డాక్యుమెంటరీలను కూడా ఈ మ్యూజియంలో ప్రదర్శించేందుకు ప్రత్యేకమైన హాళ్లను ఏర్పాటు చేశారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతి, ఉద్యమాలపై ప్రత్యేకంగా ఒక గ్రంథాలయాన్ని సైతం ఏర్పాటు చేయాలని భావించారు. ఇప్పటి వరకు ఈ దిశగా ఒక్క అడుగు ముందుకు పడలేదు.



అలంకారప్రాయంగా జ్యోతి..

హుస్సేన్‌సాగర్ తీరాన లుంబిని పార్కును ఆనుకొని సుమారు 3.2 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టిన తెలంగాణ అమరవీరుల స్మారకం ప్రపంచంలోనే అపురూపమైన కళాఖండంగా నిలిచింది. ఎలాంటి అతుకులు లేని స్టెయిన్‌లెస్ స్టీల్‌తో దీని నిర్మాణం చేపట్టారు. దుబాయ్‌లో ఎంతో పేరొందిన ఫ్యూచర్ మ్యూజియానికి వినియోగించిన స్టీల్‌కు అతుకులు ఉన్నాయి. కానీ ఈ స్మారకానికి మాత్రం ఎలాంటి అతుకులు లేకపోవడం విశేషం. 85000 చదరపు అడుగుల విస్తీర్ణంలో సుమారు రూ.131 కోట్లతో గత ప్రభుత్వం దీన్ని నిర్మించింది. సందర్శకులు భవనంపై ఉన్న స్మారకజ్యోతి వరకు వెళ్లేందుకు అవకాశం ఉంది. అక్కడే ఒక రెస్టరెంట్‌ను ఏర్పాటు చేయాలని భావించారు.

ఇక భవనం రెండంతస్తుల్లో.. తెలంగాణ అమరవీరుల త్యాగాలను, వీరోచిత పోరాట గాథలను స్మరించుకునేలా గ్రౌండ్‌ఫ్లోర్‌లో చిత్రపటాలు, చారిత్రక చిహ్నాలను ఏర్పాటు చేయాలని భావించారు. ప్రేక్షకులు వీక్షించేందుకు లేదా విని తెలుసుకొనేందుకు వీలుగా ఆడియో, వీడియో హాళ్లు, గ్యాలరీలను కూడా గ్రౌండ్‌ఫ్లోర్‌లోనే ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉంది. మ్యూజియంలో అక్కడక్కడా కియోస్క్‌లు, టచ్‌స్క్రీన్‌లను ఏర్పాటు చేసి వాటిద్వారా కూడా తెలంగాణ ఉద్యమ చరిత్రను, విశేషాలను భవిష్యత్‌తరాలకు తెలియజేయాలని ప్రతిపాదించారు. పై అంతస్తులో కనీసం 600 మంది కూర్చొనేందుకు వీలైన కన్వెన్షన్ హాల్ కూడా ఉంది. సాహిత్య సభలు, సమావేశాలు నిర్వహించేందుకు అనువైన హాల్ ఇది. ఆర్ట్ గ్యాలరీలను కూడా ఏర్పాటు చేయవచ్చు. కాగా.. ఇప్పటి వరకు ఏ ఒక్క ప్రతిపాదన కార్యరూపం దాల్చలేదు. దీంతో స్మారక జ్యోతి అలంకారప్రాయంగానే ఉండిపోయింది.

అంబేద్కర్ మ్యూజియం తరహాలో ఏర్పాటు చేస్తే మేలు..

ప్రస్తుతం అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం వద్ద పార్లమెంట్ ఆకృతిలో ఉన్న వేదిక భవనంలో మ్యూజియం ఏర్పాటు చేసేందుకు హెచ్ఎండీఏ చర్యలు చేపట్టింది. ఇదే తరహాలో తెలంగాణ అమరుల స్మారకం వద్ద మ్యూజియం ఏర్పాటు చేస్తే తక్కువ వ్యవధిలోనే సందర్శకులను అనుమతించేందుకు అవకాశం లభిస్తుంది. మరోవైపు ప్రభుత్వ సంస్థలకు ఆ బాధ్యతలను అప్పగించకుండా తెలంగాణ అమరుల స్మారకజ్యోతి, మ్యూజియం నిర్వహణకు స్వతంత్రంగా పని చేసే ఒక సొసైటీని ఏర్పాటు చేస్తే బాగుంటుందని పలువురు ప్రతిపాదిస్తున్నారు. రాజకీయాలకు అతీతంగా అమరుల త్యాగాలను, జ్ఞాపకాలను భావితరాలకు అందజేసేందుకు అవకాశం ఉంటుందని పేర్కొంటున్నారు.

## త్వరలోనే ఏపీకి ట్రాన్స్ మీడియా ఎంటర్టైన్‌మెంట్ సిటీ: మంత్రి కందుల దుర్గేశ్




అమరావతి: భారతదేశపు మొట్టమొదటి ట్రాన్స్ మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ సిటీని ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, క్రియేటివ్‌ల్యాండ్ ఆసియా సంస్థలు ముంబయిలో జరుగుతున్న వేవ్స్ సమ్మిట్-2025లో సహకారం అందించుకోనున్నాయని మంత్రి కందుల దుర్గేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. మే 1 నుంచి 4 వరకు తొలిసారిగా ఇండియాలో, ప్రత్యేకించి ముంబయిలో జరుగుతున్న ప్రతిష్ఠాత్మక వేవ్స్ (ది వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్)-2025లో ఈ మేరకు ఏపీ ప్రభుత్వం, క్రియేటివ్ ల్యాండ్ ఆసియా మధ్య అవగాహన ఒప్పందం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ ఎంవోయూ ద్వారా ఏపీకి వచ్చే పర్యాటకులు లీనమయ్యేలా థీమ్ పార్క్‌లు, గేమింగ్ జోన్‌లు, గ్లోబల్ సినిమా కో-ప్రొడక్షన్ జోన్‌లు ఏర్పాటు కానున్నాయని మంత్రి దుర్గేశ్ వెల్లడించారు. అంతేకాకుండా, ఉద్యోగ సృష్టి, నైపుణ్య అభివృద్ధి, పర్యాటకం, డిజిటల్ ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ఈ ఎంవోయూ దోహదం చేస్తుందని మంత్రి దుర్గేశ్ వివరించారు. ప్రస్తుతం మంత్రి కందుల దుర్గేశ్ వియత్నాంలో ఉండగా, పర్యాటక శాఖ ఎండీ ఆమ్రపాలి కాట, క్రియేటివ్‌ల్యాండ్ స్టూడియోస్ వ్యవస్థాపకురాలు, క్రియేటర్స్ ఇంక్ లండన్ చైర్మన్ సాజన్ రాజ్ కురుప్, హాలీవుడ్ నుండి గ్లోబల్ అడ్వైజరీ బోర్డు ప్రతినిధులు డేవిడ్ ఉంగర్ (సీఈవో ఆర్టిస్ట్స్ ఇంటర్నేషనల్), గ్లోబల్‌గేట్ మేనేజింగ్ డైరెక్టర్ విలియం ఫైఫర్, నికోలస్ గ్రానాటినో (చైర్మన్ నోవాక్వార్క్) ఈ ఎంవోయూపై సంతకాలు చేశారు. ఇటీవలే క్రియేటివ్ ల్యాండ్ ఆసియా ప్రతినిధులు కొందరు వెలగపూడి సచివాలయంలోని మంత్రి కార్యాలయంలో ఈ విషయంపై చర్చించారు. మంత్రి సమక్షంలో అవగాహన ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు. పర్యాటక శాఖ ఎండీ ఆమ్రపాలి కాట మాట్లాడుతూ క్రియేటర్ ల్యాండ్ ప్రాజెక్ట్ ఆవిష్కరణలతో పర్యాటక రంగాన్ని మరింత ప్రోత్సహిస్తున్నామని అన్నారు. వినోద మౌలిక సదుపాయాలు, ప్రతిభ నైపుణ్యాలు, పర్యాటకం కలిసి జీవనోపాధిని సృష్టించడానికి, స్థానిక ఆర్థిక వ్యవస్థను పెంచడానికి, ప్రపంచ సృజనాత్మక పటంలో ఆంధ్రప్రదేశ్ ప్రొఫైల్‌ను పెంచడానికి ఇది ఒక సమగ్ర దృక్పథాన్ని అందిస్తుందని తెలిపారు. భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న మౌలిక సదుపాయాలు సమ్మిళిత వృద్ధిని ఎలా నడిపిస్తాయో చెప్పడానికి ఇది ఒక బ్లూప్రింట్‌గా తాము భావిస్తున్నామని ఆమె వివరించారు.

## పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారం మొదలు కాబోతోందా?



ఢిల్లీ: పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారం మొదలు కాబోతోందా? ఇప్పటికే ఇండియన్ ఆర్మీకి ఫ్రీ హ్యాండ్ ఇచ్చేశారు ప్రధాని మోదీ. మన వీర జవాన్లు పాక్‌కి ఎలా బుద్ధి చెప్పనున్నారు? ఈ నెల 9లోపు సైనిక చర్య షురూ కానుందా? అనేది చర్చనీయాంశంగా మారింది.వరుసగా అధికార వర్గాలతో మోదీ భేటీ అవుతుండటం ఉత్కంఠ రేపుతోంది.సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. పాకిస్తాన్‌కు సూటిగా మోదీ వార్నింగ్ ఇచ్చేశారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకునే సమయం ఆసన్నమైందా? రివెంజ్ యాక్షన్ ప్లాన్ రెడీ అయిందా? ఈ నెల 9న జరగనున్న రష్యా విక్టరీ పరేడ్‌కు మోదీ, రాజ్‌నాథ్ సహా భారత్ అగ్ర నేతలు ఎవ్వరూ వెళ్లడం లేదు. రష్యా టూర్ రద్దు చేసుకుని మరీ మోదీ అదే కసరత్తులో ఉన్నారా? భద్రత, యాక్షన్ ప్లాన్‌పై మోదీ, రాజ్‌నాథ్ నేరుగా సమీక్షించడాన్ని ఎలా చూడాలి. ఇక త్రివిధ దళాల అధిపతులతో కీలక సమావేశాలు పూర్తయ్యాయి. దేశవిదేశాలతో దౌత్యపరమైన సంప్రదింపులు పూర్తయ్యాయి. ఈ నెల 9లోపు పాకిస్తాన్‌పై సైనిక చర్య షురూ కానుందా? అసలు సైనికచర్య అంటే ఏంటి? డైరెక్టుగా ఉగ్రవాదులను లేపేస్తే అవి సర్జికల్ స్ట్రైక్స్. ఆ ఉగ్రవాదుల వెనుక ఉన్న పాక్‌కి బుద్ధి వచ్చేలా యుద్ధం ప్రకటిస్తే అది సైనిక చర్య. దీనికోసమే ఇప్పుడు దేశం మొత్తం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఇక కలలో కూడా ఊహించని రీతిలో ఉగ్రవాదులను శిక్షిస్తామని కొద్ది రోజుల క్రితమే బిహార్‌లో మోదీ చెప్పారు.ప్రధాని మోదీతో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, ఇండియన్ నేవీ చీఫ్ దినేష్ త్రిపాఠి భేటీ అయ్యారు. అరేబియా సముద్రంలో నౌకా దళ సన్నద్ధతపై చర్చించారు. అంతకు ముందు ప్రధాని మోదీతో జమ్ముకశ్మీర్ సీఎం అబ్దుల్లా భేటీ అయ్యారు. జమ్ముకశ్మీర్‌లో భద్రతా పరిస్థితులపై చర్చించారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత మోదీతో ఆయనకు ఇది తొలి సమావేశం కావడం గమనార్హం.జమ్మూ కాశ్మీర్‌లో ఆర్థిక కార్యకలాపాలను ప్రోత్సహించడం, పర్యాటకాన్ని సురక్షితంగా మార్చడం, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను పెంచడం వంటి అంశాలపై ఒమర్ అబ్దుల్లా ప్రధానమంత్రితో చర్చించినట్లు తెలుస్తోంది. అయితే, ప్రధానమంత్రితో జరిగిన సమావేశంలో చర్చించిన అంశాలపై ముఖ్యమంత్రి ఇంకా ఎటువంటి ప్రకటన విడుదల చేయలేదు. సమావేశం గురించిన సమాచారం మాత్రమే అధికారికంగా ఇవ్వడం జరిగింది.

# నూతన ఆర్టీసీ బస్సును ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

సంగారెడ్డి జిల్లా , మే 04 (నేటి శుభోదయం ప్రతినిధి శ్రీనాథ్ చారి): మనూర్ మండల పరిధిలోని బోరంచ గ్రామంలో అదివారం నాడు నారాయణఖేడ్ నుండి వయా బోరంచ మీదుగా కంకొల్ వరకు నూతన ఆర్టీసీ బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి ముందుగా నారాయణఖేడ్ పట్టణం నుండి బోరంచ వరకూ ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత మూడు నెలల లో 18 నూతన ఆర్టీసీ బస్సులను నారాయణఖేడ్ నియోజకవర్గానికి తీసుకువచ్చి ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశామని . జూన్ నెలలో మరో 10 నూతన బస్సులను నారాయణఖేడ్ నియోజకవర్గనికి తీసుకొచ్చి ప్రయాణికులకు ఇబ్బంది కలవకుండా చూసుకుంటామని ఈ మేరకు మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి ని కూడా ఈ విషయం చెప్పడంతో వారు కూడా తప్పక బస్సులను అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది .అవసరమైన అన్ని రూట్లలో ప్రయాణికు అవసరాల అనుగుణంగా బస్సులు నడిపే చర్యలు తీసుకుంటున్నామని డ్రైవర్ల కొరత ఉన్నందున పది మంది కొత్త డ్రైవర్లను నియమింపజేశమని మరియు సిబ్బంది నియామకనికి చర్యలు. తీసుకుంటున్నామని ఎమ్మెల్యే అన్నారు, ప్రయాణికులు కూడా ఆర్టీసీ. సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం బస్సులో ప్రయాణించి మహిళా సోదరీమణులతో మాట్లాడి ఉచిత బస్సు సౌకర్యం ఎలా ఉందని వారిని అడగగా సౌకర్యం మాకు ఎంతో గాను ఆనందంగా ఉందని ఉచిత బస్సు వలన మాకు ఎంతో మేలు జరుగుతుందని వారు అన్నారు గతంలో మేము ఎక్కడికి వెళ్లాలన్నా ఆర్టీసీ బస్సు చార్జీలు లేక ఎక్కడికి వెళ్లే వాళ్ళము కాదని ఎవరైనా ఆస్పత్రిలో చేరిన మా బంధువులను కానీ మా తల్లిదండ్రులను గాని చూసేందుకు కానీ మా పిల్లలు హాస్టల్లో చదువుతుంటే వారిని చూడడానికి కానీ బంధువుల శుభకార్యాలకు కానీ బస్సు లో వెళ్లేందుకు డబ్బులు లేక ఎన్నోసార్లు



బాధపడే వారమని ఇప్పుడు ప్రజా ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి పాలనలో మహిళల పట్ల గౌరవంతో మహిళల కోసం ఉచిత బస్సును ఏర్పాటుచేసి మేము ఎక్కడికి వెళ్లినా ఆనందంగా వెళ్లి మా కుటుంబ సభ్యులతో సుఖవంతమైన జీవితం గడుపుతున్నామని ఎమ్మెల్యే తో మహిళలు చెప్పుకొచ్చారు.బోరంచ శ్రీ నల్ల పోచమ్మ ఆలయ పరిసరాలలో పరిశుభ్రతను పాటించాలని జాతర సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేయాలని ఆలయ నిర్వాహకులకు ఎమ్మెల్యే గ సూచించారు.అనంతరం ఎమ్మెల్యే శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో దారం శంకర్ సెట్ మున్సిపల్ వైస్ చైర్మన్,అశోక్ రెడ్డి పి.ఏ.సి.యస్ చైర్మెన్, హనుమాంన్లు,భూమయ్య, అఖిలేష్ రెడ్డి, సంజు రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి మరియు బోరంచ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బత్తుల వారి గృహప్రవేశంలో పాల్గొన్న గంగసాని దంపతులు, వైసీపీ నాయకులు



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర ) (కనిగిరి /పామూరు) : పామూరు మండలం దూబగుంట పంచాయతీ పడమటపల్లి గ్రామంలో బత్తుల లక్ష్మి నరసయ్య - రమణమ్మ ల నూతన



గృహప్రవేశం కార్యక్రమంలో పామూరు మండలం ఎంపీపీ గంగసాని లక్ష్మి, వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కార్యదర్శి గట్లా విజయ భాస్కర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కందుల శ్రీనివాసులరెడ్డి, కందుల శివరామిరెడ్డి,బత్తుల మస్తాన్ రెడ్డి,చెరుకుల చిన్నపరెడ్డి, బోయల్ల భాస్కరరెడ్డి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపి కొత్త ఇంట్లో మీకు ఎల్లప్పుడూ సంతోషం మరియు శ్రేయస్సు ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పామూరు మండల వైసీపీ నాయకులు పాల్గొన్నారు

## విశ్వ విజ్ఞాన్ వెల్ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో డ్రగ్ ఫ్రీ కంట్రీ ప్రోగ్రాం

### మల్లేపల్లి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రోగ్రాం నిర్వహణ

### యువత మత్తు పదార్థాలకి బానిస కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది సొసైటీ వ్యవస్థాపకులు మల్లారపు అరుణ్ కుమార్




(నేటి శుభోదయ) పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: రామగిరి-04: యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని విశ్వ విజ్ఞాన్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు మల్లారపు అరుణ్ కుమార్, మల్లేపల్లి రాజకుమార్ అన్నారు. ఆదివారం విశ్వ విజ్ఞాన్ వెల్ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో డ్రగ్ ఫ్రీ కంట్రీ ప్రోగ్రాం లో భాగంగా అవగాహన కార్యక్రమం బేగంపేట క్రాస్ రోడ్ వద్ద ప్రోగ్రాం ఆర్గనైజర్ మల్లెపల్లి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అవగాహన తో ఏర్పాటు చేసిన కరపత్రాలను దుకాణ సముదాయాల్లో పంచిపెట్టారు, నేటి సమాజంలో జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే, చిన్న పిల్లలు కూడా మత్తు పదార్థాలకు బానిస అవుతూ భవిష్యత్ నాశనం చేసుకుంటున్నారు. సిగరెట్ త్రాగడం వలన పిల్లల్లో కలిగే మార్పులు పట్ల వారిని గుర్తించి వారిని చిన్న పిల్లలుగా ఉన్నపుడే కౌన్సెలింగ్ ద్వారా మాన్పించే ప్రయత్నం చేయవచ్చు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి తాగే వారి సంఖ్య పెరుగుతుందని, దాని వలన పిల్లల్లో, పెద్దవాళ్ళలో చిరాకు, ఏకాగ్రత లేకపోవడం, చిన్న విషయాలకి ఇతరుల మీద ఆధారపడటం, ప్రతి దానికీ డల్ గా అవడం, నిద్రలేమి, ఆందోళన, నిలకడగా, ఒక్కదగ్గర సరిగా ఉండకపోవడం, వీటిని భరించలేక మత్తుకు బానిస అవడం లాంటివి జరుగుతుంటాయని, పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ కనబరిస్తే మత్తు పదార్థాల వంటి వాటికి అలవాటు కాకుండా చూడవచ్చు అంటూ సొసైటీ వ్యవస్థాపకులు మల్లారపు అరుణ్ కుమార్ పేర్కొన్నారు. అలాగే మత్తు పదార్థాలకు బానిస అవడం వలన గ్రామీణ ప్రాంతాల్లో యువత ఉపాధి అవకాశాలు కోల్పోతు, జీవితాన్ని దుర్భరంగా గడుపుతున్న వారిని గుర్తించి వారికి మాన్పించే ప్రయత్నాలు చేయాలని గాండ్ల మోహన్ కోరారు. ఈ కార్యక్రమములో తీగల శ్రీనివాస్, ఎరుకల రాజశేఖర్, శనిగరపు హర్ష వర్ధన్, సానమల్ల వినయ్, సాయిరామ్ గౌడ్, కొవ్వూరి శ్రీనివాస్, గద్దల లక్ష్మీనారాయణ, కోవ్వూరి దుర్గ ప్రసాద్, గుర్రం ఫ్రాన్సిస్, మేడ వినయ్, ఎం.డి.సైఫ్, కోవ్వూరి అశ్విత్, సంకే రిషి వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## 128 కోట్ల రూపాయలతో మధిర పట్టణానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం

### భూమి పూజ చేసి పనులను ప్రారంభించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు



ఖమ్మం,**(నేటి శుభోదయ):** మధిర పట్టణంలోని వైయస్సార్ విగ్రహం సమీపంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదివారం భూమి పూజ నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ మధిర పట్టణంలో అండర్ డ్రైనేజ్ ఏర్పాటు



కావాలన్నా ప్రజల చిరకాల కోరిక నెరవేర్చడానికి రూ.128 కోట్లు మంజూరు చేయించి పనులు ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. మధిర పట్టణంలో ప్రజలకు మెరుగైన మౌళిక వసతులకు కల్పనకు ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మధిర పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ప్రాజెక్టు నిర్మాణాన్ని 128 కోట్లతో చేపట్టామని, వీటికి తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా నిధులు సమ కురుస్తున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లో భాగంగా 99.56 కిలో మీటర్ల మేర సీవరేజ్ పైప్ లైన్, 6 వేల 638 గృహాలకు కనెక్షన్, 4 సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లను నిర్మిస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. పాత డంపింగ్ యార్డ్ వద్ద రాయపట్నం రోడ్డులో 5 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి, మడుపల్లిలో 0.9 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి, మధిర లేక్ వద్ద అంబర్ పేటలో 0.4 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి, ఇల్లందులపాడు సబ్ రిజిస్టర్ ఆఫీస్ వద్ద 0.5 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి నిర్మించడం జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. మధిర పట్టణంలో మేజర్ స్టార్మ్ వాటర్ డ్రైన్, ఆర్.సి.సి రిటైనింగ్ వాల్, ఓ.సి. ఈ.ఎం.ఎస్ పరికరాల అమరిక పూర్తి చేస్తామని, ఈ పనులను రెండు సంవత్సరాల సమయంలో పూర్తి చేయడం జరుగుతుందని, పనులు పూర్తి చేసిన తర్వాత నిర్మాణ సంస్థ 5 సంవత్సరాల పాటు నిర్వహణ చేయాల్సి ఉంటుందని, మధిర పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు నాణ్యతతో చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, నాణ్యత ప్రమాణాలకు ఎక్కడ రాజీ లేకుండా చూడాలని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం వల్ల పట్టణ వాసుల ఆరోగ్యం మెరుగుపడుతుందని, సీజనల్ వ్యాధుల వ్యాప్తి తగ్గిపోతుందని, పట్టణంలో పారిశుధ్యం , గ్రీనరీ పెరిగేందుకు దోహదం అవుతుందని అన్నారు. మధిర పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేలా అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. అదే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో సైతం ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఖమ్మం ఆర్డిఓ నరసింహారావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, పట్టణ అధ్యక్షులు వెంకటరమణ గుప్తా, మునిసిపల్ కమీషనర్ సంపత్, మధిర తహసీల్దార్ రాంబాబు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖనిలో అరుణోదయ రామారావు 6వ వర్ధంతి



(నేటి శుభోదయ) పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : గోదావరిఖని-04 : అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య , సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ. పెద్దపెల్లి జిల్లా కమిటీల ఆధ్వర్యంలో గోదావరిఖని. ఐ ఎఫ్ టీ యు కార్యాలయంలో కామ్రేడ్ అరుణోదయ రామారావు 6వ వర్ధంతి సందర్భంగా రామారావు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం జరిగిన సభలో సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ నరేష్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో అరుణోదయ రామారావు విప్లవ సాంస్కృతిక రంగానికి అందించిన సేవలు మరువలేనివని తన అంకిత భావం విప్లవ సాంస్కృతిక రంగంలో పనిచేసే ప్రతి కళాకారునికి ఆదర్శప్రాయం అన్నారు. తన ఆచరణ అంకుటీత దీక్ష ఎల్లవేళలా ఆచరణ నియమని తన ఆశయాలను అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ముందుకు తీసుకు వెళ్లాలని అన్నారు.పాలకవర్గాలు హిందూ ఫాసిస్టు మూకలు ప్రజల పై సాంస్కృతిక దాడికి పాలు పడుతున్న ఈ తరణంలో



రామారావు లేని లోటును పూడ్చవలసిన బాధ్యత విప్లవ సాంస్కృతిక రంగం పైన ఎంతో ఉందన్నారు. ఈ సమయంలో విప్లవ శక్తులు సాంస్కృతికంగా ఫాసీస్టు దాడిని ఎదుర్కోవడం చాలా ముఖ్యమైన తక్షణ కర్తవ్యం అని విప్లవోద్యమాన్ని ముఖ్యంగా మతోన్మాద పాసిజాన్ని నిలువరించే దిశగా విప్లవ సాంస్కృతిక ఉద్యమాన్ని బలోపేతం చేయడమే అరుణోదయ రామారావుకు నిజమైన నివాళులని అన్నారు.ఈ వర్ధంతి సభలో అరుణోదయ ,ఐ ఎఫ్ టి యు సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ నాయకులకు బి అశోక్, ఈ రామకృష్ణ, ఐ రాజేశం , జి మల్లేశం , కొంద్ర మొగిలి, తోట్ల రాయమల్లు, పెరక మండయ్య , దాసరి నరసయ్య , చంద్రయ్య , శేఖర్, నారాయణ, తిరుపతి, ఎన్ సీ బాబు, దుర్గం పోచయ్య, కిరణ్, వెంకటేష్, శ్రీనివాస్ , తిరుపతి.తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఉగ్రను మర్యాదపూర్వకంగా కలిసిన చంద్ర నరసయ్య



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) (వరికుంటపాడు/ ఉదయగిరి): వరికుంటపాడు మండలం పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో జరుగుతున్న శ్రీశ్రీశ్రీ అంకాలమ్మ తల్లి నూతన ఆలయం, విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి విచ్చేసిన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించిన మోడ్రన్ వైన్స్ అధినేత టిడిపి నాయకులు చంద్ర నరసయ్య. ఈ కార్యక్రమంలో చంద్ర మధుసూదన్ రావు, పువ్వాడి రామారావు,ముజ్జే లక్ష్మీనారాయణ, తెల్ల గొర్ల వెంకటయ్య, కొత్తలూరి మహాదేవ తదితరులు పాల్గొన్నారు

## శ్రీశ్రీశ్రీ అంకాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న చుంచు కొండయ్య



నేటి శుభోదయ( ఏపీ బ్యూరో చంద్ర) ( వరికుంటపాడు/ ఉదయగిరి): వరికుంటపాడు మండలం పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో జరుగుతున్న శ్రీశ్రీశ్రీ అంకాలమ్మ తల్లి నూతన ఆలయం మరియు విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మోపాడు రిజర్వాయర్ చైర్మన్ చుంచు కొండయ్య. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు



## శ్రీనివాసుని సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆనం, వేమిరెడ్డి, కంచర్ల, బీద, కాకర్ల



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( వరికుంటపాడు/ ఉదయగిరి): వరికుంటపాడు (వైకుంఠపురం)లో వెలసి ఉన్న శ్రీ గోదాదేవి



పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి,



నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీలు కంచర్ల శ్రీకాంత్, బీద రవిచంద్ర ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్, ఉదయగిరి మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు పెండ్యాల సూర్యనారాయణ వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి చిత్రపటాన్ని, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు భక్తులు పాల్గొన్నారు

## దళిత యువకుడు పై దాడి హేయమైన చర్య...

### దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి..

### కెవిపిఎస్ మండల కార్యదర్శి గార్లపాటి రమేష్ డిమాండ్



రాథోడ్.. **(నేటి శుభోదయ):** బోనకల్ , మే 04 :- చేర్యాల మండలం వెచ్చరేణి గ్రామంలో దళిత బిడ్డ పై భజరంగ దళం సభ్యులు బిజెపి ఆర్ఎస్ఎస్ నాయకులు విచక్షణ రహితంగా దళిత యువకుడు పై దాడి చేయడం చరిత్రలో హేయమైన చర్యయని కెవిపిఎస్ మండల కార్యదర్శి గార్లపాటి రమేష్ తీవ్రంగా ఖండించారు మండల కేంద్రమైన బోనకల్ లో విలేకరలో శనివారం మాట్లాడుతూ ఆంజనేయ స్వామి గుడిలో మ్రొక్కినందుకు దళిత యువకుడు పై దాడి చేసి కొట్టిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఆయన హెచ్చరించరు దళిత కులం చెందినవారు ఆంజనేయ స్వామి గుడి లోపలికి పోతే తప్పేంటని ఆయన అన్నారు గుడిలోకి పోయి మొక్కినందుకు బిజెపి ఆర్ఎస్ఎస్ నాయకులు దాడి చేయటం విచక్షణ రహితంగా కొట్టటం ఎక్కడ సంస్కృతని ఆయన మండిపడ్డారు వీరావణితల కన్నా గడ్డ తెలంగాణ గడ్డని అలాంటి గడ్డమీదకి మత టెర్రరిస్టులు రావడం మతం, దేవుళ్ళ పేరిట హింసను సృష్టించి దళిత సామాజిక బిడ్డలపై దాడి చేయటం ఏంటని ఆయన ప్రశ్నించారు జైశ్రీరామ్ అనే నినాదం అనే వరకు చిత్ర హింసలు పెట్టటన్నీ తీవ్రంగా ఖండిస్తున్నమన్నారు ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి దాడికి పాల్పడిన దుండగులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని శిక్షించాలని వారు కోరారు...

## మానవత్వం చాటుకున్న డివి, గాదంశెట్టి



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి/ పామూరు): మానవసేవే మాధవసేవ అన్నట్లు పామూరు మాజీ సర్పంచి డివి మనోహర్, ఆయన



బావమరిది గాదంశెట్టి సుబ్బారావు లు నడవలేని వారి పట్ల మానవత్వం చూపుతూ వారికి మూడు చక్రాల సైకిళ్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు ఎస్ డి అమీర్ బాబు, ఎస్.కె కాజా రహమతుల్లా, ఎస్.కె మాచర్ల రెహ్మాన్, సిద్ధవటం తిరుపతయ్య, షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీశ్రీశ్రీ అంకాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో

### పాల్గొన్న ఉప్పలపాటి, మెంటా, ఉప్పుగుండ్ల



నేటి శుభోదయ( ఏపీ బ్యూరో చంద్ర) ( వరికుంటపాడు/ ఉదయగిరి): వరికుంటపాడు మండలం పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో జరుగుతున్న శ్రీశ్రీశ్రీ అంకాలమ్మ తల్లి నూతన ఆలయం మరియు విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన టిడిపి నాయకులు ఉప్పలపాటి హరిబాబు, మెంటా నరసింహారావు, ఉప్పుగుండ్ల సురేష్. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు

## చిన్నారులను ఆశీర్వదించిన యారవ, పిడుగు, వాయినేని



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి/ పామూరు): యగటీల నాగార్జున అభిజ్ఞ దంపతుల కుమార్తె మరియు కుమారుడు ల ఓణీలు, పంచల వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు టిడిపి నాయకులు పిడుగు శ్రీనివాసులు వాయునేని రాఘవ లు. ఈ కార్యక్రమంలో పాలపర్తి రమణయ్య, నాయుడు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# కత్తి పట్టిన ఉగ్ర నరసింహుడు



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( వరికుంటపాడు/ పామూరు): వరికుంటపాడు మండలం కొండాయపాలెం వద్ద ఉన్న శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి, జై చత్రపతి శివాజీ మహారాజ్ అంటూ కత్తి జులిపించిన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి. ఈ కార్యక్రమంలో వరికుంటపాడు టిడిపి నాయకులు పాల్గొన్నారు

# ప్రైవేట్ విద్య దోపిడిని అరికట్టాలి

## ప్రైవేట్ పాఠశాలలకు డిఇఓ అండదండలు..



చేవేళ్ల నియోజకవర్గం మే 4(**నేటి శుభోదయ**): ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల్ కార్యదర్శి గోటూరి చరణ్ గౌడ్ ప్రైవేట్ విద్య దోపిడిని అరికట్టాలని ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల్ కార్యదర్శి చరణ్ గౌడ్ ఆదివారం నేటి శుభోదయ ప్రతి నిధి తో మాట్లాడుతూ మొయినాబాద్ మున్సిపల్ పరిధిలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మొయినాబాద్ ప్రైవేట్ ఫీజుల దందా జరుగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. విద్యాశాఖ అధికారులు పూర్తిగా ప్రైవేటు విద్యా సంస్థలకు అమ్ముడుపోయారని, అందులో భాగంగానే వచ్చే విద్యాసంవత్సరా నికి ఈ విద్యా సంవత్సరం ప్రారంభోత్సవం కాకముందే అడ్మిషన్లు చేర్చుకుంటున్నారని తల్లిదండ్రులకు మాయ మాటలు చెప్పి ఫీజు వసూలు చేస్తున్నారన్నారు. అలాంటి విద్యా సంస్థలపై విద్యాశాఖ అధికారులు జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు లేని పక్షంలో గుర్తింపు లేని విద్యా సంస్థల, వచ్చే విద్యా సంవత్సరానికి ముందుగానే అడ్మిషన్లు చేసుకుంటున్న విద్యాసంస్థల ముందు ఎస్ఎఫ్ఐ ఆందోళన నిర్వహిస్తుందని హెచ్చరించారు

## రాష్ట్ర మంత్రి ఆనం, ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యేలు కాకర్ల, ఉగ్ర, ఎమ్మెల్సీలు బీద, కంచర్ల లకు ఘన స్వాగతం పలికిన చంద్ర, ముజ్జే





నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) (వరికుంటపాడు/ ఉదయగిరి): వరికుంటపాడు మండలం పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో జరుగుతున్న శ్రీశ్రీశ్రీ అంకాలమ్మ తల్లి ఆలయం మరియు విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి విచ్చేసిన రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యేలు కాకర్ల సురేష్, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఎమ్మెల్సీలు బీద రవిచంద్ర, కంచర్ల శ్రీకాంత్ లకు మేళ తాళాలు భాజా భజంత్రీలు, టపాకాయల మోతలతో, పూలవర్షంతో ఘన స్వాగతం పలికిన వరికుంటపాడు మండల టిడిపి కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు, తెలుగు యువత అధ్యక్షులు ముజ్జే లక్ష్మీనారాయణ, నాదెండ్ల రాజా, మరియు మండల టిడిపి నాయకులు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులకు క్రేన్ సహాయంతో భారీ పూల దండలు వేసి వారు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పోలుబోయిన శ్రీకాంత్ యాదవ్, జడ్పిటిసి రావెళ్ల నాగేంద్ర, దేవన బోయిన మధు,చంద్ర నరసయ్య, చంద్ర ప్రభాకర్ నాయుడు, తెల్ల గొర్ల వెంకటయ్య, కొత్తలూరు మహాదేవ, ఆరెకొండ వెంకటరత్నం పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు

# అవనిగడ్డలో అదనపు జిల్లాకోర్టు ఏర్పాటు

అవనిగడ్డ, మే 4 ( అజయ్ నారగాని నేటి శుభోదయ ): గత కొంత కాలంగా అదనపు జిల్లా కోర్టు ను అవనిగడ్డ లో ఏర్పాటు చెయ్యాలని అవనిగడ్డ న్యాయవాదులు చేస్తున్న పోరాటం ఎట్టకేలకు ఫలించింది. ఆంధ్ర ప్రదేశ్ హై కోర్టు రిజిస్ట్రార్ (అడ్మినిస్ట్రేషన్) వారు వెంటనే మచిలీపట్నం లోని ఆరవ అదనపు జిల్లా కోర్టు ను అవనిగడ్డ కు షిఫ్ట్ చేసి, కోర్ట్ ఫక్షనింగ్ మొదలుపెట్టాలని ప్రొసీడింగ్స్ ఇచ్చారు. ఎన్నో అడ్డంకులను ఎదుర్కొని అవనిగడ్డ లో అదనపు జిల్లా కోర్టు ఏర్పాటునకు కృషి చేసిన న్యాయవాదులకు మరియు సహకరించిన అవనిగడ్డ నియోజకవర్గ ప్రజలు అందరూ కూడా ధన్యవాదాలు తెలియజేశారు

# కనకదుర్గమ్మ గుడిలో మహిళలకు రక్షణ లేదా

**విజయవాడ కనకదుర్గమ్మ గుడి లో**
**మోహన్ అనే వ్యక్తి మహిళా సిబ్బందిపై దాడి చేసిన ఘటన**
**రాష్ట్ర హోంమంత్రి ఆనిత స్పందించాలని బాధిత సిబ్బంది విజ్ఞప్తి**



విజయవాడ, మే 4 ( అజయ్ నారగాని నేటి శుభోదయ ): కనకదుర్గమ్మ గుడిలో మహిళా సిబ్బందికి రక్షణ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. మద్యం సేవించి తీవ్రంగా కొట్టిన మోహన పై వన్ టౌన్ పోలీసులకు బాధితురాలు ఫిర్యాదు చేసిందన్నారు. విజయవాడ కనకదుర్గమ్మ గుడి. లో మహిళా పని చేసుకుంటుందగా ఆదివారం ఉదయం మందు తాగి వచ్చిన మోహన్ అనే వ్యక్తి కనకదుర్గమ్మ గుడి సిబ్బంది లావణ్య పై దాడి చేసి కొట్టాడు. ముఖం మీద ముక్కు మీద తీవ్రంగా కొట్టి బూతులు తిట్టాడన్నారు. మందు తాగిన మోహన్ మహిళా సిబ్బందిపై దాడి చేసి రక్తం వచ్చేలా కొట్టడంతో బాధితురాలు బెదిరిపోయిందన్నారు. మందు తాగి బూతులు తిట్టిన మోహన్ను వెనకేసుకొస్తున్నది ఎవరు. విజయవాడలో కనకదుర్గమ్మ గుడిలో మహిళా సిబ్బందికి రక్షణ లేదా. మహిళపై కనకదుర్గ గుడిలో దాడి చేసిన మోహన్ ను తక్షణమే కఠినంగా శిక్షించాలని బాధితులు కోరుతున్నారు. ప్రతిరోజు మందు తాగి వచ్చి కనకదుర్గమ్మ గుడిలో మహిళా సిబ్బందిని వేధిస్తున్న మోహన పై ఆదివారం ఉదయం సెక్యూరిటీ సిబ్బందిపై దాడి చేసి కొట్టడం కాకుండా బూతులు తిట్టి దిక్కున్న చోట చెప్పుకోమని బెదిరించడంతోబాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసిందన్నారు. విజయవాడలో కనకదుర్గమ్మ గుడిలో మహిళలకు మహిళ సిబ్బందికి రక్షణ కల్పించాలని బాధితులు కోరుతున్నారు. మోహన పై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, హోం మంత్రి అనితకు బాధిత మహిళ విజ్ఞప్తి చేసిందన్నారు. విజయవాడ కనకదుర్గ గుడిలో పనిచేసే మహిళా సిబ్బంది లావణ్యను బెదిరిస్తూ మీ కుటుంబాన్ని నిన్ను అంతం చేస్తానని నా వెనకాల పెద్ద రౌడీ గ్యాంగ్ ఉందని నాతో పెట్టుకుంటే ఎంతో మంది ఇప్పటికే అయిపోయారని మోహన్ బెదిరించాడు అని బాధిత మహిళ లావణ్య పేర్కొంది. మహిళా సిబ్బందిని కొట్టిన మోహన్ అనేక మందిని ఇప్పటికే కొట్టి ఇబ్బంది పెట్టడమే కాకుండా తన వెనకాల బ్లేడ్ బ్యాచ్ ఉందని బ్లేడ్ బ్యాచ్ తో దాడులు చేపిస్తానని దుర్గ గుడి ఉద్యోగులకు బెదిరిస్తూనే ఉన్నాడన్నారు. రాష్ట్ర హోం మంత్రి అనిత స్పందించాలని, మోహన్ నీ కఠినంగా శిక్షించాలని దుర్గ గుడిలో మహిళా సిబ్బందికి రక్షణ కల్పించాలని బ్లేడ్ బ్యాచ్ తో బెదిరించే మోహన్ పై చర్యలు చేపట్టాలని బాధిత మహిళ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తుంది

# ప్రపంచంలో ఖరీదైన మామిడి ఇప్పుడు ఖమ్మంలోనే

## ఏకంగా కిలో రూ. 2.5 లక్షల ధర పలుకుతుంది



ఖమ్మం, నేటి శుభోదయ ( మాధవరావు యెగినాటి, ఖమ్మం, హైదరాబాద్ ) ::: ప్రపంచంలోనే ఖరీదైన 'మియాజాకి' మామిడి పండ్లు ఇప్పుడు రూరల్ మండలం శ్రీసిటిలోని రైతు గరికపాటి వెంకట్రావు వ్యవసాయ క్షేత్రంలో పంటను పండించారు. మియాజాకి మామిడి పండు ఉదారంగులో ఉండే ఈ మామిడికి ఉన్న డిమాండ్ అంతా ఇంతా కాదు. వీటి కాస్ట్ ఎంతో తెలిస్తే షాక్ అవ్వాల్సిందే. బాబోయ్ మామిడి పండ్లు ఇంత ధర ఉంటాయా? అని ఆశ్చర్యపోతాం. కిలో మియాజాకి మామిడి పండ్లు వంద కాదు వెయ్యి కాదు.. ఏకంగా రూ. 2.5 లక్షల ధర పలుకుతుంది. రూరల్ మండలం శ్రీసిటి కి చెందిన గరికపాటి వెంకట్రావ్ తన వ్యవసాయ క్షేత్రంలో కొంత మామిడి చెట్లను నాటారు. 2020లో కరోనా సమయంలో బెంగుళూర్ నుంచి మియాజాకి అనే మామిడి రకానికి చెందిన మొక్కలను 10 మొక్కలను ఒక్కో మొక్కను 10వేల చొప్పున విక్రయించి నాటారు. గత సంవత్సరం ఒక్కో చెట్టుకు 30 పండ్లు ఈ సంవత్సరం ఒక్క చెట్టు నుంచి 80 కాయలు వచ్చాయి. పంట బాగుందని బావించిన సదురు రైతు కడియం నుంచి మరో 58 మొక్కలను తెప్పించి నాటారు. మియాజాకి మామడి పండులోనూ అంతే రిచ్‌గా పోషకాలు ఉన్నాయని నిపుణులు అంటున్నారు. ఇది తీసుకుంటే కేన్సర్ రిస్క్ తగ్గుతుందని చెబుతున్నారు. వేసవి కాలం స్టార్ అయ్యింది. ఈ సీజన్‌లో వచ్చే మామిడిపండ్ల కోసం చాలా మంది ఆసక్తిగా ఎదురుచూస్తారు. దీని టేస్ట్ ముందు ఏ పండు సరిరాదు.. అందుకే దీన్ని పండ్లలో రారాజు అంటారు. దీని టేస్టే కాదు.. దీనిలోని పోషక విలువలూ సూపర్ అనాల్సిందే. మన శరీరానికి అవసరమైన విటమిన్లు, ఫైబర్, కాల్షియం, ఐరన్, యాంటీ ఆక్సిడెంట్లు, మెగ్నీషియం, పొటాషియం, ఫాస్పరస్ వంటి అన్ని అవసరమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి.మామిడి పండ్ల తింటే శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని ఎన్నో అధ్యయనాలు స్పష్టం చేశాయి. మామిడి పండ్లు కేన్సర్, కొలెస్ట్రాల్, ఊబకాయం, కంటి సమస్యలను నివారించడంలో సహాయపడుతాయి. భారతదేశంలో బంగిన పల్లి, కలెక్టర్ మామిడి, నీలవేణి, రసాలు, చెరకు రసం, చిన్న రసాలు, పెద్ద రసాలు, సువర్ణ మామిడి, అరటి మామిడి, కొబ్బరి మామిడి, మియాజాకి ఇలా అనేక రకాల మామిడి పండ్లను పండిస్తారు. వీటిలో స్పెషల్‌గా చెప్పుకోవాల్సింది.. మియాజాకి.. దీనిని ఎగ్ ఆఫ్ సన్‌షైన్ అని కూడా అంటారు. దీని ధర కిలో ఏకంగా రూ.2.70 లక్షలు. మామిడిపండు నిజానికి జపాన్‌కు చెందినది. దీనిని మియాజాకి మామిడి అని పిలుస్తారు మరియు దీనిని జపాన్‌లోని మియాజాకి నగరంలో పండిస్తారు, అందుకే ఈ పేరు వచ్చింది. ఇంక కాస్ట్లీ మామిడి పండులో ఎన్నో పోకషక విలువలు ఉన్నాయి. దీన్ని తీసుకుంటే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు అంటున్నారు. మియాజాకి మామిడి ప్రత్యేకమైన వాసన, రుచిని కలిగి ఉంటుందని డిటాక్స్‌ఫ్రీ వ్యవస్థాపకుడు, హోలిస్టిక్ న్యూట్రిషనిస్ట్ ప్రియాంషి భట్నాగర్ అన్నారు. ఇందులో కొన్ని రకాల యాంటీఆక్సిడెంట్లు,బీటా కెరోటిన్, ఫోలిక్ యాసిడ్ పుష్కలంగా ఉన్నాయి. మియాజాకి మామిడి తీసుకుంటే.. కేన్సర్ రిస్కును తగ్గిస్తుంది. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన మామిడి మియాజాకిలో క్యాన్సర్‌ను నిరోధించే గుణాలు ఉన్నాయి. దీనిని తింటే వివిధ రకాల కేన్సర్‌లు వచ్చే ప్రమాదం తగ్గుతుంది.జింక్, కాల్షియం, విటమిన్లు సి, ఇ, ఎ, కె వంటి పోషకాలు మియాజాకి మామిడిలో ఉన్నాయి. శరీరానికి అవసరమైన కాపర్, మెగ్నీషియం వంటి మూలకాలు ఇందులో ఉన్నాయి.మలబద్ధకం, అజీర్ణం లేదా ఇతర కడుపు సంబంధిత సమస్యలతో బాధపడుతుంటే.. మియాజాకి మామిడి తీసుకుంటే ఈ సమస్యలు తగ్గుతాయి. వేసవిలో ఈ మామిడి తీసుకోవడం వల్ల జీర్ణక్రియను మెరుగుపడుతుంది. తద్వారా జీర్ణ వ్యవస్థ సమస్యలు రావు.

### చర్మం సౌందర్యంగా

మియాజాకి మామిడి పండులో ఉండే విటమిన్లు, మినరల్స్ చర్మానికి మేలు చేస్తాయి. ఈ మామిడి పండు తింటే మూసుకుపోయిన చర్మం రంధ్రాలు తెరుచుకొని ముఖం కాంతివంతమవుతుంది.

### కొలెస్ట్రాల్ కరుగుతాయ్

అధిక కొలెస్ట్రాల్ గుండె జబ్బులు, స్ట్రోక్ ప్రమాదాన్ని పెంచే ఒక తీవ్రమైన సమస్య. మీరు మియాజాకి మామిడి తింటే..అది మీ కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది.

### మియాజాకి మామిడి రకం మన నెలలకు అనువైందే : రైతు గరికపాటి వెంకట్రావు

మియాజాకి మామిడి రంకం మన నేలలకు సైతం అనువైంది. ఈ రకం మామిడిని రైతులందరు విరివిరిగా పండిస్తే మార్కెటింగ్ కూడా సులువుగా ఉంటుంది అని గరికపాటి వెంకట్రావు నేటి శుభోదయ ప్రత్యేక ప్రతినిధి మాధవరావు యెగినాటి కి వివరించారు. హార్టికల్చర్ వారి సూచనల మేరకు సాగును పెంచడం జరిగింది. పండు చాలా రుచికరంగా ఉంటుంది. కడియం నుంచి ఒక్కో మొక్కను ఈ సంవత్సర రూ. 1100 లకు విక్రయించి మరో 58 మొక్కలను నాటాడం జరిగింది. పండ్లలోనే రారాజైన మియాజాకి మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది.

# ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్‌లో గ్రూప్ వార్

**ఏం చేయాలో అర్థంకాని పరిస్థితిలో**
**కేసిఆర్, కేటీఆర్**
**ఒక్కరూ ఎం ఎల్ సి మరోకరు మాజీ మంత్రి**
**అంతేకాదు వారిద్దరు సొంతపార్టీ నేతలే**
**కానీ ఎన్నడూ కలవరు, మాట్లాడుకోరు**
**సొంతపార్టీలో ఉంటూ ఇద్దరూ కలిసి అధికార పార్టీపై పోరాడాల్సింది పోయి ఆధిపత్యపోరు కోసం కయ్యానికి కాలుదువ్వుతున్నారట**




ఖమ్మం,(**నేటి శుభోదయ**): ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్న తాతా మధుసూదన్ కు సహకరించకుండా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ దూరంగా ఉండడం ఇప్పుడు పెద్ద చర్చకే దారి తీస్తుంది. అయితే ఆ మాజీ మంత్రి వ్యహరిస్తున్న తీరు ఇప్పుడు ఆ జిల్లా రాజకీయాల్లోనే కాదు. పార్టీలోను చర్చనీయాంశంగా మారింది. ఇంతకీ జిల్లా అధ్యక్షుడికి–మాజీ మంత్రి మధ్య జరుగుతున్న గ్రూప్ వారేంటి? వాచ్ దిస్ స్టోరీ. ఖమ్మం జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు, బిఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్ కి మధ్య పచ్చి గడ్డి వేస్తే భగ్గుమంటోంది. సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, జిల్లా అధ్యక్షుడు తాతా తో ఇద్దరూ సఖ్యతగా ఉన్నప్పటికి, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాత్రం వీళ్లతో కలిసి రావడం లేదట. జిల్లా కేంద్రంలో నిర్వహించే కార్యక్రమాలకు సైతం అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారట. తన నియోజకవర్గంలో మరొకరి పెత్తనాన్ని పువ్వాడ అజయ్ కుమార్ అస్సలు సహించడంలేదని టాక్. దీంతో జిల్లా కేంద్రంలో నిర్వహించాల్సిన కార్యక్రమాలను సైతం ఎవరి పరిధిలో వారు నిర్వహించుకుంటున్నారు. ఏదైనా కార్యక్రమాన్ని నిర్వహించాల్సి వస్తే జిల్లా కేంద్రం ఖమ్మం లో కాకుండా సత్తుపల్లి, మధిర లో నిర్వహిస్తున్నారట గలాబీ నేతలు. పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశిస్తే తప్ప ఆయన అనుచరులు పార్టీ కార్యక్రమాలకు హాజరు కావడంలేదట. ఇలాంటి పరిస్థితుల్లో ఖమ్మం నుండి పువ్వాడ అజయ్ కుమార్ తన శ్రేణులను తీసుకొస్తే, తాతా అనుచరులు రచ్చకు దిగుతున్నారట. దీంతో జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించే సమావేశాలు కాస్తా రసాభాసగా మారుతున్నాయట. ఇటీవల ఎమ్మెల్సీ కవిత జిల్లాకు వచ్చిన సందర్భంలో ఇరువర్గాలు బాహాబాహికి దిగడంతో వర్గపోరు బహిర్గతంగా క్యాడర్ లో పెద్ద చర్చకు దారి తీసింది. జిల్లా అధ్యక్షుడి హోదాలో తాతా మధుసూదన్ అనేక కార్యక్రమాలు నిర్వహించిన ఫలితం లేకుండా పోతుంది. తాతా మధుసూదన్ ఉన్న కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాత్రం ఎక్కడా కన్పించకపోవడం చర్చనీయాంశమైంది. కనీసం ఖమ్మం లో నిర్వహించే విలేకరుల సమావేశంలో కనీసం అటువైపు కన్నెత్తి చూడలేని స్థితి పువ్వాడ అజయ్ కుమార్ ది. జిల్లా అధ్యక్షుడిగా ఉన్న తాతా మధుసూదన్ పూర్తి స్థాయిలో సహకరించడం లేదనేది ఆ



పార్టీలో అంతా ఓపెన్ గానే చెప్పుకుంటున్నారు. అందుకే జిల్లా అధ్యక్షుడిగా ఉన్న తాతా అధికార పార్టీపై నిరసన కార్యక్రమాలు నిర్వహించాలన్నా పార్టీ బలోపేతం కోసం ఏమైనా నిర్ణయాలు తీసుకోవాలన్నా కాస్తా ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడిందట. ఇలా జిల్లా అధ్యక్షుడిని ముందుకు నడవ నీయకుండా రకరకాల డిమాండ్లతో పువ్వాడ అజయ్ కుమార్ అడ్డు పడుతుండడంతో ఏం చేయాలో అర్థంకాక తాతా తల పట్టుకుంటున్నారట. అందుకే తన నియోజకవర్గం వరకే మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పరిమితం అవుతున్నారంటూ నేతలు చెప్తున్నారు. ఓ పక్క నేతలంతా ప్రజా సమస్యలపై ఉద్యమించాలని పార్టీ అధిష్ఠానం చెప్తుంటే. ఖమ్మం జిల్లాలో మాత్రం నేతల మధ్య సఖ్యత లోపించి పార్టీ కార్యక్రమాలు అంతంత మాత్రంగానే కొనసాగుతున్నాయి. అధికార పార్టీని ఢీకొని మరోసారి అధికారంలోకి రావాలంటే కలిసి కట్టుగా నడవాల్సిన నాయకులు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఉంటే ఎలా అంటూ పార్టీ నేతలు చర్చించుకుంటున్నారు. ఇలాగే ఉంటే రాబోయే రోజుల్లో కూడా మాజీల హోదాలోనే రాజకీయాలు సాగించాల్సి ఉంటుందంటూ సీనియర్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఖమ్మం జిల్లాలో ఇద్దరు నేతల మధ్య జరుగుతున్న ఇంటర్నల్ వార్ ను పార్టీ అధిష్ఠానం ఏ విధంగా చక్కదిద్దుతుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. రాబోయే కొద్ది రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరగబోతున్నాయి. ఇలాంటి సమయంలో ఇద్దరూ కలిసి ముందుకు నడిచి పార్టీని గెలిపించాల్సిన బాధ్యత ఇద్దరిపై ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. లోకల్ బాడీ ఎన్నికల్లో గులాబీ సత్తా ఏంటో చూపించాలని పార్టీ నేతలు కూడా కోరుతున్నారు. మరి రాబోయే రోజుల్లోనైనా ఇద్దరూ కలిసి ముందుకు నడుస్తారా లేక ఇలాగే అధిపత్యం కోసం పోట్లాడుకుంటారా అనేది చూడాలి మరి.

# బృందావన్ కాలనీలో విశ్వగురు బసవేశ్వర 892 జయంతి వేడుకలు హాజరైన కార్పొరేటర్



**రాజేంద్రనగర్ ప్రతినిధి.మే4(నేటి శుభోదయ): రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీలో ఆదివారం నిర్వహించిన విశ్వగురు బసవేశ్వర 892 జయంతి ఉత్సవాలలో ముఖ్య అతిథిగా డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.స్థానిక ముఖ్య నాయకులతో లింగాయత్ కమిటీ సభ్యులతో కలిసి పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... ఇంత మంచి ఐక్యతతో కలిసి లింగాయత్ కమిటీ సభ్యులందరూ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. బసవేశ్వర ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని కోరడం జరిగింది. రాబోయే రోజుల్లో మరి ఇంకా పెద్ద ఎత్తున విశ్వగురు బసవేశ్వర జయంతి ఉత్సవాలు జరుపుకుందామని మరొకసారి అందరికీ జయంతి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జి, పాండు యాదవ్, రావుల భాస్కర్, నోముల సత్యం, శ్రీకాంత్ రెడ్డి, సుభాష్, బీర్దర్ శ్రీకాంత్, చిన్నప్ప, సంజయ్, సదానంద్ శివానంద్ పింటూ శరణు అమర్ కలప, అమ్రేష్, పవన్, హరి, మల్లికార్జున్, శేఖర్, నార్సింగ్, శంకర్ రెడ్డి, లోకేష్, శివరాజ్, అమర్, తదితరులు పాల్గొనడం జరిగింది.**

# మాజీ ఎమ్మెల్యే చేకూరి కాశయ్య కాంస్య విగ్రహాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల, మాజీ మంత్రి వనమా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , మే 04, (నేటి శుభోదయ ): కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్లో మాజీ ఎమ్మెల్యే, గురుదక్షిణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చేకూరి కాశయ్య కాంస్య విగ్రహాన్ని ప్రారంభించి, అనంతరం జరిగిన సభలో ప్రసంగించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ మంత్రి వర్యులు వనమా వెంకటేశ్వరరావు మరియు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వనమా మాట్లాడుతూ చేకూరి కాశయ్య నిబద్ధత గల నిజాయితీ గల నాయకుడని, వారితో కలిసి పనిచేయడం నాకు చాలా సంతోషం అనిపించిందని వారి విగ్రహాన్ని కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్లో



ఏర్పాటు చేసేందుకు నా సహకారం ఉండటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా అందరికీ సుపచరితుడు చేకూరి కాశయ్యని, కొత్తగూడెం నడిబొడ్డులో చేకూరి కాశయ్య విగ్రహ ప్రతిష్ట ఏర్పాటు కు మాజీ మంత్రి వనమా కృషి అమోఘమని, అధికారులు వద్దన్నా కూడా పట్టు పట్టి చేకూరి కాశయ్య విగ్రహ ప్రతిష్ట కు వనమా ఈ స్థలాన్ని కేటాయించడం చాలా సంతోషమని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు రుక్మందర్ బండారి, మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, మండల పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాగబాబు, గౌస్, హుస్సేన్, మజీద్, బొమ్మిడి రమాకాంత్, బంధుగుల శ్రీధర్, బి. శీను, హైమత్ వినోద్, సురేందర్, ఆవునూరు చంద్రయ్య, దూడల కిరణ్, జానీ, అశోక్, నగేష్, వాసు మల్ల గౌతం తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన పూలపల్లి రాజేందర్ రెడ్డి.



గండిపేట ప్రతినిధి.మే4(నేటి శుభోదయ): రాజేంద్ర నగర్ నియోజకవర్గం శాసన సభ్యులు టి. ప్రకాష్ గౌడ్ ను మర్యాద పూర్వకంగా బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి కలిశారు. సోమవారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జన్మదినం కావడంతో ఒకరోజు ముందుగానే రాజేందర్ రెడ్డి ఎమ్మెల్యే ని కలిసి ముందస్తుగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియపరిచారు. అనంతరం శాలువాతో ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు.ఇ సందర్భంలో మాజీ కార్పొరేటర్ లు సంతోషి రాజి రెడ్డి, చంద్ర శేఖర్, 16వ వార్డు ఇంచార్జి టింకు రెడ్డి, ఎ బ్లాక్ ప్రెసిడెంట్ నవీన్ కుమార్, హైదర్షాకోట్ గ్రామ అధ్యక్షుడు నర్సింగరావు, మాజీ ఎంపీటీసీ సంతోష్ ముదిరాజ్, మాజీ వార్డు మెంబర్ రవికాంత్ రెడ్డి మరియు సీనియర్ నాయకులు దశరథ్, లక్ష్మ రెడ్డి, యాది రెడ్డి, పి. వెంకట్ రెడ్డి,కుమార్ యాదవ్, రాజేష్ బాబు, ఎం. వెంకట్ రెడ్డి, మరియు పరిసర కాలనీల అధ్యక్షులు, కాలనీ వాసులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గుడివాడలో డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేస్తాం

**ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

**ఆదివారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే**

**రోడ్లపై నిలిచిన వర్షపు నీటిని తొలగించాలంటూ అధికారులకు సూచించిన ఎమ్మెల్యే**



గుడివాడ మే 4 ( అజయ్ నారగాని నేటి శుభోదయ ) గుడివాడ పట్టణ వ్యాప్తంగా డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలియచేశారు. ఆదివారం గుడివాడ పట్టణంలోని గుడ్ మెన్ పేట, కోతి బొమ్మ సెంటర్,బస్టాండ్ రోడ్డు, సత్యనారాయణపురం, అరవపేట, స్లేటరు పేట తదితర ప్రాంతాల్లో కమిషనర్ సింహాద్రి మనోహర్ తో కలిసి ఎమ్మెల్యే రాము పర్యటించారు.



ఆయా ప్రాంతాల్లో ఉదయం కురిసిన వర్షానికి రోడ్లపై వర్షపు నీరు నిలిచిపోవడాన్ని గుర్తించారు. రోడ్లపై నిలిచిన నీటిని బయటకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు పలు సూచనలు చేశారు. కొద్దిపాటి వర్షానికె పరిస్థితి ఈ విధంగా ఉంటే రాబోవు వర్షాకాలంలో సమస్య పెద్దదిగా మారే లోపు డ్రైనేజీల అభివృద్ధికి అంచనాలు రూపొందించాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము విలేకరులతో మాట్లాడుతూ గుడివాడలో దశాబ్దాలుగా ప్రజా సమస్యలపై దృష్టి పెట్టకపోవడంతో పట్టణ వ్యాప్తంగా సమస్యలు తిష్ట వేసుకుని ఉన్నాయన్నారు. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలను అభివృద్ధి చేశామన్నారు. పట్టణంలోని సమస్యలు లెక్కలేనని ఉండడంతో పట్టణంలో ఏదో ఒక ప్రాంతంలో ఇబ్బంది ఎదురవుతుందన్నారు. ప్రజా సమస్యల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రాధాన్యత ఉన్న సమస్యలను ముందుగా పరిష్కరిస్తున్నామన్నారు. రాబోవు నాలుగేళ్లలో గుడివాడ పట్టణంలో త్రాగునీరు, రోడ్లు, డ్రైనేజీల సమస్యలను పరిష్కరించే దిశగా అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పునరుద్ఘాటించారు. ఈ పర్యటనలో అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు, పలువురు మున్సిపల్ అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# భద్రాచలం త్రివేణి పాఠశాలలో 10వ తరగతి పరీక్ష ఫలితాల ప్రభంజనం







భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం , మే 04, (నేటి శుభోదయ ): త్రివేణి పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ఎం . నిఖిల్ 587/600 మార్కులతో భద్రాచలం డివిజన్ టాప్ ప్లేస్ లో నిలిచాడు. అదేవిధంగా వై .గీతా మాధురి 583/600, ఎస్ . లక్ష్మీ హాసిని 582/600 , డి . కార్తికేయన్ 581/600 మరియు పి. వర్షిత 581/600 వంటి టాప్ మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు. త్రివేణి పాఠశాలలో మొత్తం పదవ తరగతి విద్యార్థులు 89 మందికి గాను 57 మందికి పైగా 500 మార్కులతో విజయ డంకా మోగించారు. ఈ సందర్భంగా స్థానిక పట్టణ సిఐ నాగరాజు టాప్ ప్లేస్ లో నిలిచిన విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా సిఐ నాగరాజు మాట్లాడుతూ భద్రాచలం పట్టణంలోని పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో టాప్ ప్లేస్ లో నిలిచిన త్రివేణి పాఠశాలకు, సహకరించిన తల్లిదండ్రులకు మరియు బోధనా సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ఇంత అత్యధిక శాతం మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులందరకి శుభాశీస్సులు అందించారు .త్రివేణి పాఠశాలలో ప్రతి సంవత్సరం పదవ తరగతి పరీక్ష ఫలితాలలో వారి యొక్క సత్తా చాటుతున్నందుకు ,ఈ ఘనవిజయాని కి చక్కటి ప్రణాళికను రూపొందిస్తున్న యాజమాన్యాని కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నిరుపమ,ఏవో బాబురావు, వైస్ ప్రిన్సిపాల్ విమల, అకాడమిక్ ఇన్చార్జి నరేష్ ,క్యాంపస్ ఇన్చార్జి సందీప్, సురేష్ ,తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఏపీలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం

## నీట్ అభ్యర్థులు ఇబ్బందులు



విజయవాడ, మే 4 ( అజయ్ నారగాని నేటి శుభోదయ ): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలతో ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. దీంతో పాటు భారీగా ఈదురు గాలులు వీయడంతో పలు ప్రాంతాల్లో భారీ భారీ చెట్లు కుప్పకూలిపోయాయి. కోస్తా ఆంధ్రాలోని అల్లూరి, విశాఖ, ఉభయ గోదావరి, ఏలూరు, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో వానాలు పడుతున్నాయి. గాలివానకు పలు ప్రాంతాలు మొత్తం జలమయమయ్యాయి. బహిరంగ ప్రదేశాల్లో పిడుగులు పడే ఛాన్స్ ఉండటంతో ప్రజలందరూ అలర్టుగా ఉండాలని ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ సూచించింది. కృష్ణా జిల్లాలోని పెనమలూరులో జాతీయ రహదారిపై భారీ వృక్షం ఆటోపై నేల కొరిగింది.దీంతో ఆటో నుజ్జు నుజ్జ అయిపోయింది. ప్రమాదంలో ఒక వ్యక్తికి స్వల్ప గాయాలు అయ్యాయి. అలాగే, వర్షం ఎఫెక్ట్ తో నీట్ అభ్యర్థులు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని చోట్ల వర్షంలో తడుస్తూనే క్యూ లైన్ లు నిల్చున్నారు. చెకింగ్ పూర్తైన తర్వాత మాత్రమే లోపలికి అధికారులు పంపిస్తున్నారు. అడ్మిట్ కార్డు, ఐడెంటీ ప్రూఫ్ మాత్రమే అనుమతి ఇస్తున్నారు. ఎలక్ట్రానిక్ పరికరాలు, గాజులు, చెవి దిద్దులు, ఇతర వస్తువులు ఉంటే చెకింగ్ కేంద్రాల వద్ద అడ్డుకుంటున్నారు సిబ్బంది.విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

# అక్రమంగా ఉంటున్న పాకిస్తానీయులపై కార్డన్ సెర్చ్ చేపట్టాలి

**వెళ్ళిపోకుంటే తన్ని తరిమేస్తాం..**

**పాకిస్తాన్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిజెపి..**



జిల్లాప్రతినిధి పెద్దపల్లి, మే04( నేటి శుభోదయ): దేశంలో అక్రమంగా ఉంటున్న పాకిస్తాన్ జాతీయులు వెంటనే వెళ్ళిపోవాలని భారతీయ జనతా పార్టీ నాయకులు హెచ్చరించారు.రాష్ట్ర శాఖ పిలుపుమేరకుజిల్లాకేంద్రంలోని కమాన్ చౌరాస్తా వద్ద పాకిస్తానీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పట్టణ, మండల అధ్యక్షులు పెంజర్ల రాకేష్, వేల్పుల రమేష్ మాట్లాడుతూ, కాశ్మీర్లోని పహల్గాములో ముస్లీం ఉగ్రవాదులు హిందువులను టార్గెట్ చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.మరణకాండ నేపథ్యంలో భద్రతా కారణాలను దృష్టిలో ఉంచుకొని పాకిస్తాన్ జాతీయులకు వీసాలను భారత ప్రభుత్వం రద్దు చేసిందని తెలిపారు. ఏప్రిల్ 27నుండి ఈ నిబందన అమల్లోకి వచ్చిందన్న వారు పర్యాటక, వ్యాపార, ఇతర అన్నిరకాల వీసాలు కలిగిన వారు వెల్లిపోవాలని సూచించారు.దేశంలో పాకిస్తాన్ జాతీయులకు ఇచ్చిన గడువు ముగిసిందని, అనధికారికంగా ఉన్న వారిని కార్డన్ సెర్చ్ చేపట్టి, అక్రంగా ఉంటున్న వారిపై చట్టరీత్య చర్యలు తీలుకోవాలని పోలీసులను కోరారు. ఈ నిరసనలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు, సీనియర్ నాయకులు తంగేడ రాజేశ్వరరావు, పోల్సాని సంపత్ రావు, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్, ఈర్ల శంకర్, రాజాం మహంత కృష్ణ, కలవల శ్రీనివాస్ రెడ్డి, ఎర్రోళ్ల శ్రీకాంత్, పడాల శ్రీధర్, గుడ్ల సతీష్, పడాల శ్రీను, మామిడి ఉమేష్, బొడ్డుపల్లి అంజి, మోడీ సతీష్, వేణు, మధుకర్, అంజి, శివసాయి, సురేందర్, మహేష్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# భగీరధుని స్ఫూర్తితో అనుకున్నది సాధించవచ్చు

**కృష్ణా జిల్లా కలెక్టర్ డి. కె. బాలాజీ**

**కలెక్టరేట్లో ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలు**



మచిలీపట్నం,మే 4(అజయ్ నారగాని నేటి శుభోదయ): భగీరధుని స్ఫూర్తితో జీవితంలో అనుకున్నది సాధించవచ్చని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. ఆదివారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపు మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన భగీరథ మహర్షి జయంతి వేడుకల కార్యక్రమంలో భగీరథ మహర్షి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖరరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తపస్సుతో గంగను దివి నుంచి భువికి దించిన భగీరథుడు మహ తపస్వీ అన్నారు. పట్టుదలకు మారుపేరుగా నిలిచారని, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తే జీవితంలో ఏదైనా సాధించవచ్చని అన్నారు.జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖరరావు మాట్లాడుతూ ప్రయత్నానికి మారుపేరు భగీరథ మహర్షి అని, భగీరథ ప్రయత్నం స్ఫూర్తితో అసాధ్యమైన దానిని సుసాధ్యం చేసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి వీరాంజనేయ ప్రసాద్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులు, సగర కుల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులను దీవించిన శ్రీ బాలాజీ రియల్ ఎస్టేట్ చైర్మన్ వత్సవాయి రవి



ఖమ్మం, కొణిజర్ల,(నేటి శుభోదయ): మండలంలోని కొండ వనమాల సీతారామపురం గ్రామంలో చిన్నారుల ఓణీల వేడుక,అన్న ప్రసన్న కార్యక్రమంలో శ్రీ బాలాజీ రియల్ ఎస్టేట్ గ్రూప్ ఆఫ్ సంస్థల చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వత్సవాయి రవి ఆదివారం పాల్గొని చిన్నారులను దీవించారు.గ్రామానికి చెందిన మరీదు నాగేశ్వరరావు పెద్ద కుమార్తె పావని ఓణీల వేడుక చిన్న కుమార్తె లాస్య అన్న ప్రసన్న కార్యక్రమంలో చైర్మన్ రవి ముఖ్యఅతిథిగా పాల్గొని వారికి అక్షింతలు వేసి దీవెనలు అందించి ప్రత్యేక జ్ఞాపకం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సొంత పుట్టిన గ్రామంలో చిన్నారుల వేడుకలో పాల్గొని వారికి దీవెనలు అందించటం తమకెంతో సంతోషంగా ఉందని చెప్పారు.వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ భగవంతుడు మంచి భవిష్యత్తును ప్రసాదించాలని రవి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు కంపెనీ సీనియర్ మార్కెటింగ్ డైరెక్టర్ శ్రీ తోట వెంకటేశ్వర్లు,మోటపోతుల బాబురావు తదితరులు ఉన్నారు.

# తేమ శాతం వచ్చిన వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**వైరా మండలం స్నానాల లక్ష్మీపురంలో**

**ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**





ఖమ్మం, వైరా,(నేటి శుభోదయ): యాసంగి పంట కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తేమ శాతం రాగానే కొనుగోలు చేసి వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అధికారులకు సూచించారు.



ఆదివారం అదనపు కలెక్టర్, వైరా మండలంలోని స్నానాల లక్ష్మీపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, వైరా మార్కెట్ వ్యవసాయ యార్డ్ గోడౌన్ , వైరా ఎం.ఎల్.ఎస్ పాయింట్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం తేమ శాతం వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ రికార్డు చేయాలని, తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలని సెంటర్ నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు చేసిన ధాన్యం సత్వరమే మిల్లులకు తరలించేందుకు అవసరమైన మేర వాహనాల సంఖ్య పెంచాలని అదనపు కలెక్టర్ తెలిపారు. రైస్ మిల్లులు కొనుగోలు కేంద్రాల వద్ద ఎక్కడా హమాలీల కొరత రాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నాణ్యమైన ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో జరగాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ గోడౌన్ లో అందుబాటులో ఉన్న స్థలాన్ని అదనపు కలెక్టర్ పరిశీలించారు. వైరా ఎం.ఎల్.ఎస్ పాయింట్ వద్ద రికార్డులను పరిశీలిస్తూ రేషన్ షాపు, అంగన్ వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలకు సకాలంలో సన్న రకం రైస్ డెలివరీ చేయాలని సూచించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన పౌర సరఫరాల శాఖ అధికారులు



ఖమ్మం, **(నేటి శుభోదయ):** కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పౌరసరఫరాల ఖమ్మం ఆదేశంల ప్రకారం ఎన్ఫోర్స్మెంట్ టీం, డి సి ఎస్ ఓ, ఖమ్మం జిల్లాలోని వారి వారి ఏరియాలలో టీమ్ గా ఏర్పడి జిల్లాలోని నేలకొండపల్లి, ముదిగొండ, కూసుమంచి, కొనిజర్ల, సత్తుపల్లి, వైరా, తల్లాడ తదితర ప్రాంతంలోని పిపిసి సెంటర్లను ఆదివారం పర్యవేక్షించారు.



అక్కడ కాటా వేసి సిద్ధంగా ఉన్న ధాన్యం ను లారీ కాంట్రాక్టర్లతో మాట్లాడి వెంటనే హనుమకొండ నందు మనకి కేటాయించిన మిల్లులకు పంపించడం జరిగింది. అదే విధంగా మిల్లుల యందు నిలిచి ఉన్న లారీలను అన్లోడ్ చేసే ప్రక్రియను మిల్లు యజమానులతో మాట్లాడి వేగవంతం చేయడం జరిగింది. ఈ ప్రక్రియలో ఎన్ఫోర్స్మెంట్ టీం వారి వారి ఏరియాలలో పర్యవేక్షించి ప్రక్రియను వేగవంతం చేశారు. జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 1లక్ష 11 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేయడం జరిగింది. అదేవిధంగా మన జిల్లాకు కేటాయించిన హన్మకొండ మిల్లులకు ఇప్పటివరకు 2100 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేసి పంపించడం జరిగింది. అదే విధంగా అకాల వర్షాలు కురుస్తున్న కారణంగా సెంటర్ ఇన్చార్జీలకు తగు జాగ్రత్తలు తీసుకొవలసినదిగా సూచనలు చేయటం జరిగింది.

# ఒంగోలులో ఘోర రోడ్డు ప్రమాదం.. -ఆరుగురు మృతి..



ఒంగోలు, మే ( అజయ్ నారగాని నేటి శుభోదయ ): ప్రకాశం జిల్లా ఒంగోలులోని కొప్పోలులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆదివారం తెల్లవారుజామున ఒంగోలు మండలం కొప్పోలు సమీపంలో కారును వెనుక నుంచి లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన ప్రదేశానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. మరణించిన వారి మృతదేహాలను పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కాగా, ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ కొనసాగిస్తున్నారు. మరోవైపు, ఒంగోలు 16వ నెంబర్ జాతీయ రహదారిపై మూడు చోట్ల వరుస రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. వివిధ ప్రమాదాల్లో ఆరుగురు సంఘటనలోనే మృతి చెందారు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి.. వారిని ఒంగోలు రిమ్స్ కు తరలించారు. కొప్పోలు దగ్గర మొదటి ప్రమాదంలో ముందు వెళ్తున్న కారును వెనుక నుంచి లారీ ఢీకొట్టడంతో ముగ్గురు మరణించారు. రెండవ ప్రమాదంలో ముందు వెళ్తున్న లారీని కోడిగుడ్ల లోడుతో వెళ్తున్న లారీ ఢీకొట్టి బోల్తా పడింది.ఈ ఘటనలో ముగ్గురు చనిపోయారు. మూడవ ప్రమాదంలో ఇన్నోవా, లారీ, ట్రాక్టర్ ఢీకొట్టిన ఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. సంఘటన స్థలానికి చేరుకున్న జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ప్రమాద ప్రదేశాన్ని పరిశీలించారు.

## ఎండ దెబ్బ తగలకుండా కార్మికులు అప్రమత్తంగా ఉండాలి

**(బి ఎన్ కే ఎస్ ఎస్)అధ్యక్షులు చిలువేరు స్వామి**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: (నేటి శుభోదయం)-04: రాష్ట్రంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న కారణంగా ఎండ దెబ్బ తగలకుండా భవన నిర్మాణ కార్మికులు అప్రమత్తంగా ఉండాలని భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం అధ్యక్షులు చిలువేరు స్వామి అన్నారు.ఎండలో పనిచేసేటప్పుడు వడదెబ్బ తగలకుండా కార్మికులు తగు జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు.పనివేళలో మార్పులు చేసుకోవాలని, అత్యవసరమైతే తప్ప ఎండలో తిరగరాదని కార్మికులకు సూచించారు. తలపాగా లేదా టోపీ ధరించాలన్నారు.గుత్తేదారులు పని స్థలంలో కార్మికులకు చల్లని మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు.కార్మికులు నీరు మజ్జిగ ఎక్కువగా తాగాలన్నారు.తోటి కార్మికులు ఎవరైనా ఎండలో పనిచేస్తూ అస్వస్థతకు గురైతే వెంటనే వారికి ప్రథమ చికిత్స చేయించాలని అన్నారు.

# నవవధూవరులను ఆశీర్వధించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఇతర నేతలు



శంషాబాద్ ప్రతినిధి.మే4(నేటి శుభోదయ): మాజీ సర్పంచ్ లింగం యాదవ్ ఆహ్వానం మేరకు



కావ్వగూడ రహదారిలో గల గోకుల్ గార్డెన్ లో జరిగిన బాత్తుల శ్రీకాంత్ యదవ్ - ప్రావలిక వివాహ వేడుకల్లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్రో జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మణికొండ మున్సిపల్ మాజీ ఛైర్మెన్ ఇంచార్జ్ కస్తూరి నరేందర్, శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్,దూడల వెంకటేష్,అర్ గణేష్ గుప్తా.పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కొడిచర్ల శ్రీనివాస్ యాదవ్,నిరటి నర్సింహ్మ, మధు యాదవ్ , గుంటి ప్రవీణ్ కుమార్, గంధం రవీందర్ ముదిరాజ్, శేఖర్ గుప్తా, అల్వాల్ అంజయ్య, చేవెళ్ల రాజేష్, చీరల మహేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్,అంజీ ముదిరాజ్, మన్నే మధు కిరణ్, సురేష్ ముదిరాజ్,గంధం సురేష్,బాలు,శివ తదితరులు ఈ వివాహ వేడుకల్లో పాల్గొన్నారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆరాధనోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాము



గుడివాడ, మే 4 ( అజయ్ నారగాని నేటి శుభోదయ ): ప్రజలందరిపై శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కరుణాకటాక్షాలు ఉండాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. గుడివాడ శ్రీనివాస సెంటర్లో జరుగుతున్న శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 54 ఆరాధన మహోత్సవాల్లో భాగంగా దేవరకొండ నాగన్న సత్రం ప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన స్వామివారి వార్షిక కళ్యాణ మహోత్సవాల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొన్నారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారికి ఎమ్మెల్యే రాము ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆయనకు వేద పండితులు వేద ఆశీర్వచనాలు అందచేయగా ఉత్సవ కమిటీ పెద్దలు ఎమ్మెల్యే రాముకు గౌరవ సత్కారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ....శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆరాధన మహోత్సవాల్లో భాగంగా ఎంతో వైభవంగా జరుగుతున్న స్వామివారి కల్యాణ వేడుకల్లో పాల్గొనడం సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గుడివాడ శ్రీనివాస సెంటర్లో ప్రతిఏటా ఉత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ పెద్దలను ఆయన అభినందించారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి చల్లని దీవెనలు ప్రజలందరిపై ఉండాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము ఆకాంక్షించారు. విశ్వబ్రాహ్మణ సంఘీయుల ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలకు తన సంపూర్ణ సహకారం ఉంటుందని సంఘీయులకు ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ పెద్దలు కోటా నూకరాజు, పులవర్తి ఆనంద్, దుర్గా చారి, నారాయణ, పెదపాటి రవి, దుర్గాప్రసాద్, ముందూరి ప్రసాద్, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్, దేవరపల్లి కోటి మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నేడు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవం

### వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డిసిసిబి చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి



కడ్తాల్(నేటి శుభోదయ): నేడు కడ్తాల్ సింగల్ విండో సబ్ సెంటర్,ముద్విన్ గ్రామంలో ఆమనగల్ సింగల్ విండో ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా తెలిపారు.ఈ రోజు ఉదయం కడ్తాల్ లో 9 గంటల 30 నిమిషాలకు ముద్విన్ గ్రామంలో ప్రారంభించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డిసిసిబి చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి హాజరవుతున్నారని స్థానిక,మండల ప్రజా ప్రతినిధులు,మండల అధికారులు,వ్యవసాయ అధికారులు,పత్రికా ప్రతినిధులు హాజరు కావాలని ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా తెలిపారు.రైతన్నలు మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర రూ.2320/-కు వరి ధాన్యంను కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు.

## వీధి వ్యాపారులతో బి.ఆర్.ఎస్ నేతల చిట్ చాట్



మణికొండ ప్రతినిధి.మే 4(నేటి శుభోదయ): భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని మర్రిచెట్టు కూడలి నుండి మొదలుకొని శివాజినగర్ కూడలి వరకూ గల స్థానిక చిరువీధి వ్యాపారుల నందరిని మే 4 ఆదివారం రోజున ఐ.సి.ఐ.సి బ్యాంకు వద్ద ఏకీకృతం కావించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీధి వ్యాపారుల సౌకర్యార్థం వారి బ్రతుకు దెరువు కోసం చేసిన వీధి వ్యాపారుల చట్ట బద్ధత ప్రకారం అందరికీ ఐడెంటిటీ కార్డు ఇవ్వక పోగా కేవలం ఒకరిద్దరికి ఇచ్చినారనీ వాపోయారు, చట్టం విషయమై వారికి సరియైన అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ పరంగా వారికి చెందాల్సిన చట్ట భద్రతతో కూడిన వారి



ప్రాథమిక హక్కుల గురించి సవివరముగా తెలియ జేస్తూ చట్ట ప్రకారం వారికి సంక్రమించిన హద్దుల పరిధిలో వ్యాపారం చేసుకోవాలని కోరిన వారిలో సీతారాం ధూళిపాళ, అందె లక్ష్మణ్ రావు, ఏర్పుల శ్రీకాంత్, సంగం శ్రీకాంత్, గోరుకంటి విఠల్, యాలాల కిరణ్, షేక్ ఆరిఫ్, సుమనళిని, చెరుకూరి బాలాజీ, ఎస్.రేఖ, కలిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఎస్ సి రిజల్ట్స్ లో టాప్ మార్క్స్ సాధించిన త్రివేణి విద్యార్థులను అభినందించిన ఖమ్మం ఎంపీ రామసహాయం



ఖమ్మం,**(నేటి శుభోదయ):** 2025 పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన త్రివేణి విద్యార్థులను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి ఆదివారం తన క్యాంప్ కార్యాలయంలో అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సహకారంతో విద్యార్థులు చేసిన ఉత్తమ కృషి ఫలితంగానే ఈ ఫలితాలను సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ ఎం పి కి వివరించారు. ఎం పి రామసహాయం మాట్లాడుతూ క్రమశిక్షణ తో కూడిన చదువుల వల్ల ఇలాంటి విజయాలు సాధ్యమవుతాయి అని భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు సాధించాలని కొనియాడారు. నగరంలోని త్రివేణి పాఠశాలకు సంబంధించి పరీక్షకు హాజరైన విద్యార్థులలో 600 మార్కులకు గాను 587 మార్కులు సాధించి యు వి ప్రణవి టాప్ ప్లేస్ లో నిలిచారని అలాగే వరుసగా ఎస్.కె యాస్మీన్ 586, కే సరయు 584, పూజిత లక్ష్మి 582, జే లోహిత శ్రీ 581, మార్కులు సాధించి టాప్ ప్లేస్ లో నిలిచారని తెలిపారు. అలాగే 570 కి పైగా 9 మంది విద్యార్థులు 560 కి పైగా 20 మంది విద్యార్థులు 550 కి పైగా 38 మంది విద్యార్థులు 500 మందికి పైగా 140 మంది విద్యార్థులు ప్రతి ఇద్దరి విద్యార్థులలో ఒక విద్యార్థి 500 పైగా మార్కులు సాధించారని తెలియజేశారు. కాగా త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి విద్యార్థులు సాధించిన విజయాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. అంకిత భావం గల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థుల నిరంతర పరిశ్రమ కారణంగానే ఉత్తమ ఫలితాలు సాధించగలిగామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు త్రివేణి పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ ,పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్,వైస్ ప్రిన్సిపల్ స్వప్న ,ముస్తఫా, అశోక్ , క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన బట్టల షాప్ ను ప్రారంభించిన

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



కేశంపేట(నేటి శుభోదయ): షాద్ నగర్ కాలేజ్ రోడ్ లో గల అనిమల్ మెన్స్ వేర్ కేశంపేట మండలం పోమాల్ పల్లి గ్రామానికి చెందిన యువకుడు పబ్బే కరుణాకర్ నూతన బట్టల షాప్ ను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు యువత సొంతంగా ఎదగాలి అని కష్టపడి పనిచేసి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. యువత అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అగ్గనూర్ బస్వం, జ్మమద్ ఖాన్,కొమ్ము కృష్ణ, యూత్ కాంగ్రెస్ నాయకులు కదిర్,పోమల్ పల్లి మాజీ సర్పంచ్ కృష్ణయ్య,డిప్యూటీ సర్పంచ్అనుమగాళ్ల రమేష్,ఇటమోని మహేష్,శ్రీనివాస్,తిరుమలయ్య, చంద్రయ్య, యాదయ్య, మల్లేష్,నర్సింలు, శ్రీకాంత్, మహేష్, అంజయ్య,భరత్,అనిల్,జంగయ్య,శ్రీను, గ్రామస్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు ప్రజల దశాబ్దాల కల నెరవేర్చాం

### గ్రామ గ్రామానికి రవాణా సౌకర్యం కల్పించాం

### హైటెక్ తరహాలో ఆరు నెలలో బస్టాండ్ ఏర్పాటు చేయడానికి చర్యలు

### ప్రజల అభిప్రాయం మేరకే ప్రజా పాలన కొనసాగింపు

### రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

### ములుగు జిల్లా కేంద్రంలో 4.80 కోట్లతో నూతన ఆర్టీసీ బస్ స్టేషన్ కి శంకుస్థాపన చేసిన మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క

వరంగల్, ములుగు, నేటి శుభోదయ ( మాధవరావు యెగినాటి) : ములుగు జిల్లా ప్రజల దశాబ్దాల కళ జిల్లా కేంద్రంలో నూతన బస్టాండ్ ఏర్పాటుతో నెరవేర్చబోతున్నామని, హైటెక్ తరహాలో



నూతన బస్టాండ్ ను ఆరు నెలల లోపు పూర్తి చేసి ప్రారంభించడం జరుగుతుందని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలన్నింటికీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నామని వివరించారు. ఆదివారం జిల్లా కేంద్రంలో , రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. లతో కలిసి నాలుగు కోట్ల 80 లక్షల రూపాయలతో చేపట్టనున్న నూతన బస్టాండ్ నిర్మాణ పనులకు మంత్రి



పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. జిల్లాకు చేరుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ కు మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్, ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గట్టమ్మ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రులు భారీ ర్యాలీగా జిల్లా కేంద్రానికి చేరుకోగా అభిమానులు గజమాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజల అభిప్రాయం మేరకే ప్రజా పాలన ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెడుతుందని, తాము ఇచ్చిన హామీలను కాకుండా నూతన పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లా కేంద్రంలోని బస్టాండ్ 1989 లో నిర్మించగా ప్రస్తుతం బస్టాండ్



పరిస్థితి బాగాలేదని సోదరీమణి సీతక్క తెలుపగానే నూతన బస్టాండ్ నిర్మాణానికి నిధులు కేటాయించామని, మంగపేట మండలంలో 50 లక్షల రూపాయలతో నూతన బస్టాండ్ నిర్మాణ పనులు పూర్తి అవుతున్నాయని అన్నారు. రానున్న రోజులలో మంగపేట మండల కేంద్రంలోని నూతన బస్టాండును ప్రారంభించడమే కాకుండా ఏటూరు నాగారం మండల కేంద్రంలో ఏడు కోట్ల రూపాయలతో చేపట్టనున్న బస్ డిపో పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని వివరించారు. జిల్లా కేంద్రానికి సమీపంలోని ప్రేమనగర్ వద్ద గిరిజన యూనివర్సిటీ, సమీకృత కలెక్టరేట్ కార్యాలయం, వైద్య కళాశాల ఉన్న కారణంగా ఎకరం స్థలంలో 45 లక్షల రూపాయలతో నూతన బస్టాండ్ నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతుందని హామీ ఇచ్చారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి మహిళా సంఘాల వారిచే 600 బస్సులను కొనుగోలు చేసి బస్సు యజమానులుగా చేశామని, ములుగులో చేపట్టనున్న నూతన బస్టాండ్ నిర్మాణ పనులను చేపట్టిన ప్రగతిని ప్రతినెల అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దేశంలోనే తెలంగాణను రోల్ మోడల్ గా తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని, రాష్ట్రంలో తాము కుల గణన చేయడంతోనే కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి దేశవ్యాప్తంగా



కులగనన చేయడానికి ముందుకు వచ్చిందని, దీనిపై కేంద్ర మంత్రులు రాద్ధాంతం చేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ములుగు నియోజక వర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి మంత్రి సీతక్క చొరవ చూపడం అర్భించదగ్గ విషయమని కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు ప్రాంతం ఒకప్పుడు గ్రామీణ ప్రాంతంగా అనంతరం మండల ప్రాంతంగా జిల్లా ప్రాంతంగా ఏర్పడిన అనంతరం ములుగు గ్రామపంచాయతీని మున్సిపాలిటీగా ప్రభుత్వం గెజిటెడ్ నోటిఫికేషన్ విడుదల చేసిందని, ములుగు జిల్లాలో పలు ప్రాంతాలలో నూతన బస్టాండ్ నిర్మాణ పనులు చేయడానికి నిధులు కేటాయించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి నేడు రాష్ట్రంలో బీసీల పాలిట దేవుడు గా మారి 42 శాతం రిజర్వేషన్ సాధించడం గొప్ప విషయమని, జిల్లా కైంద్రాన్ని రోల్ మాడల్ గా తీర్చిదిద్దడానికి రానున్న రోజులలో సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ములుగు ప్రాంతం పర్యాటక ప్రాంతంగా మారడంతో ఎలాంటి పనులకైనా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నిధులు కేటాయిస్తున్నారని, మిస్ వరల్డ్ కార్యక్రమంలో భాగంగా సుందరిమణులు రామప్పను సందర్శించనున్న దృశ్య ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. నూతన బస్టాండు నిర్మాణంతో ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోనున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాల్మన్ రాజ్, డిప్యూటీ ఆర్ ఎం ఓ భాను కిరణ్, ఆర్డీవో వెంకటేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాస్కర్, డిపో మేనేజర్లు జ్యోత్స్న, రవి చందర్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో పర్యటించిన మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు

### పలు శుభకార్యాలకు హాజరు తో పాటుగా పలు కుటుంబాలకు ఆత్మీయ పలకరింపు

ఖమ్మం, **(నేటి శుభోదయ):** ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు విస్తృతంగా పర్యటించారు. అందులో భాగంగా ఆయన స్థానిక నాయకులతో కలిసి పలు శుభకార్యాలకు హాజరు కావడం తో పాటుగా పలు కుటుంబాలను పరామర్శించారు. ముందుగా



ముదిగొండ మండలం న్యూ లక్ష్మీపురం గ్రామం లో జరిగిన మండల పార్టీ కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు మనవడు పంచకట్టు వేడుకకు హాజరై చిన్నారి టనిష్ ను ఆశీర్వదించారు అలానే ఖమ్మం నగరం లో ఓ ఫంక్షన్ హాల్ నందు జరిగిన కిలారి రాంబాబు, కనకమేడల సత్యనారాయణ మనవడు, కిలారి ఉదయ్, రమ్యకృష్ణ ల కుమారుడు కిలారి వేద విక్షిత్ పంచకట్టు వేడుకకు ఎంఎల్సీ తాతా మధుసూదన్ తో కలసి హాజరై చిన్నారి వేద విక్షిత్ ను ఆశీర్వదించారు అనంతరం గొల్లగూడెం రోడ్డు హనుమాన్ నగర్ లో వనమా రమాదేవి నూతన



గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొన్నారు అలానే ఇటీవల మరణించిన యూటీఎఫ్ వ్యవస్థాపక సభ్యులు రావెల రాఘవయ్య నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలు వేసి నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులను



పరామర్శించారు. ఈ సందర్భంగా విద్యా రంగం లో ఆయన చేసిన సేవలను నామ గుర్తు చేసుకున్నారు. అక్కడ నుండి నెహ్రూ నగర్ కు చెందిన సీనియర్ రాజకీయ నాయకులు కేవీ రత్నం నివాసానికి వెళ్లి ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకొని పరామర్శించారు. వారి



నివాసానికి వచ్చిన మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ను కేవీ రత్నం పూలమాల, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, తాళ్లూరి జీవన్ కుమార్, కార్పొరేటర్లు నాగండ్ల కోటేశ్వరరావు, కమల, సత్తుపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ముదిగొండ మండల పార్టీ అధ్యక్షుడు వాచేపల్లి లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, నాయకులు పోట్ల ప్రసాద్, రావూరి శ్రీనివాసరావు, మొండితోక జయకర్, కనుమూరి వెంకటేశ్వరరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, కొఠారి రాఘవరావు, స్వామి, బాణాల వెంకటేశ్వర్లు, కట్టా కృష్ణార్జునరావు, వనమా విశ్వేశ్వరరావు, గారపాటి సూర్యనారాయణ అనురాధ, మోరంపూడి ప్రసాద్, గొడ్డేటి మాధవరావు, ముత్యాల వెంకట అప్పారావు, నంబూరు సత్యనారాయణ, దనాల శ్రీకాంత్, దనాల శ్రీను, వడ్డే లెనిన్ చౌదరి, గుడిపూడి సుధాకర్, తాళ్లూరు శ్రీనివాస్ చౌదరి, కొడకంటి ఆంజనేయులు, ముదిగొండ మీగడ శ్రీనివాస్ యాదవ్, దానియాకుల వీరాస్వామి, పోట్ల రవి, పంది శ్రీను, భిక్షం, వెంకటేశ్వర్లు, నవీన్, తన్నీరు రవి, బత్తుల శ్రీనివాసరావు, వాకదాని కోటేశ్వరరావు, సుధాకర్ చారి చిత్తారు ఇందుమతి, బిఆర్ఎస్ యువజన నాయకులు పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణ ప్రసాద్, షారూక్, రాజా మౌర్య చంద్ర తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ ఆస్తమా దినోత్సవం సందర్భంగా ఉచిత ఆస్తమా చెకప్‌ని అందిస్తోన్న కేర్ హాస్పిటల్స్

సాధనాల వీరేంద్ర **(నేటి శుభోదయ):** కూకట్పల్లి : హైదరాబాద్, మే 4, 2025: ప్రపంచ ఆస్థమా దినోత్సవాన్నిలి పురస్కరించుకుని ముషీరాబాద్ లోని కేర్ హాస్పిటల్స్, 'ప్రతి క్షణం స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకోండి' పేరుతో మే 6న ఉచిత ఆస్థమా అవగాహన మరియు స్క్రీనింగ్ శిబిరాన్ని నిర్వహిస్తోంది. ఈ శిబిరం ద్వారా ప్రజల్లో ఆస్థమా గురించి అవగాహన పెంచాలని, వ్యాధిని తొందరగా గుర్తించి, చికిత్స ప్రారంభించేందుకు సహాయం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో మే 6న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు ఉచిత పల్మనాలజిస్టు వైద్యుల కన్సల్టేషన్లు, ఉచిత పల్మనరీ ఫంక్షన్ టెస్టులు






(పి ఎఫ్ టి ) అందించబడతాయి. అలాగే ఆస్థమా లక్షణాలు ఎలా గుర్తించాలి, సాధారణ కారణాలను ఎలా నివారించాలి, చికిత్స ఎలా తీసుకోవాలి అనే అంశాలపై అవగాహన కార్యక్రమం కూడా ఉంటుంది. ఈ సందర్భంగా ముషీరాబాద్ లోని కేర్ హాస్పిటల్స్ సీనియర్ శ్వాసకోశ నిపుణుడు (పల్మోనాలజిస్ట్) డా. సయ్యద్ అబ్దుల్ అలీం మాట్లాడుతూ, "భారతదేశంలో సుమారు 3.5 కోట్ల మందికి పైగా, ప్రపంచవ్యాప్తంగా 30 కోట్ల మందికి పైగా ఆస్థమా ఉంది. దీన్ని సమయానికి గుర్తించకపోతే లేదా సరైన చికిత్స తీసుకోకపోతే జీవితం మీద చెడు ప్రభావం పడుతుంది. నగరాల్లో ప్రతి 10 మంది పిల్లల్లో ఒకరికి, ప్రతి 12 మంది పెద్దల్లో ఒకరికి ఆస్థమా ఉంటుంది. ప్రపంచంలో ఆస్థమా వల్ల జరిగే మరణాల్లో భారత్‌లో వాటా 42 శాతం ఉంది. వీటిలో చాలా వరకు నివారించవచ్చు. ఇన్హేలర్‌లను సరైన పద్ధతిలో ఉపయోగించి, రెగ్యులర్‌గా చికిత్స తీసుకుంటే అత్యవసర హాస్పిటల్‌కు వెళ్లే అవసరం 60 శాతం తగ్గుతుంది. అందుకే ఈ శిబిరం ద్వారా ప్రజల్లో అవగాహన పెంచాలని ఆశిస్తున్నాం" అని అన్నారు. ప్రపంచ ఆస్థమా దినోత్సవం 2025 కోసం ఈసారి తీసుకున్న థీమ్ - "ఇన్హేల్డ్ చికిత్సలను అందరికీ అందుబాటులోకి తీసుకురావడం". ఈ థీమ్ ప్రకారం, ప్రతి ఆస్థమా బాధితుడికి ఇన్హేల్డ్ మందులు అందుబాటులో ఉండాలన్నదే లక్ష్యం. ఈ విషయంపై ముషీరాబాద్ లోని కేర్ హాస్పిటల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డా. భారతి మాట్లాడుతూ, "ఆస్థమా ఒక దీర్ఘకాలిక వ్యాధి అయినా దాన్ని మనం సరిగ్గా చూసుకుంటే నియంత్రించవచ్చు. కానీ చాలామందిలో ఈ వ్యాధి గురించి సరైన అవగాహన లేదు. దగ్గు, ఛాతీలో బిగుదల, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, రాత్రిళ్లు లేదా తెల్లవారుజామున ఎక్కువగా ఊపిరి ఆడకపోవడం వంటి లక్షణాలను మనం పట్టించుకోవాలి. అలాగే ధూళి, పొగ, కాలుష్యం వంటి వాటి నుండి దూరంగా ఉండటంతో ఆస్థమా బాధలను తగ్గించుకోవచ్చు" అని తెలిపారు. ఇలాంటి లక్షణాలు ఉన్నవారు, కుటుంబంలో ఆస్థమా చరిత్ర ఉన్నవారు లేదా తరచూ దగ్గుతో ఇబ్బంది పడుతున్నవారు తప్పకుండా ఈ ఉచిత శిబిరంలో పాల్గొనాలని కేర్ హాస్పిటల్స్ సూచిస్తోంది. ముందు జాగ్రత్తలు తీసుకుంటే ఆస్థమాను నియంత్రించడం సాధ్యమవుతుంది.

# తడిసిన ప్రతీ గింజను కొంటాము

## రెట్కతులు ఆందోళన చెందొద్దు ఎమ్మెల్యే కసిరెడ్డి

### ఖబర్దార్ బిఆర్ఎస్ నాయకుల్లారా రైతుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు లేదు



ఆమనగల్లు(నేటి శుభోదయ): ఆమనగల్లు నిన్న ఆకాల వర్షానికి,ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ లో తడిసిన ధాన్యం విషయంలో బిఆర్ఎస్ నాయకులు రోడ్డుపై ధర్నా చేయటం హాస్యాస్పదమని,మీరు ఏనాడైనా రైతులను రైతులుగా చూశారా అసలు రెట్కతులు ఉన్నారని మీకు తెలుసా 10 సంవత్సరాలు అధికారంలో ఉండి,రుణమాఫీ ఎందుకు చెయ్యలేదు, రైతులకు క్వింటాల్ కి బోనస్ ఎందుకు ఇవ్వలేదు,పంట నష్ట పరిహారం ఇచ్చారా అసలు రెట్కతులు ఉన్నారని ఏనాడైనా గుర్తించారా అని ఎమ్మెల్యే కసిరెడ్డి అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా సంవత్సరంలో 2 లక్షల రుణమాఫీ చేసి,రైతులకు ప్రజా ప్రభుత్వం ఉందని,ఈ కాంగ్రెస్ ప్రభుత్వమే రైతులది అని నిరూపించింది,రైతులకు క్వింటాల్ కి 500 బోనస్ ఇస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని,బోనస్ నచ్చి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతులు కూడా తెలంగాణలో వడ్లు అమ్ముతున్నారని బిఆర్ఎస్ నాయకులు తెలుసుకోవాలి.రైతులే ఈ దేశానికి వెన్నముక



అని,రైతులకు గుర్తింపు తెచ్చిన,ఇచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని,అకాల వర్షాలకు తడిసిన ప్రతి గింజను కొని రైతులను ఆదుకుంటాం అని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు.వర్షానికి పంటలు నష్టపోయిన రైతులను కూడా అన్ని విధాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే అన్నారు.ఏనాడు రైతులను పట్టించుకోని గత ప్రభుత్వం బిఆర్ఎస్ నాయకులు రైతుల గురించి ధర్నా చేయటం సిగ్గు సేటని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నర్సింహ ముదిరాజ్,సింగిల్ విండో తలకొండపల్లి చైర్మన్ కేశవరెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వస్పుల శ్రీశైలం,తాళ్ల రవీందర్,కండె రంగయ్య,అజీమ్,రమేష్ గౌడ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు జగన్,మానయ్య,ధనుంజయ,ఖలీల్,కృష్ణనాయక్,అప్పం శ్రీను,కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి,ఖాదర్,ఖాదర్,కాలె మల్లయ్య,శివలింగం, ప్రసాద్,బాబా,కొండల్,మంగళపల్లి నరసింహ,శ్రీపాల్,మైసయ్య,కరీం,సురేష్,రామకృష్ణ, కుమార్ గౌడ్,ఎన్ఎస్యుఐ రాష్ట్ర కార్యదర్శి ఫరీద్,శ్రీను నాయక్,రాగ్య,రమేష్,గోల్డ్ రాము,పూసల వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ఎజెండాగా పనిచేస్తాం

## - ఉద్యోగ సంఘాల నేతలు గుంటుపల్లి, కస్తాల




హైదరాబాద్,(నేటి శుభోదయ): ఉద్యోగుల అన్ని సమస్యలు పరిష్కరించేవరకు రాష్ట్ర జేఏసీ కార్యాచరణ కార్యక్రమాలను ఖమ్మం జిల్లా ఉద్యోగ జేఏసీ తరపున విజయవంతం చేస్తాం అని ఖమ్మం జిల్లా టీజీఇ జేఏసీ చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆదివారం రాష్ట్ర జేఏసీ కార్యాచరణ మేరకు హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన రాష్ట్రస్థాయి ఉద్యోగ సదస్సులో ఖమ్మం జిల్లా టీజీఇజెఎసి చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో జరిగిన ఉద్యోగ సదస్సు, ఉద్యోగ ర్యాలీలో అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారని రాష్ట్ర జేఏసీ కార్యాచరణ మేరకు మే 15 నుండి జరిగే నిరసన కార్యక్రమాలను జూన్ 9న జరిగే రాష్ట్రస్థాయి మహా ధర్నాకు ఖమ్మం జిల్లా ఉద్యోగుల పక్షాన పూర్తిస్థాయిలో మద్దతు తెలియజేస్తామని, రాష్ట్ర జేఏసీ కార్యాచరణను విజయవంతం చేస్తామని అన్నారు. ఖమ్మం జిల్లా టీజీఇజెఎసి కన్వీనర్ కస్తాల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని వారిలో ఉన్న అసంతృప్తి, ఆవేదన ఖమ్మం జిల్లా ఉద్యోగుల సదస్సులో బహిర్గతమైందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల పరిష్కార దిశగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, టీజీవో జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, వాసిరెడ్డి శ్రీనివాస్ , డాక్టర్. పి. విజయ్ కుమార్ సూరంపల్లి రాంబాబు, గోపాలకృష్ణ బుర్రి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# బోనకల్ మండలంలో నేటి నుండి రెవెన్యూ సదస్సులు నిర్వహణ

## అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి

## సోమవారం గార్లపాడులో రెవెన్యూ సదస్సు నిర్వహణ

## రైతులు, భూ సమస్యలు ఉన్నవారు పాల్గొని దరఖాస్తులు అందజేయాలి



ఖమ్మం, (నేటి శుభోదయ): నేటి (సోమవారం) నుండి బోనకల్ మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నేటి (సోమవారం) నుండి ఈ నెల 16 వరకు రెండు బృందాలతో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామన్నారు. ఒక బృందానికి బోనకల్ తహసీల్దార్, రెండో బృందానికి మధిర మండల తహసీల్దార్ నేతృత్వం వహిస్తారని తెలిపారు. సోమవారం ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు బోనకల్ మండలం గార్లపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద రెవెన్యూ సదస్సు నిర్వహించనున్నట్లు, రైతులు, భూ సమస్యలు ఉన్నవారు పాల్గొని తమ సమస్యలను లిఖితపూర్వకంగా తెలుపుతూ దరఖాస్తులు అందజేయాలని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# హైకోర్టు న్యాయమూర్తి సీనియర్ న్యాయవాదికి ఐఏఎల్ నివాళి



ఖమ్మం లీగల్, (నేటి శుభోదయ): ఐఏఎల్ జిల్లా అధ్యక్షుడు షేక్. లతీఫ్ కార్యాలయంలో ఆదివారం జరిగిన కార్యక్రమం లో గౌరవ హైకోర్టు న్యాయమూర్తి ఎంజి ప్రియదర్శిని , ఐఏఎల్ సీనియర్ నాయకులు , సీనియర్ న్యాయవాది ఆళ్ల గురు ప్రసాద్ రావు లకు ఐఏఎల్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లతీఫ్ షేక్, ఓరుగంటి శేషగిరిరావులు మాట్లాడుతూ వారి ఇరువురి మరణం న్యాయవ్యవస్థకు తీరని లోటు అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాప సానుభూతిని ఐఏఎల్ జిల్లా సమితి పక్షాన నివాళ్ళులు తెలియజేశారు.. నివాళులర్పించిన వారిలో మహిళా కార్యదర్శి నస్రిన్ షేక్, పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి.వి. లక్ష్మీనారాయణ, ఎం సతీష్ , ఐఏఎల్ నాయకులు రావి శివరామకృష్ణ, తోట రామాంజనేయులు, కొల్లాటి చంద్రశేఖర్, ఎండి పర్వేజ్, రేగళ్ల రాకేష్, కాటం బీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉభయ జిల్లాల ప్రజావాణిని పార్లమెంట్ లో వినిపిస్తున్నా

### ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డి
### స్థానిక, రాష్ట్రస్థాయి సమస్యలపై లోక్ సభలో 60సార్లు ప్రస్తావించా
### కొత్తగూడెం ఎయిర్ పోర్టు, ధంసలాపురం అండర్ పాస్ అంశాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లాను
### ప్రభుత్వ జిల్లా ప్రధాన ఆస్పత్రి అభివృద్ధికి సహకరిస్తా
### పులిగుండాల ఎకో టూరిజం పార్కు ఏర్పాటు కు కృషి చేశాం
### జర్నలిస్టులకు అండగా ఉంటానని అభయమిచ్చిన రామసహాయం
### ఖమ్మంలో పాత్రికేయుల ఆత్మీయ సమావేశం విజయవంతం




ఖమ్మం,(నేటి శుభోదయ): ఉభయ జిల్లాల్లో విస్తరించి ఉన్న తన పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. ఆదివారం నగరంలోని ఎంఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఖమ్మం నియోజకవర్గ స్థాయి పాత్రికేయుల ఆత్మీయ సమావేశానికి హాజరై జర్నలిస్టులతో ఆత్మీయంగా మాట్లాడుతూ యోగక్షేమాలు తెలుసుకున్నారు. వారితో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడారు. తమది మొదట్నుంచీ ప్రజలతో ముడిపడిన జీవితమని, మున్నేరు వరదల ప్రభావమప్పుడు కరుణగిరి, బొక్కల గడ్డ, జలగం నగర్, ఖమ్మం రూరల్ మండలాల్లోని గ్రామాల్లో విస్తృతంగా సహాయక చర్యలు చేపట్టానని, 50 సార్లకు పైగా కలెక్టర్ తో చర్చించానని గుర్తు చేశారు. ప్రజలకు నిత్యావసర సరుకులు, గ్యాస్ స్టవ్ లు, దుప్పట్లు, దుస్తులు పంపిణీ చేసినట్లు తెలిపారు.

#### దంసలాపురం అండర్ పాస్ కోసం కృషి

జిల్లా అభివృద్ధి లక్ష్యంగా జాతీయ రహదారులు, సర్వీస్ రోడ్లు, అండర్ పాసుల రూపకల్పనకు కృషి చేసినట్లు చెప్పారు. కేంద్ర రాష్ట్ర అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఇటీవలే పొన్నెకల్లు నుంచి దంసలాపురం వరకు సర్వీస్ రోడ్డు, అండర్ పాస్ మంజూరు చేయించినట్లు వివరించారు.



#### కొత్తగూడెం ఎయిర్ పోర్టు అంశంపై కదలిక తెచ్చాం
#### రైల్వే లైన్ అలైన్ మెంట్ మార్పించాం

కొత్తగూడెం విమానాశ్రయానికి సంబంధించి పార్లమెంటులో 377 నిబంధన కింద మాట్లాడినట్లు తెలిపారు. కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో 8సార్లు బేటి అయ్యి కదలిక తీసుకొచ్చానని అన్నారు. ఎయిర్పోర్ట్ అథారిటీ నుంచి ప్రత్యేక బృందం వచ్చి 950 ఎకరాల సర్వే చేసిందని వివరించారు. పాలేరు నియోజక వర్గంలోని అత్యంత ఖరీదైన భూముల్లోంచి రైల్వే లైన్ వెళ్తే రైతులు తీవ్రంగా నష్టపోనుం డడంతో రైల్వే జీఎం, కేంద్ర రైల్వే శాఖ మంత్రిని పలు మార్లు కలిసి ప్రత్యామ్నాయంగా పాపటపల్లి వెన్నారం, వయా మన్నెగూడెం మరిపెడ రైల్వే లైను సూచించినట్లు తెలిపారు.

#### పులి గుండాలలో ఎకో టూరిజం పార్క్ కోసం సీఎం దృష్టికి

తల్లాడ రేంజ్ పరిధి కనక గిరి అడవుల్లో పులి గుండాల ఎకో టూరిజం పార్కు కోసం కృషి చేస్తున్నట్టు ఎంపీ తెలిపారు. జిల్లాకు సంబంధించి అనేక అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు.

#### బీజర్నలిస్టుల పాత్ర ఎనలేనిది

తాను పోటీ చేసినప్పటి నుంచి అఖండ విజయంలో, ఈరోజు వరకు ప్రజా సంబంధాలలో, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో మీడియా పాత్రికేయుల పాత్ర ఎనలేనిదని అన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, రైల్వే రాయితీ పాసుల గురించి పత్రికేయులు వివరించగా కచ్చితంగా తన వైపు నుంచి పూర్తి సహకారం ఉంటుందని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరం, నియోజకవర్గ పరిధిలోని మీడియా పాత్రికేయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి

## సిపియం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం




ఖమ్మం,(నేటి శుభోదయ): ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేసి, మావోయిస్టుల పేరు మీద ఆదివాసీలపై జరుపుతున్న అమానుష దాడులను ఆపివేయాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక సుందరయ్య భవనంలో సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. గత సంవత్సర కాలం నుండి ఆపరేషన్ కగార్ పేరు మీద మావోయిస్టులను అంతం చేస్తామంటూ బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఆదివాసీలపై దాడులు చేస్తోందని ఆయన విమర్శించారు. శాంతి చర్చలకు సిద్ధమంటూ మావోయిస్టుల నుంచి రెండుసార్లు ప్రతిపాదనలు వచ్చినా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా అణిచివేత చర్యలకు పాల్పడటం దారుణమని ఆయన విమర్శించారు. పౌర సమాజంలోని అనేకమంది మేధావులు , పౌరహక్కుల నేతలు శాంతి చర్చలకు తాము ఇరువైపుల మధ్య మధ్యవర్తులుగా వ్యవహరిస్తామని కోరినా కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం సరైనది కాదని పేర్కొన్నారు. అనేక రాష్ట్రాలలోని ప్రతిపక్ష పార్టీలు సైతం శాంతి చర్చలకు కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని కోరినా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడాన్ని ఆయన తప్పుపట్టారు. వేల మంది పారా మిలటరీ బలగాలను కర్రెగుట్టల చుట్టూ మోహరించి, ఆదివాసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ మావోయిస్టులను అంతం చేస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటనలు చేయడం ఫాసిస్టు ధోరణికి నిదర్శనమని ఆయన విమర్శించారు. మధ్య భారత దేశంలోని అడవులలో ఉన్న అపారమైన సహజ వనరులను, విలువైన ఖనిజాలను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకే కేంద్ర ప్రభుత్వం ఈ ఆపరేషన్ కగార్ కార్యక్రమాన్ని ఎంచుకుందని ఆయన విమర్శించారు. అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులను, మావోయిస్టుల పేరు మీద ఆదివాసీల మీద తీవ్రమైన అణచివేత చర్యలకు తెగబడుతూ చివరికి హత్యలు చేస్తోందని ఆయన ఘాటుగా విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా రక్తపాతాన్ని ఆపివేసి, మావోయిస్టులతో శాంతి చర్చలకు సిద్ధమవ్వాలని ఆయన కోరారు. అందుకు అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని కోరారు. అలా జరగకపోతే తాము దేశంలోని ప్రజాస్వామిక శక్తులను, వామపక్ష ప్రతిపక్ష పార్టీలను, ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్,సీనియర్ నాయకులు యం.సుబ్బారావు, జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, షేక్ బషీరుద్దీన్, పిన్నింటి రమ్య, నాయకులు ఆర్.ప్రకాష్ ,టీ ఎల్ నరసయ్య, డా.భారవి, బోడపట్ల రవీందర్, యమ్ డి రఫీ, మల్లెంపాటి వీరభద్రం,ప్రవీణ్,విప్లవ్ కుమార్, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వైర్లు తగిలి రెండు గేదల మృతి

### శంషాబాద్ పెద్ద తుప్రా గ్రామంలో ఘటన.

### ఆదుకోవాలని వేడుకుంటున్న బాధితుడు మల్ల నరసింహ వేడుకొలు.



శంషాబాద్ ప్రతినిధి.మే4(నేటి శుభోదయ): విద్యుత్ వైర్లు తగిలి రెండు గేదలు మృతిచేందిన సంఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ద తుప్రా గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. గేదెలా యజమాని మల్ల నరసింహ తెలిపిన వివరాల ప్రకారం... ఆదివారం మధ్యాహ్నం 3గంటల ప్రాంతంలో ఉరుములు మెరుపులతో కూడిన భరివర్షం కురిసింది.ఇదురా గాలులు వీయడంతో విద్యుత్ స్థంబాలు విరిగి పడ్డాయి.అప్పటికే నరసింహ పొలంవద్ద గడ్డి మేస్తున్న గేదలు ప్రమాదవాషత్తు విద్యుత్ వైర్లకు సరఫరా అవుతున్న వెళ్లడంతో విద్యుత్ ఘాతానికి గురై రెండు గేదలు అక్కడికక్కడే మృతి చెందాయి. విషయం తెలుసుకున్న పశువుల ఏజమాని ఘటన స్థలానికి వెళ్లి బోరున విలపించాడు. ప్రభుత్వం ఆదుకోవాలి.... అకాల వర్షం కరణంగా విద్యుత్ ఘాతానికి గురై తన రెండు గేదెలు మృత్యువాత పడ్డాయాని తనకు జీవనోపాధిగా ఉన్న రెండు గేదెలు మృతిచేంది తీరని నష్టం వాటిల్లిందని బాధితులు విలపించిన తీరు చాలామందికి కంతతడి పెట్టించింది. ప్రభుత్వమే తనకు నష్టపరిహారం అందించాలని నరసింహ కోరారు.

# విధేయతకు పెద్దపీట వేసిన వైసిపి అధిష్టానం

### జలదంకి మండల వైసిపి అధ్యక్షుడిగా మదన్ మోహన్ రెడ్డి నియామకం

### మదన్ మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మండల వైసీపీ శ్రేణులు



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) (జలదంకి/ ఉదయగిరి) : జలదంకి మండల వైఎస్ఆర్సీపీ లో యువ నేత ఇస్కా మదన్మోహన్ రెడ్డి కి సముచిత స్థానం దక్కింది.జలదంకి మండల పార్టీ అధ్యక్షులు గా వైసిపి కేంద్ర కార్యాలయం మదన్ మోహన్ రెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసింది.ఉపాధ్యక్షులు గా కమ్మవారి పాలెం సర్పంచ్ తమ్మినేని సతీష్ నాయుడు,చిన్నక్రాక నాయకులు వట్టికాల బాలయ్య లు నియమితు లయ్యారు. కోశాధికారి గా గోపనపాలెం సర్పంచ్ గందు వెంకారెడ్డి,కార్యదర్శులు గా వేలమూరి చైతన్య రెడ్డి, పుచ్చకట్ల వెంకటేశ్వర్లు, వట్టికాల వరకుమారి, ఒంటేరు లక్ష్మీనరసారెడ్డి,గుమ్మడి రమేష్,కార్యవర్గ సభ్యులుగా తాటిపర్తి ఎలమందయ్య,ఆవుల చిన రాఘవరెడ్డి,వర్ధినేని మధుసూదన రావు,పులిమి రవీంద్రా రెడ్డి, దేగా సురేష్,గంగపట్ల యేసురత్నం, యల్లసిరి రవి,సానా శ్రీనివాసులు రెడ్డి,పులిమీ బాబుల్ రెడ్డి, గుమ్మలంపాటి సుబ్బారావు, ఆతిన శ్రీనివాసులు, దండా అనిల్ కుమార్ రెడ్డి, దేవరపల్లి శ్రీనివాసులు రెడ్డి, యారం రెడ్డి కృష్ణారెడ్డి, బడే వినయ్ కుమార్ రెడ్డి, గందు సంపూర్ణ, దేవండ్ల చెంచురామయ్య లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా మదన్ మోహన్ రెడ్డికి మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు

# రాజకీయాల్లో కార్యకర్తలే నాయకులకు బలం, బలహీనతలిఅని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు



సంగారెడ్డి: మే 04(నేటి శుభోదయం ప్రతినిధి శ్రీనాథ్ చారి): రాజకీయాల్లో కార్యకర్తలే నాయకులకు బలం, బలహీనత అని, వారి కృషిపైనే నాయకుల గెలుపోటములు ఆధారపడి ఉంటాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ఆదివారం, సంగారెడ్డిలో జరిగిన మీటింగ్లో టిజిఐఐసి ఛైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి ,నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి , జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. మంత్రి స్పీచ్ పాయింట్స్: లో మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు రాజకీయాల్లో కార్యకర్తలే నాయకులకు బలం. కార్యకర్తల కృషిపైనే నాయకుల గెలుపోటములు ఆధారపడి ఉంటాయి. కార్యకర్తలకు కచ్చితంగా అండగా ఉంటాం. వారిని కాపాడుకుంటాం. పదవులు వచ్చాయని నాయకులెవరూ అహంకారంతో వ్యవహరించొద్దు.అహంకారంతో పార్టీకి నష్టం జరుగుతుంది. రాజకీయాల్లో గ్రూపులు, వర్గాలు సహజం. నాయకులు అందర్నీ కలుపుకుని ముందుకుపోవాలి.ఐకమత్యంగా ఉండి పార్టీని కాపాడుకుంటేనే, ప్రజలకు మంచి చేయగలం.ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత నాయకులదే.కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ, వారి నుంచి క్షేత్రస్థాయి పరిస్థితుల గురించి ఫీడ్ బ్యాక్ తీసుకుంటూ ముందుకెళ్లాలి.ప్రభుత్వానికి, పార్టీకి మధ్య సమన్వయ కర్తలుగా నాయకులు వ్యవహరిస్తూ, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలి.ప్రతిపక్షాలు సోషల్ మీడియాలో చేస్తున్న తప్పుడు ప్రచారాలను బలంగా తిప్పికొట్టాలి. వాస్తవాలు ఏంటో ప్రజలకు తెలియజేయాలి. దశాబ్దాలుగా పెండింగ్ ఉన్న ఎస్సీ వర్గీకరణ అంశాన్ని సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన 6 నెలల్లో పరిష్కరించిన ఘనత కాంగ్రెస్ పార్టీది, ప్రభుత్వానిది.పార్టీ జాతీయ నాయకులు, పార్లమెంట్లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారి ఆదేశాలతో, సీఎం రేవంత్ రెడ్డి గారి మార్గనిర్దేశనంలో రాష్ట్రంలో కులగణన చేపట్టి, బీసీల రిజర్వేషన్లు పెంచేందుకు చర్యలు తీసుకున్నాం.రైతులు, ప్రజలను ఇబ్బంది పెట్టిన ధరణి స్థానంలో, భూభారతి చట్టాన్ని తీసుకొచ్చాం.రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం.రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం. 200 యూనిట్ల వరకూ ఉచితంగా కరెంట్ అందజేస్తున్నాం.500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాం.రైతులకు రూ.2 లక్షల వరకూ రుణాలు మాఫీ చేసినం. యువతకు ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం స్కీమ్ తీసుకొచ్చాం. గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేక పాలసీని రూపొందిస్తున్నాం.విద్య, వైద్యానికి ప్రాధాన్యతను ఇస్తూ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యాలయాలను ఏర్పాటు చేస్తున్నాం. వైద్య రంగంలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి, రాష్ట్ర నలుమూలలా వైద్య సేవలను విస్తరిస్తున్నాం మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు.ఈ కార్యక్రమంలోపాల్గొన్న సంగారెడ్డిజిల్లా ముఖ్య నాయకులు తదితరుల పాల్గొన్నారు.

## ధన్యజీవి చేకూరి కాశయ్య : తుమ్మల , కూనంనేని, యలమద్ది



ఖమ్మం, కొత్తగూడెం, నేటి శుభోదయ (మాధవరావు యెగినాటి) :: చేకూరి కాశయ్య అభిమానుల ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన కాశయ్య కాంస్య విగ్రహాన్ని ఆదివారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ,బహుముఖ ప్రజ్ఞాశాలి, నిరాడంబరుడు , మచ్చలేని మనిషి ,సేవా తత్పరుడు గురుదక్షిణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు స్వర్గీయ చేకూరి కాశయ్య కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని నిర్వాహకులను అభినందించారు. తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో సమితి అధ్యక్షుడిగా, ఎమ్మెల్యేగా, జిల్లా పరిషత్ చైర్మన్ గా పనిచేసి ఎందరో రాజకీయ నాయకులతో సాన్నిహిత్యం కలిగిన సామాన్యంగా కనిపించే అసామాన్యులు . మచ్చలేని మనిషి, ఉపాధ్యాయునిగా, బహుభాషా వేత్తగా దక్షిణ భారత హిందీ ప్రచార సభ వైస్ ఛాన్సలర్ పనిచేసి ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా అత్యుత్తమ అధికారులుగా తీర్చిదిద్దిన దార్శనికుడు అని కొనియాడారు.. కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ఆ మహనీయుని విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం, స్మరించుకోవడం మనందరి అదృష్టంగా, బాధ్యతగా ఉందని కొనియాడారు. కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా పిఆర్టియు అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాశయ్య లాంటి మహనీయుని కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసే అవకాశం రావడం, కాంస్య విగ్రహాన్ని మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ఆవిష్కరించుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు వనమా వెంకటేశ్వరరావు, డాక్టర్ సామినేని రాఘవులు, తాళ్లూరి వెంకటేశ్వరరావు, జి. శంకరయ్య, కాశయ్య కాంస్య విగ్రహ ఏర్పాటుకు సహకారం అందించిన కొంగర పురుషోత్తం రావు, చావా ప్రమీల , యలమద్ది వెంకటేశ్వర్లు, మద్దినేని ప్రసాదరావు, డాక్టర్ చేకూరి రవికుమార్, కేబి రామారావు, సిహెచ్ సుబ్బారావు, పాటిబండ్ల ప్రభాకర్ రావు, కొండబోలు వెంకటేశ్వరరావు, త్రిపురనేని జానకి బోస్ ను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో కాశయ్య కుటుంబ సభ్యులు చేకూరి వెంకట్ ,నారాయణ , వడ్లమూడి వెంకటేశ్వరరావు, సత్యవేణి ,గాజుల కృష్ణవేణి, వినోద్ , పెద్ద మొత్తంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు, బంధువులు మిత్రులు, సన్నిహితులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.









## మంత్రి ఆనం,ఎంపీ వేమిరెడ్డి ఎమ్మెల్సీలు బీద రవిచంద్ర కంచర్ల శ్రీకాంత్ లకు స్వాగతం పలికిన కాకర్ల సురేష్..!



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) (వింజమూరు/ ఉదయగిరి): వింజమూరు మండల కేంద్రంలోని బొమ్మ రాజు చెరువు సమీపంలో ఉన్న తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయంలో, ఆదివారం అతిరథ మహారథులు కొలువుదీరారు. వరికుంటపాడు మండలం పెద్దిరెడ్డి పల్లి గ్రామంలో నూతనంగా అత్యంత సుందరంగా నిర్మించిన గ్రామ దేవత శ్రీ అంకాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని పురస్కరించుకొని, అక్కడికి వెళ్లే క్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీలు బీద రవిచంద్ర, కంచర్ల శ్రీకాంత్, పార్టీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. వారందరికీ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అపూర్వ స్వాగతం పలికారు. శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యాలయంలో కొద్దిసేపు ముచ్చటించుకుని ఆ తర్వాత శ్రీ అంకాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొనేందుకు బయలుదేరి వెళ్లారు. వీరితోపాటు మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామి రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్నుబోయిన చంచల బాబు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి, మాజీ పోలీస్ హౌసింగ్ సొసైటీ చైర్మన్ మెట్టుకూరి చిరంజీవి రెడ్డి, పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య, కాకర్ల వెంకట్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, కలిగిరి మండల కన్వీనర్ బిజ్జం కృష్ణారెడ్డి, మాజీ మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, సీనియర్ నాయకులు గణపం సుదర్శన్ రెడ్డి, మంచాల శ్రీనివాసులు నాయుడు, వనిపెంట సుబ్బారెడ్డి, జూపల్లి రాజారావు, దాట్ల కృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.



## ఇస్లామిక్ లౌకిక విద్యల కు పాటుపడిన దార్శనికుడు వస్తానవి

### హాఫిజ్ మహమ్మద్ : జవ్వాద్ అహ్మద్



ఖమ్మం,(నేటి శుభోదయ): దేశంలో ముస్లిం మైనార్టీల విద్యార్థులకు ఇస్లామిక్ కార్మిక విద్యతో పటు లౌకిక విద్యలు కూడా అవసరమని దశాబ్దాల కిందటే గుర్తించి , అందుకు అవసరమైన పునాదులను వేసిన దార్శనికుడు మౌలానా గులాం మొహమ్మద్ మస్తానవి... ఆయన మరణం ఇస్లామిక్ , లౌకిక విద్యలకు విఘాతం అని ఇమామే ఖతిబ్ జైనుల్ ఆ బి దిన్ హాఫిజ్ మహమ్మద్ జవ్వాద్ అహ్మద్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మృతి అత్యంత విచారకర విషయమని , ఇస్లామిక్ లౌకిక విద్యలకు ప్రోత్సాహం కల్పించి, ఎందరో స్కాలర్లను తీర్చిదిద్దిన మహనీయుడు వస్తానవి లోన్ టు తీర్చలేనిదని ఆయన మృతికి తీవ్ర సంతాపం , కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. మహారాష్ట్ర అక్కల్ కువా ప్రాంతంలో కేవలం ఒక టీచర్ , ఆరుగురు విద్యార్థుల తో ఆయన ప్రారంభించిన జామే ఇస్లామియా ఇషాతుల్ ఉలూమ్ ప్రస్తుతం 12 వేల విద్యార్థులకు ఇస్లామిక్ , లౌకిక విద్యలకు కేంద్రంగా మారిందని తెలిపారు. దేశంలో ప్రముఖులలో ఆయన ఒకడని ఆయన మరణ వార్త దేశంలోని ఇస్లామిక్ విద్యతోపాటు లౌకిక విద్యలను అభ్యసించే వారందరికీ విషాదకరమని చెప్పారు. ఈరోజు రాత్రి ఆయన అంత్యక్రియలు జరగనున్నాయని ప్రకటించారు.



## విద్యుద్ఘాతంతో రెండు బర్రెలు మృతి



మంథని,మే-04 (నేటిశుభోదయ దినపత్రిక): మంథని మండలం చిన్న ఓదాల గ్రామానికి చెందిన లెంకల చెంద్రయ్య, సుంకరి రమేష్ లకు చెందిన రెండు బర్రెలు విద్యుత్ షాక్ తొ మృతి చెందాయి. ఆదివారం ఉదయం మేతకు వెళ్లిన బర్రెలు విద్యుత్ తీగలకు తగలడంతో అక్కడికక్కడే మృతిచెందాయి. విద్యుత్ వైర్లు తెగిపోయాయని విద్యుత్ శాఖ అధికారులకు చెప్పినప్పటికీ పట్టించుకోలేదని రైతులు వాపోయారు. పాడి గేదెలు మృతి చెందడంతో ఒక్కో రైతు సుమారు రూ. 50 వేల వరకు నష్టపోయారని, బాధితులకు ప్రభుత్వం నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మోతుకు రాజబాబుతో పాటు గ్రామస్తులు కోరారు.

## మే 11న జరిగే సంక్రాంతి మధుసూదన్ రావు సంస్మరణ సభను జయప్రదం చేయండి

### సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు హాజరుకానున్న సిపిఐ(ఎం) పోలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు, కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, యం.సాయిబాబ, రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, పోతినేని సుదర్శన్ రావు



రాథోడ్..(నేటి శుభోదయ): వైరా , మే 04 :- సిపిఐ(ఎం) ఉమ్మడి ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు, వైరా, కొణిజర్ల ప్రాంతాల కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ సంక్రాంతి మధుసూదన్ రావు సంస్మరణ సభ సిపిఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మే 11వ తేదీన వైరా మున్సిపాలిటీ పరిధిలోని లాలాపురం గ్రామంలో జరుగుతుందని, పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు, అభిమానులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని సంస్మరణ సభను జయప్రదం చేయాలని సిపిఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆదివారం పార్టీ వైరా డివిజన్ కార్యదర్శివర్గ సమావేశం చింతనిప్పు చలపతిరావు అధ్యక్షతన వైరా సిపిఎం కార్యాలయం బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో జరిగింది. ఈ సమావేశంలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ పేద ప్రజలు, కార్మికులు, కర్షకుల పక్షాన జరిగిన అనేక ఉద్యమాలు, పోరాటాలకు నాయకత్వం వహించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సిపిఎం పార్టీ విస్తరణకు ఎనలేని కృషిచేసిన పేద ప్రజల పక్షపాతి కామ్రేడ్ సంక్రాంతి మధుసూదన్ రావు అని కొనియాడారు. అనేక నిర్బంధాలు, దాడులు, రాజకీయ ఘర్షణలను తట్టుకొని నిలబడి పార్టీ విస్తరణకు నిరంతరం కృషి చేశారని అన్నారు. ప్రజల అనేక సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడారని, అనేక గ్రామాల్లో పార్టీని దెబ్బతీయడం కోసం పాలకవర్గాలు, రాజకీయ పక్షాలు చేసిన కుట్రలను భగ్నం చేస్తూ పేదల పక్షాన నిలబడ్డారని ఆయన తెలిపారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని లాలాపురం గ్రామంలో జరిగే నిబద్ధత కలిగిన ఆదర్శ కమ్యూనిస్టు సంక్రాంతి మధుసూదన్ రావు సంస్కరణ సభకు సిపిఐ(ఎం) పోలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు, కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ పార్లమెంట్ సభ్యులు తమ్మినేని వీరభద్రం, యం. సాయిబాబ, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు తోపాటు రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారని ఆయన ప్రకటించారు. మే 11 ఉదయం 9 గంటలకు జరుగు సంస్కరణ సభకు పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు, అభిమానులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆకాల వర్షంతో రైతుల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ యంత్రాంగం అలసత్వం వహించకుండా రైతులు పండించిన వరి ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేసి రైతులకు అండగా నిలబడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, మాదినేని రమేష్ డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు సుంకర సుధాకర్, తాళ్లపల్లి కృష్ణ, కొండబోయిన నాగేశ్వరావు, దుగ్గి కృష్ణ, మచ్చా మణి, దొంతబోయిన నాగేశ్వరరావు, బాణాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మానవాళి గతిని మార్చింది ఎర్రజెండా

### మేడే వారోత్సవాలలో వక్తలు. .



రాథోడ్..(నేటి శుభోదయ): బోనకల్ , మే 04 :- ప్రపంచంలో కార్మికుల, కర్షకుల మానవాళి గతిని మార్చింది ఎర్రజెండా అని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బొంతు రాంబాబులు అన్నారు. బోనకల్ మండలం రాపల్లి గ్రామంలో సిపిఐ సిపిఎంల ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన 139 వ మే డే వారోత్సవాలలో వాళ్లు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూలి ... తొలుతా రాపల్లి గ్రామంలోని ఎస్సీ బీసీ నీలతో పాటు గ్రామంలో బొడ్డురాయి సెంటర్ వద్ద ఉన్న సిపిఐ సిపిఎం పతాకాలను వారు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ 139 సంవత్సరాల క్రితం ఎనిమిది గంటల పని విధానం కై పోరాడిన కార్మికుల రక్తంలో నుంచి ఆరుభవించింది ఎర్రజెండా అన్నారు. ఎర్రజెండా ఏర్పడిన నాటినుండి అప్పటివరకు దోపిడి సమాజంలో బతుకుతున్న మానవాళిని పోరాటం వైపు నడిపించి వారి గతిని మార్చిందన్నారు. శ్రమ దోపిడీయే లక్ష్యంగా చేసుకొని సంపదను గడించే పెట్టుబడిదారుల దోపిడి కూరల నుండి శ్రామికులను రక్షించింది ఎర్రజెండా అన్నారు. ఆనాటి నుండి నేటి వరకు ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 196 దేశాలలో ఎర్రజెండా ఎగిరింది అన్నారు. భారతదేశంలో 1923వ సంవత్సరంలో చెన్నై నగరంలో అప్పటి కమ్యూనిస్టు నాయకులు సింగారవేలి శెట్టి ఆర్ మొట్టమొదటిసారి ఎర్రజెండా ఎగరవేశారన్నారు. 1920 సంవత్సరంలో ఏఐటీయూసీ అవర్భవించిందని ఆనాటి నుండి నేటి వరకు కార్మికులు ఎర్రజెండా నీడలో తమ హక్కుల కోసం పోరాటం చేస్తున్నారన్నారు. వందల సంవత్సరాలు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాల రూపంలో ఉన్న హక్కులను నరేంద్ర మోడీ హరించేందుకు నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చారన్నారు.. నరేంద్ర మోడీ ఏ చట్టం తీసుకు వచ్చిన అది ప్రజా వ్యతిరేక చట్టంగానే ఉందన్నారు.. మూడు వ్యవసాయ నల్ల చట్టాలతో పాటు నాలుగు లేబర్ కోడ్ లు, నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ యాక్ట్, నిన్నగాక మొన్న తీసుకువచ్చిన వర్క్ బోర్డ్ అమెండ్మెంట్ యాక్ట్, ఇలా ప్రతిదీ ప్రజా వ్యతిరేక చట్టంగా పేరుందాయన్నారు. ప్రజలకు ఉపయోగపడే ఏ ఒక్క చట్టాన్ని కూడా నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత తీసుకురాలేదన్నారు.. చివరికి మే డే స్ఫూర్తిగా వచ్చిన ఎనిమిది గంటల పని విధానాన్ని కూడా కాలరాశి 10 గంటలు 12 గంటలు పని విధానాన్ని తీసుకువచ్చాడన్నారు. ఆపరేషన్ కగారు పేరుతో దండకారణ్య ప్రాంతంలో ఉన్న ఆదివాసులను అన్యాయంగా చంపేస్తున్నారన్నారు. వాస్తవానికి మావోయిస్టులో వేరువేత పేరుతో గూడెంలో గూడెంలోనూ, గుంపుల గుంపులను, గ్రామ గ్రామాలను ఖాళీ చేయించి గుండు గుత్తాగా మల్టీ నేషనల్ కంపెనీలకు ఆ అడవుల్లో ఉన్న అపారమైన కనిజ సంపదను అప్పజెప్పడానికి కుట్ర చేస్తున్నారని దానికి ఆపరేషన్ కగార్ పేరు పెట్టి మావోయిస్టుల పేరుతో అమాయకమైన గిరిజనులను చంపుతున్నారని వారు ఆరోపించారు. ఆపరేషన్ కగారు పేరుతో జరిగే ఎన్కౌంటర్ లన్ని ప్రభుత్వ హత్య లేనన్నారు. దీనిని ఖండించకపోతే రేపు మరొక పేరు చెప్పి ముస్లింలను, ఇంకొక పేరు చెప్పి క్రిస్టియన్లను , తర్వాత కమ్యూనిస్టులను చంపుకుంటూ వస్తారని వారు విమర్శించారు. కనుక ప్రజలందరూ మొక్కకంఠంతో కనిజ సంపదను దోచుకునేందుకు చేపట్టిన ఆపరేషన్ కగారును వ్యతిరేకించాల్సిందేనన్నారు. మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు, గ్రామీణ ప్రాంత హార్తాల్ కు ప్రజలు మద్దతు ఇవ్వాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, బోనకల్లు మండల సిపిఐ సిపిఎం నాయకులు ఏనుగు రవి, కొనకోల్ల హనుమంతురావు, నల్లమల నాగేశ్వరరావు, సిపిఐ సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శిలు ఏనుగు రామకృష్ణ, గంగదేముల నరసింహ, నాయకులు అచ్చాలు, రాచకొండ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారులి.

## శ్రీశ్రీశ్రీ అంకాలమ్మ తల్లి సన్నిధిలో అతిరథ మహారధులు

### రాష్ట్ర మంత్రి ఆనం,ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్సీలు బీద రవిచంద్ర, కంచర్ల శ్రీకాంత్, ఎమ్మెల్యేలు కాకర్ల సురేష్ డాక్టర్ ఉగ్ర లకు స్వాగతం పలికిన నాయకులు ధర్మవరంలో గజమాలతో అతిరథ మహా రధులకు ఘన సన్మానం చత్రపతి వీర శివాజీ, నందమూరి తారక రామారావు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళి



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) (వరికుంటపాడు/ ఉదయగిరి): ఉదయగిరి నియోజకవర్గంలోని వరికుంటపాడు మండలం పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామస్తులచే నూతనంగా అత్యంత ప్రతిష్టంగా అతి సుందరంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ అంకాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం గత మూడు రోజులుగా అత్యంత భక్తి శ్రద్ధలతో పురోహితుల మంత్రోచ్చరణల నడుమ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ అతి రద మహారధులను ఆహ్వానించింది. ఆహ్వానం మేరకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్, కనిగిరి శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి ఎమ్మెల్సీలు బీద రవిచంద్ర, కంచర్ల శ్రీకాంత్, లు అమ్మవారి సన్నిధికి చేరుకొని, గ్రామదేవత శ్రీ అంకాలమ్మ తల్లి సేవలో తరించారు. పురోహితులు గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ధర్మవరం గ్రామంలో అతిరథ మహారధులకు భాజా భజంత్రీలు, బాణా సంచాలు, పేలుస్తూ పూల వర్షం కురిపిస్తూ జై తెలుగుదేశం అంటూ నినాదాలు చేస్తూ స్వాగతం పలికారు.అనంతరం ప్రచార రథం పై ఉన్న నేతలకు గజమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం చత్రపతి వీర శివాజీ విగ్రహం వద్ద అతిరథ మహారధులకు తలపాగా తలకు పెట్టి వీర ఖడ్గం అందజేశారు. నేతలు ఖడ్గాన్ని చూపుతూ ప్రజలను ఆనందింప చేశారు. అనంతరం చత్రపతి వీర శివాజీ విగ్రహానికి, అశ్వానికి పూలమాలలు వేశారు. అక్కడే ఉన్న తెలుగుదేశం వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలుగుదేశం జిందాబాద్ , చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలి. ఉదయగిరి ముద్దుబిడ్డ శ్రీ కాకర్ల సురేష్, జై తెలుగుదేశం జై జై తెలుగుదేశం అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఆలయానికి చేరుకున్న నేతలకు ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. పురోహితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆశీర్వాదాలు అందించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, సమిష్టిగా ఐకమత్యంతో గ్రామ దేవత శ్రీ అంకాలమ్మ తల్లి ఆలయాన్ని అత్యంత సుందరంగా నిర్మించినందుకు గ్రామస్తులందరిని అభినందించారు. ఆలయం వరకు సిసి రోడ్డును ఏర్పాటు చేస్తామని తెలిపారు. మెట్ట ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని రానున్న రోజుల్లో ఉదయగిరిని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. నేతల వెంట మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మీ నాయుడు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్నుబోయిన చంచల్ బాబు యాదవ్ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి వరికుంటపాడు మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు, ధర్మవరం నాయకులు ముజ్జే లక్ష్మీనారాయణ, పోలు బోయిన శ్రీకాంత్ యాదవ్, ఆరె కొండ వెంకటరత్నం, తెల్లగొర్ల వెంకటయ్య, కొత్తలూరి మహాదేవ, చంద్ర నరసయ్య, చంద్ర ప్రభాకర్ నాయుడు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ వింజమూరు మాజీ మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య కాకర్ల వెంకట్ కడియాల వెంకటేశ్వర్లు గణపం సుదర్శన్ రెడ్డి మంచాల శ్రీనివాసులు నాయుడు రాజా ఉదయగిరి మండల కన్వీనర్ సిహెచ్ బయన్న చీకుర్తి రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.





# వి పి ఆర్,అమృత ధార మెట్ట ప్రాంతానికి ఒక వరం..!

## పెద్దిరెడ్డి పల్లెలో వి పి ఆర్ అమ్మృత ధార వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన అతిరథ మహారధులు..!



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( వరికుంటపాడు/ ఉదయగిరి): విపిఆర్ అమృత ధార మెట్ట ప్రాంతానికి ఒక వరం అని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వరికుంటపాడు మండలం పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ఏర్పాటుచేసిన అమృత ధార వాటర్ ప్లాంట్ ను మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఎమ్మెల్సీలు బీద రవిచంద్ర , కంచర్ల శ్రీకాంత్ చేతుల మీదగా ప్రారంభించారు. అనంతరం మహిళలకు బిందెలతో నీటిని అందజేశారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి మాట్లాడుతూ విపిఆర్ ఫౌండేషన్ ద్వారా జిల్లావ్యాప్తంగా సుమారు 200 కు పైగా వి పి ఆర్ అమృత దార పేరుతో నెలకొల్పడం జరిగిందన్నారు. వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసిన తర్వాత దాని మరమ్మత్తుల ఖర్చులు కూడా విపిఆర్ ఫౌండేషన్ భరిస్తుందన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించడం కోసం వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలో ఎక్కువగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ప్రాంతంలో ఫ్లోరిన్ అధికంగా ఉందని కిడ్నీ వ్యాధిగ్రస్తులు కూడా రోజురోజుకు పెరుగుతున్నారు అన్నారు. అందుచేత అవసరమైన చోట్ల విపిఆర్ ఫౌండేషన్ ద్వారా మరిన్ని వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తానని ఫౌండేషన్ అధినేత వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఉదయగిరి ప్రాంతాన్ని అక్కున చేర్చుకొని అడిగిన వెంటనే ఆపద్బాంధవుడు వలె విపిఆర్ అమృతధార ను అందిస్తున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మీ నాయుడు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్నుబోయిన చంచల్ బాబు యాదవ్ ,రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి,వరికుంటపాడు మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు, ధర్మవరం నాయకులు ముజ్జే లక్ష్మీనారాయణ, నాదెండ్ల రాజా, జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, సీనియర్ నాయకులు ఉండేలా గురువారెడ్డి ,దుత్తలూరు కన్వీనర్ వెంకటరత్నం,ఉదయగిరి కన్వీనర్ సిహెచ్ బయన్న,వనిపెంట సుబ్బారెడ్డి, జూపల్లి రాజారావు, గణపం సుదర్శన్ రెడ్డి,మంచాల శ్రీనివాస్ నాయుడు ,వింజమూరు మాజీ మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య, కాకర్ల వెంకట్, కడియాల వెంకటేశ్వర్లు, తాటికొండ అనూష, మాజీ జెడ్పిటిసి సభ్యులు కలివేల జ్యోతి, చీకుర్తి రవీంద్రబాబు, లెక్కల వెంగళరెడ్డి తదితరులు పాల్గొన్నారు.







# కాళేశ్వరంపై కాంగ్రెస్ కుట్రలు

## వాస్తవాలపై చర్చా కార్యక్రమం
## మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మంథని, మే -04 (నేటి శుభోదయ దినపత్రిక): తెలంగాణకు జలభాండాగారమైన కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పన్నిన కుట్రలను పటాపంచలు చేసి ప్రజలకు అసలు వాస్తవాలను వివరించడానికి కాళేశ్వరం గోదావరినది ఒడ్డున సోమవారం 11 గంటలకు చర్చా కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలి బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ మధుసూధనాచారి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ ఎల్.రమణ, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, నడిపెల్లి దివాకర్‌రావు, దుర్గం చిన్నయ్య, కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, దాసరి మనోహర్‌రెడ్డి, కోరుకంటి చందర్, గండ్ర వెంకటరమణారెడ్డి, మాజీ జడ్పీచైర్పర్సన్లు జక్కు శ్రీహర్షిణి, దావ వసంతలతో పాటు సాగనీటి నిపుణుడు వీరమల్ల ప్రకాష్ తదితరులు పాల్గొని కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగుతున్న కుట్రల గురించి కూలంకషంగా చర్చించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మంథని నియోజకవర్గానికి చెందిన ప్రజలు, మేధావులు, తెలంగాణ వాదులు హాజరై కాళేశ్వరంపై కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను పటాపంచలు చేసి ప్రజల్లోకి వాస్తవ విషయాలను తీసుకెళ్లాలని కోరారు.

# సీఎం సహాయనిధి పేదలకు వరం

## షాద్నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్.



కేశంపేట(నేటి శుభోదయ): సీఎం సహాయనిధి పథకం నిరుపేదలకు వరం లాంటిదని షాద్నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్ అన్నారు. మండలంలోని నిర్దవెల్లి గ్రామానికి చెందిన బండ వెంకటమ్మకు మంజూరైన 33 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అతని కుమారుడు శివతేజకు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న సీఎం సహాయనిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్త శ్రీశైలం,ఉపాధ్యక్షుడు ఖాజా పాషా,నాయకులు దిద్దెల జంగయ్య ,దిద్దెల ముత్యాలు, బడక్క మల్లయ్య, రాజేందర్,రామకృష్ణ, బద్దు నాయక్, కోదూరు రాములు తదితరులు పాల్గొన్నారు.

# తలకొండపల్లి ఇంటర్ కళాశాలకు సామాగ్రి అందజేత

## ప్రభుత్వ కళాశాలకు సామాగ్రి అందజేసిన దాత నల్లబోల్ సుమన్ రెడ్డి



తలకొండపల్లి(**నేటి శుభోదయ**): తలకొండపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలకు సాయం చేయాలనే ఉద్దేశంతో అడిగిన వెంటనే సామగ్రి అందించడం అభినందనీయమని కళాశాల అడ్మిషన్ డ్రైవ్,ఇన్చార్జి లైబ్రేరియన్ జి.షణ్ముఖరెడ్డి అన్నారు. కాన్వెంట్ విద్యకు దీటుగా ప్రభుత్వ కళాశాలలో గుణాత్మక విద్యనందిస్తున్నారనీ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ కు ఆఫీసులో కూర్చోవడానికి ప్రిన్సిపాల్ టేబుల్ మరియు ఇతర సామాగ్రిని అడగడంతో వెంటనే గ్రామం,మిడ్జిల్ మండల కేంద్రానికి చెందిన నల్లబోల్ సుమన్ రెడ్డి ని సాయం కోరడంతో తక్షణమే స్పందించి రూ,30,000 రూపాయల విలువ గల సామాగ్రి కళాశాల అడ్మిషన్ డ్రైవ్,ఇన్చార్జి లైబ్రేరియన్ జి.షణ్ముఖరెడ్డి కి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల అడ్మిషన్ డ్రైవ్,ఇన్చార్జి లైబ్రేరియన్ జి.షణ్ముఖరెడ్డి మాట్లాడుతూ నల్లబోల్ సుమన్ రెడ్డి ని వారి సేవలను గుర్తు చేసుకుంటూ సమాజంలో మరిన్ని సేవా కార్యక్రమాలు ముందు ముందు మరెన్నో సమాజ సేవలు చేయాలని, నేటి సమాజానికి ఆదర్శంగా నిలిచారని తెలిపారు,జీవితంలో అందరూ సేవాభావం కలిగి ఉండాలన్నారు. మీ సేవలు అభినందనీయం ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేశారని తెలిపారు.



## నాలుగవ రోజు బ్రహ్మంగారి మఠం లో ఆదివారం నాడు గోవిందంబ గార్ల ఆరాధన మహోమం కుంకుమ అర్చన కార్యక్రమం



మెదక్ జిల్లా: మే 04(నేటి శుభోదయం ప్రతినిధి (శ్రీనాథ్ చారి): రేగోడ్ మండల కేంద్రంలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి 75వ వార్షిక ఆరాధన మహోత్సవంలో భాగంగా ఆదివారం నాడు వైశాఖ శుద్ధ సప్తమి అయిన ఆదివారం శ్రీ గోవిందం గార్ల ఆరాధన మరియు కుంకుమ అర్చన చండీ హోమం నిర్వహించారని ఆలయ పూజారి శివకుమార్ చారి తెలిపారు.

# కాసులు కురిపిస్తున్న కాన్పుల వ్యాపారం

## కడుపు కోతలకు కేరాఫ్ అడ్రస్ గా ప్రైవేట్ హాస్పిటల్స్
## పట్టించుకోని ప్రభుత్వం
## రెచ్చిపోతున్న మెడికల్ మాఫియా
## అవసరం లేకున్నా ఆపరేషన్లు
## తల్లులకు శాపంగా మారుతున్న సిజేరియన్స్

ఖమ్మం, వైరా,(**నేటి శుభోదయ**): తల్లిదండ్రులు జన్మనిస్తే వైద్యులు పునర్జనను ప్రసాదిస్తారని గతంలో పెద్దలనేవారు. ప్రస్తుత పరిస్థితుల్లో కొంతమంది వైద్యులను చూస్తుంటే పునర్జన్మ నిచ్చే నారాయణడిలా భావించే వైద్యులే కాసుల కోసం కక్కుర్తి పడి ప్రాణాలను హరించే యమకింకరులై బాధిస్తుండగా, పట్టించుకోవాల్సిన ప్రభుత్వ అధికారులు పేపర్ చాటున మూటలకు అమ్ముడుపోతుంటే తమ గోడును ఎవరికి చెప్పాలో తెలియక ఆడబిడ్డలు ఎంతో మంది ప్రాణాలు వదిలేస్తున్నారు.కార్పొరేట్ వైద్యం వెర్రి తలలు వేయటం మొదలు పెట్టాక మనిషి ప్రాణానికి కూడా రేటు కట్టే పరిస్థితి నెలకొంది.వైద్యం కోసం ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్తే అనారోగ్యంతో రోగి,ఆసుపత్రుల బిల్లులతో కుటుంబ పెద్ద మరణించాల్సిన పరిస్థితి నెలకొంది.సుమారు 30 సంవత్సరాల క్రితం వరకు గర్భిణీ స్త్రీలు నవమాసాలు నిండిన తర్వాత ఇండ్లలోనే ఏ మందులు లేకుండా మంత్రసాని సహకారంతో ప్రసవాలు జరిగేవి.కానీ నేడు టెక్నాలజీ పెరిగింది.జిల్లాలో గల్లీకి ఒక ఆసుపత్రి వెలిసింది.కోట్ల రూపాయలతో బిల్డింగులు నిర్మించి ఆసుపత్రులు నెలకొల్పుతున్నారు. అనుభవజ్ఞులైన వైద్యులు అందుబాటులో ఉంటున్నారు.అయినా ఒక గర్భిణీ స్త్రీ ప్రైవేట్ ఆసుపత్రి మెట్లు ఎక్కింది అంటే సిజేరియన్ జరిగినట్లే అనే విధంగా కొంతమంది వైద్యులు ప్రవర్తిస్తున్నారు.వాళ్ల కాసుల కక్కృతికి నేడు ఎంతో మంది ఆడవాళ్లు బలవుతున్నారు.సాధారణంగా గర్భిణీ స్త్రీ ప్రసవ సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రసవానికి అత్యవసరమైతేనే ప్రయోగించే శస్త్ర చికిత్స సిజేరియన్. ఆ సిజేరియన్ నేడు కొంతమంది వైద్యులకు సిరులు కురిపిస్తుండగా ఎంతోమంది తల్లుల భవిష్యత్తుకే శాపంగా మారుతుంది.దీనంతటికీ కారణం ఒకవైపు ప్రభుత్వం ప్రైవేట్ ఆస్పత్రిలో పై చూపిస్తున్న ఉదాసీనత మరోవైపు రెచ్చిపోతున్న మెడికల్ మాఫియా. దీంతో ఎంతో మంది మహిళలు 30 సంవత్సరాలకే నిర్జీవంగా మారుతున్నారు. ప్రసవం కోసం గర్భిణీ స్త్రీ ఆసుపత్రికి రాగానే సాధారణ కాన్పు పై అవగాహన కల్పించి సన్నద్ధం చేయాలి. అసాధారణ పరిస్థితులు ఎదురైతే నే సిజేరియన్ గురించి చెప్పాలి.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మార్గదర్శకలకు అనుగుణంగా ప్రసవాలు చేయాలి.మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సూచనలు పాటిస్తూ సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి.వీటికి విరుద్ధంగా కొంతమంది వైద్యులు సిబ్బంది ముందుగానే వివిధ కారణాలు చెప్పి గర్భిణీలను వారి కుటుంబ సభ్యులను భయాందోళన గురిచేస్తున్నారు.పేషెంట్ కి ఏమైనా జరిగితే తమ బాధ్యత లేదని కుటుంబ సభ్యులలో భయాందోళనకు గురి చేస్తున్నారు.దీంతో వారు భయపడి సిజేరియన్ వైపు మొగ్గు చూపు తున్నారు.నవ మాసాలు మోసిన కన్నతల్లికి పురిటి నొప్పులు తెలియకుండానే గర్భిణీల ఆరోగ్య పరిస్థితిని కానీ,వారి భవిష్యత్తును కానీ కించెత్తు కూడా దృష్టిలో ఉంచుకోకుండా కాసులు పోగేసుకోవటమే తమ కర్తవ్యంగా కొంతమంది వైద్యులు గర్భిణీలకు మత్తుమందు ఇచ్చి,అమ్మతనంపై కాన్పుల వ్యాపారం చేస్తున్నారు.కొంతమంది వైద్యుల ధన దాహానికి నేడు ఎంతో మంది మహిళలు దీర్ఘకాలిక,గర్భసంచి సమస్యలతో బాధపడుతూ నిర్జీవంగా మారుతున్నారు.వైరా మండలంలోని ఆర్థికంగా,రాజకీయంగా పలుకుబడి కలిగిన ఓ వ్యక్తికి చెందిన ప్రైవేట్ ఆసుపత్రిలో కాసుల కోసం కాన్పులు వ్యాపారం జోరుగా సాగుతుందని ఆరోపణలు బలంగా వినిపిస్తున్న సంబంధిత అధికారులు మాత్రం తమకేమి పట్టనట్టు శవాలపై పేలాలు ఏరుకుంటునట్టు వ్యవహరించడమే కాకుండా,ఆ బడా బాబు ఆదేశాలను అర్ధరాత్రి అపరాత్రి అని చూడకుండా తూచా తప్పకుండా అనుసరిస్తూ తమ గురుభక్తిని చాటుకుంటున్నారు. ఓ.టి.అసిస్టెంట్, క్వాలిఫైడ్ స్టాఫ్ లేకున్నా, పొట్టకూటి కోసం తక్కువ జీతంతో పనిచేసే నిరుద్యోగులతో కుట్లు వేయిస్తూ సొమ్ము చేసుకోవడమే కాకుండా,అనుకోకుండా ఏదైనా ప్రమాదం సంభవిస్తే ప్రాణానికి వెలకట్టి సైలెంట్ గా సెటిల్మెంట్ చేసుకుంటూ వైరాతో పాటు, చుట్టుపక్కల మండలాలలో కూడా మెడికల్ మాఫియానే తన గుప్పిట్లో పెట్టుకున్న ప్రైవేట్ ఆసుపత్రి పై జిల్లా అధికారులు కన్నెత్తి చూడకపోవటం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో అర్థం కావట్లేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. తన హాస్పిటల్ కు వచ్చే గర్భిణీలలోసుమారు 90 శాతం గర్భిణీ స్త్రీలకు సిజేరియన్ చేస్తూ ఎంతోమంది మహిళల ఆరోగ్యం పై సొమ్ము చేసుకుంటూ డబ్బే జగత్ మూలం అని ప్రశ్నించే ప్రతి ఒక్కరిని తన గుప్పిట్లో పెట్టుకుంటూ ఎంతోమంది తల్లుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వైరా మండలంలోని ఆ ప్రైవేట్ హాస్పిటల్స్ పై దృష్టి సారించి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# మోదీ కి ధన్యవాదాలు తెలిపిన గుంటూరు జిల్లా ఓబీసీ అధ్యక్షులు తుల్లిమిల్లి రామకృష్ణ యాదవ్



అమరావతి సచివాలయం ప్రతినిధి **(నేటి శుభోదయ):** భారతదేశంలోని జనాభా లెక్కలతో పాటు కులగణన నిర్ణయాన్ని క్యాబినెట్లో ఆమోదింప చేసిన ....మన ప్రియతమ నాయకులు భారత ప్రధాని నరేంద్ర మోడీ గారు తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయంగా యావత్తు దేశ ప్రజలు హర్షిస్తున్నారు ఈ నిర్ణయానికి బిజెపి ఓబీసీ మోర్చా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతుంది జనాభా లెక్కల్లో కులగణన వలన బీసీ, ఎస్సీ,ఎస్టీ వర్గాలకు సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో సమన్యాయం జరుగుతుంది ...జనాభా లెక్కల్లో కులగణన అంశం రాజకీయంగా సామాజికంగా కీలకంగా మారుతుంది ... 1931 తర్వాత పూర్తిస్థాయిలో కులగణన జరగలేదు కేవలం షెడ్యూల్ కులాలు మరియు షెడ్యూల్ తెగలు మాత్రమే 1951 నుంచి లెక్కించబడ్డాయి ... కులగణనపై కాంగ్రెస్ పార్టీ గతంలో స్పష్టమైన చర్యలు తీసుకోలేదు 2011లో యూపీఏ ప్రభుత్వం సామాజిక ఆర్థిక కుల గణన చేపట్టింది కానీ సంబంధిత డేటాను విడుదల చేయలేదు కాంగ్రెస్ పార్టీపై ప్రజలు పూర్తిగా నమ్మకం కోల్పోయారు... 2024 లోక్ సభ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో కుల గణన ప్రధాన ఏజండాగా ప్రకటించింది అలాగే 50% రిజర్వేషన్ పరిమితులు తొలగించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలని ప్రతిపాదించారు ...ఆ ఎన్నికలలో ఘోరంగా ఓడిపోయారు.... ఆంధ్రప్రదేశ్లో కూడా గత ప్రభుత్వం అదే సమయంలో జనాభా గణన లెక్కలు సర్వే చేశాయి.... కేంద్ర ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకుంది 2025 ఏప్రిల్ 30న మంత్రివర్గ రాజకీయ వ్యవహారాల క్యాబినెట్లో జనాభా లెక్కల్లో కుల గణన చేర్చాలని నిర్ణయించింది .. ఈ నిర్ణయం ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ నేతృత్వంలోని మంత్రివర్గ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో తీసుకున్నారు,ఈ నిర్ణయం వల్ల దేశంలోని అన్ని వర్గాల వారికి సమన్యాయం జరుగుతుంది.... 2023లో బీహార్లో జరిగిన కులగణనలో ఓబీసీలు మరియు ఈ బీసీలు 63% గా ఉన్నారని తేలింది ...ఇలాంటి డేటా ఆధారంగా రిజర్వేషన్ల పెంచే దిశగా చర్చలు జరుగుతున్నాయి...

బీహార్లో రాష్ట్ర జనాభా సుమారు 13. 07 కోట్లు

అత్యంత వెనుకబడిన వర్గాలు 36.1%

వెనుకబడిన వర్గాలు 27.13%

మొత్తం OBC+EBC కలిపి 63.14%

షెడ్యూల్ కులాలు 19.65%

షెడ్యూల్ తెగలు 1.68%

సాధారణ వర్గం 15.52%

మతాల వారీగా జనాభా

హిందువులు 81.99%

ముస్లింలు 17.70%

### ఇతర మతాలు

క్రైస్తవ సిక్కు బౌద్ధ జైన... 0.31 %

బీహార్ రాష్ట్రంలోని సుమారు 2.97 కోట్ల కుటుంబాలలో 94 లక్షల కుటుంబాలు 34.13% నెలకు 6000రు" లేదా అంతకంటే తక్కువ ఆదాయంతో జీవిస్తున్నట్లు తెలిసింది తెలంగాణలో 2024 నవంబర్లో రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర కుల గణన చేయటం జరిగింది ఈ సర్వేలో

మొత్తం 3, 54,77,554మందిని (96.9%) సర్వే చేయడం జరిగింది

### వెనుకబడిన కులాలు

(బిసి) 1,64,09,179 (46.25%)

షెడ్యూల్ కులాలు

(ఎస్సీ) 61,84,319 (17% 43%)

ముస్లిం జనాభా 44, 57, 0 (12 56%)

బిసి ముస్లింలు 35, 76,588

ఓసి ముస్లింలు 8 ,84 ,024 (2.48%)

ఇతర కులాలు 44, 21 ,115 (13.31%)

తెలంగాణ రాష్ట్రంలో జరిగిన కుల గణన అనేక అనుమానాలకు అపార్థాలకు తావిచ్చింది, లను తక్కువగా చూపిస్తూ చేసిన కులగణనను అనేక బీసీ సంఘాలు వ్యతిరేకించాయి.. అలానే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2024 నవంబర్లో సమగ్ర కులగణన చేపట్టింది ఇది బీహార్ తర్వాత దేశంలో రెండో రాష్ట్రంగా నిలిచింది... సేకరించిన ఈ కులగణన వివరాలను, డేటాను విడుదల చేయలేదు . కులగణన సర్వే పూర్తి అయిన తర్వాత సేకరించిన డేటాను విశ్లేషించి ప్రభుత్వ విధానాలను రూపొందించేందుకు ప్రస్తుత ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటుంది... భారతదేశము వంటి విభిన్నతలతో నిండిన ప్రజాస్వామ్యంలో సమాజంలోని వంచిత వర్గాలకు న్యాయం చేయటంలో ప్రభుత్వ విధానాలు కీలకపాత్ర పోషిస్తాయి అటువంటి విధానాల రూప కల్పనకు ఆధారంగా నిలిచేది జనాభా లెక్కలు మాత్రమే... వాటి ద్వారా మనం దేశ ప్రజల వయస్సు, లింగం ,విద్యా స్థాయి, ఉపాధి, మతం ,భాష మొదలైన అంశాలపై సమగ్ర దృష్టిని పొందగలుగుతాం ఈ జనాభా గణాంకాల్లో కులాలవారీగా సమాచారం సేకరించడంలో వ్యత్యాసం, అంతరాయం తెలుస్తుంది ,ప్రతి పదేళ్లకోసారి నిర్వహించబడే జనాభా లెక్కలు ప్రభుత్వాలకు పరీక్ష, అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, వనరులు సరైన పంపిణీ, సంక్షేమ పథకాల అమలుకు నోచుకుంటాయి, రాజ్యాంగ నిర్మాణ సమయంలోనే వెనుకబడిన తరగతులకు విద్య ఉపాధి రాజకీయ రంగంలో సమాన అవకాశాలు కల్పించేందుకు రిజర్వేషన్ విధానం ప్రవేశపెట్టబడింది.. ఇది ఒక సామాజిక న్యాయసాధనంగా అభివృద్ధి చెందింది కానీ ప్రయోజనాలను కొన్నివర్గాలే పొందుతున్నాయి అన్న ఆరోపణలు వాస్తవం,కులాలవారీగా గణాంకాలు సేకరించినట్లయితే వాస్తవ లబ్ధిదారులను గుర్తించవచ్చు... వెనుకబడిన వర్గాల పరిస్థితి అర్థం చేసుకోవచ్చు ....రిజర్వేషన్ల సమీక్షకు దారి లభిస్తుంది ...ప్రభుత్వ విధానాల లక్ష్యాలను స్పష్టంగా అమలు చేయవచ్చు ..ముఖ్యంగా సామాజిక న్యాయ పరిరక్షణకు కులగణాంకాలు ఆధారంగా ఉండటం తప్పనిసరి అటువంటి గణాంకాలు లేకపోవటం వల్ల రిజర్వేషన్లు తరచూ రాజకీయ ప్రయోజనాల కోసం వాడబడే సాధనంగా మారుతున్నాయి .....గత సంవత్సరంలో బీహార్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కులగణాంకాలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశం అయ్యాయి... తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం జరిపిన గణాంకాలు వాస్తవానికి దూరంగా ఉన్నాయి బీసీలను తక్కువగా చూపించి వాళ్ళ ప్రయోజనాలను నీరుగార్చే విధంగా ఉన్నాయి... ఆంధ్రప్రదేశ్ లో కూడా గత ప్రభుత్వం అదే సమయంలో జనాభా కుల గణన లెక్కలు సర్వే చేశాయి అవి ఇప్పటివరకు బయట పెట్టలేదు ... కుల కరుణ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలంటే కులాల వారీగా జనాభా లెక్కలు అత్యవసరం ...ఇవి వాస్తవ పరిస్థితులకు అద్దం పట్టి ప్రభుత్వానికి న్యాయంగా సమర్థంగా సంక్షేమ పథకాల అమలుకు ఉపయోగపడతాయి రాజకీయ ప్రయోజనాల కోసం గణాంకాల వినియోగాన్ని దుర్వినియోగపరచ కుండా పరిపూర్ణంగా చేసినట్లయితే సామాజిక సమతుల్యత ,న్యాయ పరిరక్షణ ,విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో ప్రతి ఒక్కరికి సమాన న్యాయం దొరుకుతుంది అప్పుడే మనం వాస్తవమైన ప్రజాస్వామ్యాన్ని సాధించగలుగుతాం.... కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సమగ్ర కుల గణన జరిపి దేశంలోని అన్ని వర్గాల అన్ని కులాల వారికి కేంద్ర ప్రభుత్వ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ ఫలాలు పథకాలు అందిస్తుంది అనటంలో ఎలాంటి సందేహం లేదు....

## దత్తాత్రేయ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి శ్రీధర్ బాబు



మంథని, మే-04 (నేటిశుభోదయ దినపత్రిక): మంథని నియోజకవర్గం కాటారం మండలం ధన్వాడ గ్రామంలో శ్రీ దత్తాత్రేయ స్వామి వారి ఆలయ 3వ వార్షికోత్సవం సందర్భంగా నేడు తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గ్రామ ప్రజలతో కలిసి ఆలయం లో గణపతి పూజ లో 54 ప్రత్యేక కలశములు ఏర్పాటు చేసి దత్తాత్రేయ స్వామి వారికి అభిషేకము దత్త హోమం నిర్వహించారు.దత్తాత్రేయ స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని,అలాగే ప్రజలు ఎప్పుడూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని, అలాగే సకాలంలో వర్షాలు కురిసి రైతులకు అధిక దిగుబడులు రావాలని కోరుకున్నారు.వివిధ గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి శ్రీ దత్తాత్రేయ స్వామి వారిని దర్శించుకున్నారు.



# బద్వేలు టు విజయవాడ సర్వీస్ ప్రారంభం



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( బద్వేల్): 5-5-2025 సోమవారం నుంచి బద్వేలు బస్టాండ్ నుండి రాత్రి 9:30 కి విజయవాడకు 6254 సూపర్ లగ్జరీ బస్సు వయా దుత్తలూరు, పామూరు, కందుకూరు, సింగరాయకొండ, ఒంగోలు, చిలకలూరిపేట, గుంటూరు మీదుగా విజయవాడకు సర్వీసును ప్రారంభించినట్లు బద్వేల్ డిపో మేనేజర్ తెలిపారు. ఈ బస్సు తెల్లవారుజామున 5 గంటలకు విజయవాడ చేరినని ఆయన తెలిపారు. అనంతరం ఉదయం 7:45 విజయవాడ బస్టాండ్ నుండి 6255 సర్వీస్ నెంబర్ బస్ బయలుదేరి బద్వేలుకు సాయంత్రం 3:30 చేరునని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని ఆయా రూట్ ప్రయాణికులు సద్వినియోగపరుచుకోవాలని ఆయన సూచించారు



## ఘనంగా డిఆర్ ఎస్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఖమ్మం,(**నేటి శుభోదయ**): ఖమ్మం నగరంలోని మామిళ్ళగూడెంలో గల డి ఆర్ యస్ డిగ్రీ కళాశాలలో ఆదివారం కామర్స్ విభాగం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో డి ఆర్ యస్ డిగ్రీ కళాశాల యాజమాన్యం మోహన్ రెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులందరూ వివిధ రంగాలలో అభివృద్ధిని సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎగిరే గాలిపటం విద్యార్థి అయితే దానికి ఆధారమైన దారం గురువు అవుతారని, ఈ రోజుల్లో మంచి స్థానంలో కొనసాగుతున్నామంటే అందుకు మన తల్లిదండ్రులు, గురువులు, కళాశాల, పట్టుదల, మూలాధారమని పేర్కొన్నారు. 2002-05 బ్యాచికి చెందిన ఈ విద్యార్థులు గురువులు, కళాశాల, స్నేహితులను కలుసుకునేందుకు పూర్వ విద్యార్థుల సమ్మేళనం మంచి వేదిక అని అన్నారు. కార్యక్రమానికి హాజరైన పూర్వ విద్యార్థులందరూ భావోద్వేగాలతో, సంతోషంగా తమ తీపి గుర్తులు నెమరు వేసుకుంటూ తాము సాధించిన లక్ష్యాలను వెల్లడించి ప్రశంసలు అందుకున్నారు. విద్యార్థులందరూ తమ అనుభవాలను పంచుకొని, విద్యార్థి దశలో గురువులకు ఉన్న అనుబంధాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు టిఆర్ఎస్ డిగ్రీ కళాశాల యాజమాన్యం మోహన్ రెడ్డి, లెక్చరర్లు డాక్టర్ డి శ్రీనివాస్ రావు, జాఫర్ ఖాన్, నటరాజ్, రమణ తదితర డిఆర్ఎస్ కళాశాల సిబ్బందికి పుష్పగుచ్చాలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం,



## మంగళగిరిలో శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకల్లో
# పాల్గొన్న మంత్రి నారా లోకేష్



అమరావతి సచివాలయం ప్రతినిధి **(నేటి శుభోదయ):** మంగళగిరిః సగర భగీరథ సంఘం ఆధ్వర్యంలో మంగళగిరి గౌతమ్ బుద్ధా రోడ్డులో నిర్వహించిన శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకల్లో విద్య, ఐటీ శాఖల



మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గౌతమ్ బుద్ధా రోడ్డులోని శ్రీ భగీరథ మహర్షి విగ్రహాన్ని సందర్శించి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా జై భగీరథ అంటూ స్థానికులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. మంత్రి నారా లోకేష్ రాకను పురస్కరించుకుని స్థానికులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్ధయ్య, టీటీడీ సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, టీడీపీ గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఉగ్ర ను మర్యాదపూర్వకంగా కలిసిన మాలెం రామ్మోహన్ రెడ్డి



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( వరికుంటపాడు/ ఉదయగిరి): వరికుంటపాడు మండలం పెద్దిరెడ్డి పల్లె జరుగుతున్న శ్రీశ్రీశ్రీ అంకాలమ్మ తల్లి నూతన ఆలయం మరియు విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి విచ్చేసిన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించిన విరువూరు గ్రామ టిడిపి యువ నాయకులు మాలెం రామ్మోహన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పలువురు పామూరు మండల టిడిపి నాయకులు, వరికుంటపాడు మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు

# వైరా లో నరేన్ ఆసుపత్రిని ప్రారంభించిన
## మాళోత్ రాందాస్ నాయక్



వైరా,**(నేటి శుభోదయ):** పేద ప్రజానికానికి మెరుగైన వైద్య సేవలు అందించాలి అని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్



నాయక్ పేర్కొన్నారు. వైరా మున్సిపాలిటి పరిదిలో రింగ్ రోడ్ సెంటర్ లో నూతనంగా నిర్మించిన నరేన్



హస్పిటల్ ను ఆదివారం ప్రారంభించి, పేద ప్రజానికానికి మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్య రంగంలో రాణించాలని ఆకాంక్షించారు. వారి వెంట ఆసుపత్రి సిబ్బంది,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# అన్నదాతకు ఉచిత భోజన వసతి



వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత ఆమనగల్లు(నేటి శుభోదయ): ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని కొనుగోలు కేంద్రానికి దాన్యం తీసుకు వస్తున్న రైతులకు మధ్యాహ్నం భోజన వసతి ఏర్పాటు చేస్తున్నట్లు మార్కెట్ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా తెలిపారు.వేసవి కాలం నేపథ్యంలో రైతులకు సౌకర్యంగా ఉండేందుకు సొంత డబ్బుతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఆమనగల్లు మార్కెట్ యార్డ్ లో ఆదివారం గీత నర్సింహా విలేకరులతో మాట్లాడుతూ వేసవి ముగిసే వరకు ప్రతిరోజు మధ్యాహ్నం మార్కెట్ యార్డు ఆవరణలో రైతులకు భోజన సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు.సోమవారం నుండి భోజన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు చెప్పారు.కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకు వస్తున్న రైతులు,వారి వెంట వస్తున్న వారికి సౌకర్యంగా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు గీతా నరసింహా పేర్కొన్నారు.మార్కెట్లో రైతులకు తాగునీటి వసతి కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు.మార్కెట్లో రైతులకు మెరుగైన వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె పేర్కొన్నారు.అకాల వర్షాల కారణంగా రైతుల ధాన్యం తడవకుండా అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు.మార్కెట్ యార్డ్ పరిధిలోని అన్ని కొనుగోలు కేంద్రాలలో దాన్యం కొనుగోళ్ళను కూడా వేగవంతం చేసినట్లు ఆమె చెప్పారు.

# పేదింటి అమ్మాయి పెళ్ళికి ఆర్థిక సాయం

మైనార్టీ ఆడబిడ్డ వివాహానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ 21,000/-ఆర్థిక సాయం



కడ్తాల్(నేటి శుభోదయ): కడ్తాల్ మండలంలోని మక్తమాధారం గ్రామానికి చెందిన పేదింటి మైనార్టీ ఆడబిడ్డ వివాహానికి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.21000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించింది.ఆదివారం మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ చేతుల మీదుగా ఎండి క్రైమ్ జెల్ బి దంపతుల కూతురు రిజ్వానా బేగంకు అందించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మాజీ జెడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్ మాట్లాడుతూ పేదింటి ఆడపిల్ల వివాహానికి మేనమామ వల్లే తానున్నాననే భరోసా కల్పించారు.మండలంలోని ఏ పేదింటి వివాహం జరిగిన తన ట్రస్ట్ ఆదుకోవడానికి సిద్ధంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సులోచన సాయిలు,మాజీ ఎంపిటిసి మంజుల చంద్రమౌళి,ఉప సర్పంచ్ గణేష్,నాయకులు సత్యనారాయణ గౌడ్,జాంగిర్,భిక్షపతి,చందు,చెన్నయ్య,నాయకులు,,తదితరులు పాల్గొన్నారు.

# ఊహాలోకంలోనే తెలుగు రాష్ట్రాల విపక్షాలు

అమరావతి, హైదరాబాద్,**(నేటి శుభోదయ):** రాజకీయాల్లో రియాలిటీని ఎంతగా గుర్తిస్తే దానికి తగ్గట్లుగా పనితీరు మార్చుకుని అంతగా మంచి ఫలితాలు సాధించడానికి అవకాశం ఉంటుంది. కానీ ఊహాలోకంలో బతికేసి అంతా తమ వైపే మొగ్గు ఉంది అని చెప్పుకోవడం తెలుగు రాష్ట్రాల్లో గల పతి పక్ష పార్టీలైన వైఎస్సార్ సీపీ, బిఆర్ ఎస్ లు ఘోరంగా విఫలమయ్యారు. తమ పత్రికలు తమ మీడియా తమ సోషల్ మీడియాలో వచ్చేదే నిజమని నమ్మేసి అదే చెప్పుకుంటూ తిరిగితే ప్రజలు కూడా వీళ్లకి రియాలిటీ అర్థం కాదని సైటైర్లు వేసుకుంటారు. లైట్ తీసుకుంటారు. ఇప్పుడు తెలుగు రాష్ట్రాల విపక్ష పార్టీలు అదే స్థితిలో ఉన్నాయి. ప్రజల్లోకే వెళ్లలేకపోతున్న వైసీపీ - అధికారపక్షం వెళ్లట్లేదని ఊహా ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వం ఏర్పడి దాదాపుగా ఏడాది అవుతోంది. వైఎస్ జగన్మోహన్ రెడ్డి పార్ట్ టైమ్ లీడర్ గా పని చేస్తున్నారు. రెండు, మూడు రోజులు తాడేపల్లికి వచ్చి పథకాలు, కష్టాలు, బిర్యానీ అని ఎవరో కొంత మందిని పిలిపించుకుని పులిహోర కబుర్లు చెప్పి పోతున్నారు. ఎప్పుడైనా శవం లేస్తే అక్కడకు ఓ టూర్ పెట్టుకుంటున్నారు. టీడీపీ జనాల్లోకి వెళ్లలేకపోతోందని చెప్పుకుని స్వయంతృప్తి పొందుతున్నారు. ఆయన పూర్తిగా ఓ ఊహాలోకంలో ఉన్నారు. ఆయనను ఆ లోకంలో ఉంచి ఇతరులు తమ పని చేసుకుంటున్నారేమో తెలియదు కానీ అసలు నిజం మాత్రం జగన్ రెడ్డి ఇప్పటికీ రోడ్డెక్కలేకపోతున్నారు. బెట్టింగుల్లో నష్టపోయిన సొంత కార్యకర్తలు ఆయనను భయపెడుతున్నారన్నది అసలు నిజం. అసలు ప్రతిపక్ష హోదా లేదు కాబట్టి పని చేయాల్సిన అవసరం లేదని అనుకుంటున్నారు.

వైయస్ఆర్ కాంగ్రెస్

## రేపోమాపో ప్రమాణస్వీకారం చేస్తామని బీఆర్ఎస్ డ్రీమ్స్

భారత రాష్ట్ర సమితి ప్రతిపక్షంగా ఎంత సక్సెస్ అయిందో అని ఏడాదిన్నర తర్వాత చూసుకుంటే సోషల్ మీడియాలో ఊహా లోకపు పోరాటం తప్ప ప్రత్యక్షంగా చేసిందేమీ ఉండదు. ఆ పార్టీ పూర్తిగా సోషల్ మీడియా మీద ఆధారపడింది. రజతోత్సవసభను నిర్వహించారు కానీ అదో బహిరంగసభగా మారింది కానీ కార్యకర్తల్లో ఊపు తేలేకపోయింది. సోషల్ మీడియాలో ఓ ప్రత్యేకమైన ఊహా లోక్రం క్రియేట్ చేసుకుని రేవంత్ ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగిపోయిందని రేవంత్ హైకమాండ్ కు దూరమయ్యారని ఎమ్మెల్యేలు రేవంత్ కు దూరమయ్యారని కథనాలు రాసుకుని సంతృప్తి చెందుతున్నారు. చివరికి ఎంపీ, ఎమ్మెల్యేలు కూడా డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఫైట్లను కార్లలో చేసుకున్నారని రాసుకుని నవ్వుకుంటున్నారు. ఇలాంటివే అధికార పార్టీపై పోరాటం అనుకుంటున్నారు. బీఆర్ఎస్ ఉన్న పరిస్థితుల్లో చేయాల్సిన పోరాటం ఇది కాదు. కానీ అదే చేస్తున్నారు.

## విపక్ష పార్టీలు బలంగా ఉండాలి, పోరాడాలి

విపక్ష పార్టీలు రాజకీయం చేయాలి. ఆ రాజకీయం ప్రజల కోణంలో ఉండాలి. రాజకీయ కోణంలో ఉండకూడదు. ప్రజల కోసం రాజకీయాలు చేయాలి. కానీ ఈ రెండింటి మధ్య గ్యాప్ ను తెలుగు రాష్ట్రాలకు చెందిన రెండు ప్రతిపక్ష పార్టీలు అర్థం చేసుకోలేకపోతున్నాయి. రాజకీయం అంటే ఫేక్ న్యూస్ వేసి సోషల్ మీడియాలో పాలకుల్ని తిట్టించి సంతృప్తి పడటం అన్నట్లుగా సాగిపోతోంది. మారితే తప్ప ఈ రాజకీయ పార్టీలకు భవిష్యత్ కనిపించడం కష్టం అనుకోవచ్చు మరి. ఇలాగే ఉంటే రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఏకంగా మరోసారి తెలంగాణ లో కాంగ్రెస్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా టిడిపి ఆధ్వర్యంలో కూటమి విజయం సాధించి అధికారం చేపట్టడం ఖాయమని తెలుస్తోంది.

## ఆలయ పనులను పరిశీలించిన శంకర్‌పల్లి మండలం కురుమ సంఘం అధ్యక్షుడు వెంకటేష్



మే 4 / శంకర్‌పల్లి (నేటి శుభోదయ): శంకర్‌పల్లి మండలం పరిధిలోని కొండకల్ గ్రామంలో నూతనంగా బీరప్ప ఆలయాన్ని నిర్మిస్తున్నారు. ఆదివారం ఆలయ నిర్మాణం కొరకు సంఘం ఆధ్వర్యంలో స్లాబు వేయడం జరిగింది. ఆలయ నిర్మాణ పనులను మండల కురుమ సంఘం అధ్యక్షులు బండమీది వెంకటేష్ పరిశీలించారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంతా నా ఇష్టం

నన్ను ఎవడ్రా ఆపేది?

అనుమతులు రాకున్నా అట్టహాసంగా హాస్పిటల్ ప్రారంభం



ఖమ్మం, వైరా,**(నేటి శుభోదయ):** జిల్లాలో ఆయన ఒక మండలానికి ప్రభుత్వం నుండి జీతం తీసుకుంటున్న మెడికల్ ఆఫీసర్. ఆయన ప్రభుత్వం నుండి తీసుకుని ప్రతి పైసాకు విధేయుడుగా ఉండటం కోసం అర్ధరాత్రి కూడా డ్యూటీ చేస్తుంటాడు అనే మంచి పేరు ఆయనకే సొంతం అంటుంటారు విమర్శకులు.




ప్రభుత్వ మెడికల్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న పేద ప్రజలకు నాణ్యమైన ఆధునిక వైద్యం ప్రభుత్వం ద్వారా అందట్లేదని అభిప్రాయపడ్డాడో ఏమో తెలియదు కానీ ఆయనే సొంతంగా విధులు నిర్వహిస్తున్న మండల నడిబొడ్డున ప్రభుత్వ నుంచి పూర్తిస్థాయిలో అనుమతులు రాకున్నా నిబంధనలతో నాకేంటి? నన్నెవడురా ఆపేది? అనుకున్నాడో ఏమో తెలియదు కానీ సొంతంగా ప్రైవేట్ హాస్పటల్ నెలకొల్పి 24 గంటలు అందుబాటులో ఉంటానని, ప్రభుత్వం సామాన్యులకు అందించలేని నాణ్యమైన,అత్యాధునిక వైద్యం ముందుకు తీసుకు వస్తానని ఏకంగా స్థానిక ఎమ్మెల్యే తోనే అట్టహాసంగా ప్రారంభించాడు అనేది గుసగుసలాడుకుంటున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వైరా మండలంలోని మెడికల్ ఆఫీసర్గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ బత్తినేని శ్రీహర్ష ఆదివారం సాయంత్రం వైరా పట్టణంలోని రింగ్ రోడ్ సమీపంలో నూతనంగా నరేన్ హాస్పిటల్ ప్రారంభించాడని,ఈ హాస్పిటల్ కు ప్రభుత్వం నుంచి పూర్తిస్థాయిలో అనుమతులు రాకపోయినా నేను మోనార్కని నేను ఎవరి మాట వినను అన్నట్లు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి హాస్పటల్ ప్రారంభించాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వంలో ఒక అత్యున్నత స్థానంలో ఉద్యోగిగా కొనసాగుతూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా సొంత నిర్ణయాలు తీసుకున్న మెడికల్ ఆఫీసర్ పై సంబంధిత శాఖ జిల్లా అధికారులు,కలెక్టర్ స్పందించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# మున్నూరుకాపు ప్రముఖులకు సన్మానం



ఖమ్మం ,**(నేటి శుభోదయ):** శ్రమశక్తి పురస్కార గ్రహీత కొత్త సీతారాములు,నంది అవార్డు గ్రహీత బుక్కా సత్యనారాయణ, కాంగ్రెస్ ఓబీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అడపా హారికలను ఆదివారం మున్నూరుకాపు ప్రముఖులు ఖమ్మంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఖమ్మంలోని మున్నూరు కాపు విద్యార్థి వసతిగృహం ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమం సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు ప్రముఖులు కనకం జనార్ధన్ రావు,మేకల భిక్షమయ్య, కనిశెట్టి నర్సయ్య,పసుపులేటి దేవేందర్,ఆర్జేసీ కృష్ణ, శెట్టి రంగారావు, పగడాల మంజుల,మేకల నాగేందర్,గట్టు మోహన్ రావు,గుండ్లపల్లి శేషగిరిరావు,విప్పా అనిరుధ్,గుండపనేని నర్సింహారావు,గొట్టం శ్రీనివాసరావు,దాసరి మధు,మాటేటి రవి తదితరులు పాల్గొన్నారు.

## పామర్రు మండలం కొండాయపాలెం లో రోడ్డు ప్రమాదం

ఏడాది చిన్నారి మృతి, ఇద్దరికీ తీవ్ర గాయాలు



గుడివాడ, మే 4 ( అజయ్ నారగాని నేటి శుభోదయ ): కృష్ణా జిల్లా పామర్రు మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొనడంతో జరిగిన ప్రమాదంలో ఏడాది చిన్నారి మృతిచెందగా, ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. గుడ్లవల్లేరు మండలం డోకిపర్రు గ్రామానికి చెందిన దుర్గారావు,హారిక దంపతులు పామర్రు వెళుతుండగా పామర్రు వైపు నుండి గుడివాడ వస్తున్న కారు వేగంగా వచ్చి ఢి కొనడంతో ప్రమాదం జరిగింది. ప్రమాదంలో దుర్గారావు, హారిక దంపతులకు తీవ్ర గాయాలు కాగా, ఏడాది వయసున్న కుమార్తె హాన్విక మృతి చెందింది. గాయపడిన దంపతులను హుటాహుటిన ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటన స్థలానికి చేరుకున్న పామర్రు పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ప్రశాంతంగా ముగిసిన నీట్-2025

**జిల్లాలో 13,625 మందికిగాను 13,455 మంది హాజరు**

**మొదట్నుంచి ప్రతి దశలోనూ అధికారుల అప్రమత్తత**

**పరీక్ష నిర్వహణ తీరును నిరంతరం పర్యవేక్షించిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

విజయవాడ, మే 4 ( అజయ్ నారగాని నేటి శుభోదయ ): ఎన్‌టీఏ మార్గదర్శకాలకు అనుగుణంగా



ప్రతి విషయంలోనూ అప్రమత్తంగా వ్యవహరించినట్లు కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. ఎన్‌టీఆర్ జిల్లాలో 28 కేంద్రాల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు జరీక్ష జరగ్గా.. 13,625 మంది అభ్యర్థులకుగాను 13,455 మంది (98.75 శాతం) హాజరైనట్లు ఆయన వెల్లడించారు. కలెక్టర్ లక్ష్మీశ ఆదివారం నగరంలోని పీవీపీ ఎస్‌సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని సందర్శించి, అభ్యర్థుల బయోమెట్రిక్ ధ్రువీకరణ ప్రక్రియను పరిశీలించారు. అదేవిధంగా పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, వీపీ సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరక్కుండా జాగ్రత్తగా ఉండాలని అధికారులను ఆదేశించారు. కేంద్రంలో విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసేందుకు చేసిన ఏర్పాట్లు, సీటింగ్ అరేంజ్‌మెంట్ సరిగా ఉందా లేదా తదితర విషయాలను పరిశీలించారు. అనంతరం కలెక్టరు కార్యాలయంలో మాట్లాడుతూ బయోమెట్రిక్ హాజరు, కంట్రోల్ రూమ్ విధులు, సీటింగ్ అరేంజ్‌మెంట్, వీడియోగ్రఫీ, సీల్డ్ కవర్స్, నివేదికలు, కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ నిర్వహణ తదితరాలపై నిర్వహణ అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ప్రతిష్టాత్మక పరీక్షను లోటుపాట్లకు తావులేకుండా నిర్వహించేందుకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించామన్నారు. సిటీ కోఆర్డినేటర్, సెంటర్ సూపరింటెండెంట్, డిప్యూటీ సెంటర్ సూపరింటెండెంట్, అబ్జర్వర్లు, ఇన్విజిలేటర్లు.. ఇలా ప్రతిఒక్కరూ సమన్వయంతో పనిచేసి ప్రతిష్టాత్మక పరీక్షను విజయవంతంగా నిర్వహించడంలో భాగస్వాములైనందుకు వారికి అభినందనలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

## పగిలిన డ్రైనేజ్ పైప్ లైన్లు..
## దుర్వాసన తట్టుకోలేక అవస్థలు పడ్డ ప్రజలు





శంకర్‌పల్లి **(నేటి శుభోదయ):** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని కూరగాయల మార్కెట్లో ఆదివారం డ్రైనేజ్ పైప్ లైన్ లీక్ అయ్యి, అందులోని మురుగు నీరు బయటకు ఉబికి వచ్చి మార్కెట్ రోడ్డు మీద పారాయి. ఆ డ్రైనేజీ పైపులైన్లకు, సులబ్ కాంప్లెక్స్ నీరు రెండు కలవడం వలన రోడ్లపై దుర్వాసన భరితమైన నీళ్లు పారడంతో స్థానిక వ్యాపారస్తులు ,పాదాచారులు, కూరగాయల వ్యాపారస్తులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గత పది రోజుల్లో మూడు సార్లు ఈ నీరు బయటకు వచ్చింది. కూరగాయల మార్కెట్ లోని మురుగంత ఈ పైపులైన్లో కలవడం వలన మాటిమాటికి పైపులైన్లు జామై నీరు బయటికి వస్తుంది. ఆ పైపులైన్ లో నీరు మామూలు నీరు అయితే పర్వాలేదు గాని, సులబ్ కాంప్లెక్స్ లో నీరు కరవడం వలన దుర్గంధ వాసన బయటకు రావడం జరుగుతుంది. వాసన భరించలేక వ్యాపారస్తులు వ్యాపారాలు చేయలేకపోతున్నారు. వెంటనే మునిసిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

## సినీ హీరో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఒక లెజెండ్

**హిందూపురంలో హ్యాట్రిక్ హీరో బాలయ్యే**

**ఈ ప్రాంతంలో నందమూరి కుటుంబానికి ఉన్న హిస్టరీని ఎవరు తిరగరాయలేరు**

**ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**



హిందూపురం, నేటి శుభోదయ ( మాధవరావు యెగినాటి) ::: సినీ రంగంలోనే కాదు హిందూపురం ఎమ్మెల్యేగా ప్రజా రంగంలో కూడా నందమూరి బాలకృష్ణ ఒక లెజెండ్ అని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు కొనియాడారు. పద్మభూషణ్ అవార్డు గ్రహీత సినీ హీరో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కు హిందూపురంలోని ఎంజీఎం మైదానంలో నిర్వహించిన పౌర సన్మాన సభలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు మాట్లాడారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని హిందూపురం నియోజకవర్గానికి నందమూరి కుటుంబానికి ఒక ప్రత్యేకత ఉందని పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రజలతో ఆ కుటుంబానికి ఉన్న అనుబంధం అభిమానం, ఆప్యాయత అనురాగం ప్రేమ మరువలేని అన్నారు. నందమూరి బాలకృష్ణ హిందూపురం ఎమ్మెల్యే గా హ్యాట్రిక్ హీరో అని కొనియాడారు. నందమూరి కుటుంబ హిస్టరీని చరిత్రలో ఎవరు తిరగరాయలేరని పేర్కొన్నారు. నందమూరి బాలకృష్ణ సినీ రంగంలో ఎన్నో మంచి చలనచిత్రాలను సమాజానికి అందించారని పేర్కొన్నారు. పైసా వసూల్,లెజెండ్ , భైరవద్వీపం ఆదిత్య 369 ,ముద్దుల మామయ్య, చెన్నకేశవ రెడ్డి, సమరసింహారెడ్డి,గౌతమీ పుత్ర శాతకర్ణి ,అఖండ ,డాకు మహారాజ్ వంటి హిట్ సినిమాలు సమాజానికి మంచి సినిమాలు అందించారని కొనియాడారు. బాలకృష్ణ నటించిన చిత్రాల్లోని పంచ్ డైలాగులను మాజీ మంత్రి డాక్టర్ రఘునాథరెడ్డి గుర్తు చేశారు. హిందూపురంలోని ఎంజీఎం క్రీడా మైదానంలో పద్మభూషణ్ అవార్డు అందుకున్న హిందూపురం ఎమ్మెల్యే సీని అగ్రహీరో పద్మభూషణ్ గ్రహీత నందమూరి బాలకృష్ణ తన సతీమణి వసుందరదేవికి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.పద్మభూషణ్ గ్రహీత సినీ రంగానికి చెందిన అగ్రనాయకుడు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం,సత్యసాయి జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు ,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బాలయ్య అభిమానులు నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.



# ఒప్పో నుంచి అత్యంత పలుచని ఫోల్డబుల్ ఫోన్



ప్రపంచంలోనే అత్యంత పలుచనైన ఫోల్డబుల్ ఫోన్‌ను ఒప్పో లాంచ్ చేసింది. దీని పేరు 'ఒప్పో ఫైండ్ ఎన్ 5'. దీని మందం (ముడిచినప్పుడు) 8.93 మిల్లీమీటర్లు మాత్రమే. 2024 విడుదలై అత్యంత పలుచని ఫోన్‌గా పేరు గాంచిన 'ఆనర్ మేజిక్ వి3' కంటే కూడా ఇది సన్నగా ఉంటుంది. ఫోన్‌ను తెరిస్తే దాని అత్యంత పలుచని పాయింట్ వద్ద 4.21 మిమీ మాత్రమే ఉంటుంది. దీనితో ప్రపంచంలోనే తమ ఫోన్ అత్యంత పలుచనైనదని సంస్థ ప్రకటించింది. సంస్థ ఈ ఫోన్‌ను మూసివేసినప్పుడు ఉండే కొలతల ఆధారంగానే క్రితం వారం విడుదలైన 'హువావే మేట్ ఎక్స్‌టి ట్రిపుల్ ఫోల్డబుల్ ఫోన్' అత్యంత సన్నగా ఉన్న ఫోన్ అవుతుంది. ఎందుకంటే దాని మందం 3.6 మిమీ మాత్రమే. 'ఒప్పో ఫైండ్ ఎన్5'ను గురువారం లాంచ్ చేశారు. అన్ని యూరోపియన్, ఆసియా మార్కెట్లలో అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. అయితే, ఒప్పో తన 'ఫైండ్ ఎన్' సీరీస్‌ను ఇప్పటి వరకు భారత మార్కెట్‌లో విడుదల చేయలేదు కనుక తాజా ఫోన్ ఇక్కడ ఎప్పుడు అందుబాటులోకి వస్తుందో స్పష్టత లేదు. కాగా, 'ఒప్పో ఫైండ్ ఎన్5' ధర రూ. 1.62 లక్షలు ఉండే అవకాశం ఉంది.

**ఒప్పో ఫైండ్ ఎన్5 స్పెసిఫికేషన్లు, ఫీచర్లు :**

అమోలెడ్ డిస్‌ప్లేతో 6.62 అంగుళాల ఫుల్ హెచ్‌డి స్క్రీన్, ప్లస్ 8.1 అంగుళాల 2కె ఎక్స్‌టర్నల్ డిస్‌ప్లే, 120 హెర్జ్ ఎల్‌పిటిఒ రీఫ్రెష్ రేట్, 2160 హెర్జ్ పిడబ్ల్యుఎం డిమ్మింగ్, స్టైలస్ పెన్‌కు అనుకూలమైన డిస్‌ప్లేని తీర్చిదిద్దారు. ఈ ఫోన్ ఐపిఎక్స్6, ఎక్స్9 రేటింగ్‌లతో వస్తోంది. అంటే పూర్తి వాటర్ ప్రూఫ్, డస్ట్, డర్ట్ ప్రొటెక్షన్‌లు ఉన్నాయన్న మాట. సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ ఉన్న ఈ ఫోన్‌లో సరికొత్త క్వాల్‌కామ్ చిప్‌సెట్ స్నాప్‌డ్రాగన్ 8 ఎలీట్‌ను ఉపయోగించారు. 16 జిబి, 512 జిబి స్టోరేజ్ కలిగి ఉంది. అదే విధంగా 5600 ఎంఎహెచ్ బ్యాటరీ ఏర్పాటు చేశారు. ఇది 80 వాట్ల వైర్డ్ చార్జింగ్‌కు, 50 వాట్ల వైర్‌లెస్ చార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది. అదే విధంగా 'ఒప్పో ఫైండ్ ఎన్5'లో ఫోటోలు, వీడియోల రికార్డింగ్ కోసం 50 మెగాపిక్సెల్ ప్రధాన సెన్సర్‌తో హాసెల్‌బ్లాండ్ బ్రాండెడ్ ట్రిపుల్ రియర్ కెమెరాను అమర్చారు. ఇందులో 8 మెగాపిక్సల్‌తో తెరచినప్పుడు ఒకటి, ముడిచినప్పుడు ఒకటిగా మొత్తం రెండు సెల్ఫీ కెమెరాలు అమర్చారు. కలర్ ఒఎస్ లేయర్‌తో లేటెస్ట్ ఆండ్రాయిడ్ వెర్షన్ 15ను ఉపయోగించారు. మిస్టీ వైట్, కాస్మిక్ బ్లాక్ డస్కీ పర్పుల్ రంగుల్లో ఫోన్ అందుబాటులో ఉంది.

# వాహనాలకు డిమాండ్ డౌన్



## ఫిబ్రవరి రిటైల్ అమ్మకాల్లో 7 శాతం క్షీణత

## ఫాడా వెల్లడి




న్యూఢిల్లీ: వాహనాలకు డిమాండ్ తగ్గిన నేపథ్యంలో ఫిబ్రవరిలో ప్యాసింజర్ వాహనాలు, టూ వీలర్లు సహా ఆటోమొబైల్ రిటైల్ అమ్మకాలు 7 శాతం క్షీణించినట్లు ఆటోమొబైల్ డీలర్ల సమాఖ్య ఫాడా వెల్లడించింది. గతేడాది ఫిబ్రవరిలో 20,46,328 వాహన విక్రయాలు నమోదు కాగా తాజాగా గత నెల 18,99,196 యూనిట్లకు తగ్గాయి. ప్యాసింజర్ వాహనాల రిటైల్ విక్రయాలు 10 శాతం క్షీణించి 3,03,398 యూనిట్లకు పరిమితమయ్యాయి. టూ వీలర్ల విక్రయాలు 6 శాతం క్షీణించి 14,44,674 నుంచి 13,53,280 యూనిట్లకు తగ్గాయి. వాణిజ్య వాహనాలు 9 శాతం క్షీణించి 82,763 యూనిట్లకు, ట్రాక్టర్ల విక్రయాలు 14 శాతం తగ్గి 65,574 యూనిట్లకు పడిపోయాయి. నిల్వలపరంగా సమతౌల్యత లేకపోవడం, ధరలపరంగా మార్పులు, వినియోగదారుల్లో బలహీన సెంటిమెంట్, ఎంక్వైరీలు తగ్గిపోవడం, రుణ లభ్యత పరిమిత స్థాయిలోనే ఉండటం తదితర అంశాలు అమ్మకాల క్షీణతకు కారణమైనట్లు ఫాడా పేర్కొంది.



ఎంట్రీ లెవెల్ కేటగిరీలో మార్కెట్ సెంటిమెంట్ బలహీనంగా ఉండటం, కొనుక్కోవాలనుకునే ఆలోచన కొనుగోలు రూపం దాల్చడంలో జాప్యం జరుగుతుండటం, అలవికాని లక్ష్యాలు డీలర్లకు సమస్యాత్మకంగా ఉంటున్నాయని ఫాడా ప్రెసిడెంట్ సీఎస్ విఘ్నేశ్వర్ తెలిపారు. ఇదే విషయాన్ని తయారీ సంస్థలకు తెలియజేశారని, తమపై భారీ నిల్వల భారం మోపడాన్ని నివారించాలని కోరారని వివరించారు. మార్చిలో అమ్మకాలపై ఆశావహంగా ఉన్నప్పటికీ డీలర్లు కాస్త ఆచి తూచి వ్యవహరిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం 50-52 రోజులకు సరిపడే నిల్వలు ఉంటున్నాయని పేర్కొన్నారు.

# టెక్ అంకురాల్లోనూ మహిళల హవా..!

## 26 బిలియన్ డాలర్ల సమీకరణ

## అమెరికా తర్వాత రెండో స్థానం

## దేశీయంగా 7 వేల పైచిలుకు మహిళల సారథ్యంలోని స్టార్టప్‌లు

## ట్రాక్షన్ నివేదికలో వెల్లడి

న్యూఢిల్లీ: వినూత్న ఆవిష్కరణలతో ఆకట్టుకుంటున్న మహిళా స్టార్టప్‌లు, భారీ ఎత్తున నిధుల సమీకరణలోనూ సత్తా చాటుతున్నాయి. మహిళల సారథ్యంలోని అంకుర సంస్థలు ఇప్పటివరకు 26 బిలియన్ డాలర్ల పెట్టుబడులను సమీకరించాయి. ఆల్‌టైమ్ ఫండింగ్ విషయంలో అమెరికా తర్వాత స్థానంలో నిల్చాయి. రీసెర్చ్, అనలిటిక్స్ సంస్థ ట్రాక్షన్ ఒక నివేదికలో ఈ విషయాలు వెల్లడించింది. దీని ప్రకారం దేశీయంగా మహిళల సారథ్యంలోని అంకుర సంస్థల సంఖ్య 7,000 పైచిలుకు ఉంది. క్రియాశీలకంగా ఉన్న మొత్తం స్టార్టప్‌లలో వీటి వాటా 7.5 శాతం. ఇవన్నీ కలిసి ఇప్పటివరకు 26.4 బిలియన్ డాలర్లు సమీకరించాయి. 2021లో అత్యధికంగా 6.3 బిలియన్ డాలర్లు దక్కించుకున్నాయి. 2022లో అంతర్జాతీయంగా చూస్తే మహిళా స్టార్టప్‌లు మొత్తం మీద 32.8 బిలియన్ డాలర్లు సమీకరించగా .. దేశీ అంకురాలు 5 బిలియన్ డాలర్లతో 15.18% వాటా దక్కించుకున్నాయి. ఇక 2024లో అంతర్జాతీయంగా మహిళల సారథ్యంలోని స్టార్టప్‌లకు ఫండింగ్ విషయంలో 3.96% వాటాతో అమెరికా, బ్రిటన్ తర్వాత భారత్ మూడో స్థానంలో నిల్చింది.



ఈ స్టార్టప్‌లు భారీగా నిధులను సమీకరించడంతో పాటు పరిశ్రమలకు కొత్త నిర్వచనాన్ని ఇస్తూ, ఉద్యోగాలు కల్పిస్తూ, భవిష్యత్ ఎంట్రప్రెన్యూర్లకు కొత్త ప్రమాణాలను నిర్దేశిస్తున్నాయని ట్రాక్షన్ పేర్కొంది. ఇవి మరింత వృద్ధిలోకి రావాల ంటే ఆర్థిక తోడ్పాటు, మెంటార్‌షిప్, వ్యవస్థాగతంగా మద్దతు లభించడం కీలకమని వివరించింది.

**నివేదికలోని మరిన్ని విశేషాలు..**

- రంగాలవారీగా చూస్తే రిటైల్ స్టార్టప్‌లు అత్యధికంగా 7.8 బిలియన్ డాలర్లు, ఎడ్‌టెక్ 5.4 బిలియన్ డాలర్లు, ఎంటర్‌ప్రైజ్ అప్లికేషన్స్ అంకురాలు 5 బిలియన్ డాలర్లు సమీకరించాయి. బిజినెస్ టు కన్జ్యూమర్ ఈ-కామర్స్, ఇంటర్నెట్ ఫస్ట్ బ్రాండ్లు, ఫ్యాషన్ టెక్ అంకురాలు కూడా గణనీయంగా రాణిస్తున్నాయి.

- మహిళా స్టార్టప్‌ల సంఖ్యాపరంగా, అలాగే ఇప్పటి వరకు సమీకరించిన నిధులపరంగా బెంగళూరు అగ్రస్థానంలో ఉంది. ముంబై, ఢిల్లీ ఎన్‌సీఆర్ ఆ తర్వాత స్థానాల్లో నిల్చాయి.

- 2021లో మహిళల సారథ్యంలోని స్టార్టప్‌లలో అత్యధికంగా ఎనిమిది అంకురాలు యూనికార్న్‌లుగా ఎదిగాయి. 2019లో మూడు, 2020లో నాలుగు, 2022లో అయిదు ఈ హోదా సాధించాయి. అయితే, 2017, 2023, 2024లో ఒక్క యూనికార్న్ కూడా నమోదు కాలేదు.

- 2021లో మహిళా స్టార్టప్‌లు అత్యధికంగా 45 సంస్థలను కొనుగోలు చేశాయి. 2022లో ఇది 36కి, 2023లో 25కి, 2024లో 16కి తగ్గింది. 2024లో మహిళల సారథ్యంలోని అయిదు స్టార్టప్‌లు పబ్లిక్ ఇష్యూకి వచ్చాయి. మొబిక్విక్, ఉషా ఫైనాన్షియల్, తన్వాల్, ఇంటీరియర్స్ అండ్ మోర్, లాసీఖో వీటిలో ఉన్నాయి.



# స్మార్ట్ ఫోన్‌లో సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేయడం వల్ల ప్రయోజనాలు ఏంటి?

: చాలా మంది కొన్ని సంవత్సరాలుగా స్మార్ట్ ఫోన్‌ను వాడుతుంటారు. కొత్త మొబైల్ తీసుకున్న తర్వాత కంపెనీ అప్పుడప్పుడు కొత్త అప్‌డేట్‌లను విడుదల చేస్తుంటుంది. ఆ కంపెనీ పదే పదే సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌లను విడుదల చేయడానికి కారణం ఏమిటి అనే ప్రశ్న మీ మనసులో ఎప్పుడైనా తలెత్తిందా? చాలా మంది మొబైల్ వినియోగదారులు సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ వచ్చిన వెంటనే అప్‌డేట్ చేస్తుంటే, కొంతమంది ఆ అప్‌డేట్‌ను విస్మరిస్తుంటారు. ఫోన్‌లో కొత్త అప్‌డేట్‌ను ఇన్‌స్టాల్ చేయడం వల్ల ఫోన్‌కు ప్రయోజనకరంగా ఉందా లేదా హానికరంగా ఉందా ? అని తెలుసుకోవడం ముఖ్యం. తద్వారా తదుపరిసారి అప్‌డేట్‌ను ఇన్‌స్టాల్ చేసే ముందు ఆ అప్‌డేట్ మీ ఫోన్‌ను ఎలా ప్రభావితం చేస్తుందో తెలుసా?



బగ్ పరిష్కారాల కోసం అప్‌డేట్స్:

పాత ఆపరేటింగ్ సిస్టమ్‌లోని లోపాలు, బగ్‌ల కారణంగా కొత్త సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌లు విడుదల చేస్తుంటుంది కంపెనీ. ప్రజల నుండి అభిప్రాయాన్ని స్వీకరించిన తర్వాత బగ్‌లు, లోపాలను తొలగించే కొత్త అప్‌డేట్‌ను విడుదల చేస్తుంటుంది. ఫోన్‌ని ఉపయోగిస్తున్నప్పుడు సాఫ్ట్‌వేర్‌లోని సాంకేతిక సమస్యల కారణంగా చాలాసార్లు వినియోగదారులు కొన్ని సమస్యలను ఎదుర్కొంటారు. కొత్త అప్‌డేట్ తర్వాత వినియోగదారులు ఎదుర్కొంటున్న ఈ సమస్య పరిష్కారం అవుతుంది. తద్వారా ఆపరేటింగ్ సిస్టమ్‌తో వినియోగదారుల అనుభవాన్ని మెరుగుపరచవచ్చు. బగ్‌లు, వివిధ సమస్యలతో పాటు వినియోగదారులకు మెరుగైన అనుభవాన్ని అందించడానికి కొత్త ఆపరేటింగ్ సిస్టమ్‌కు కొత్త ఫీచర్లు జోడిస్తారని టెక్ నిపుణులు చెబుతున్నారు.

సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌లను డౌన్‌లోడ్ చేయడం వల్ల కలిగే ప్రతికూలత ఏమిటి?

సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేసిన తర్వాత కొంతమంది వినియోగదారులు కొత్త అప్‌డేట్‌లో బగ్‌ల గురించి ఫిర్యాదు చేయడం లేదా కొంతమంది వినియోగదారులు ఫోన్‌లో కొత్త సమస్యను ఎదుర్కోవడం చాలాసార్లు గమనించే ఉంటారు. కొంతమంది కొత్త సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌ను చూసిన తర్వాత కూడా దానిని విస్మరించడానికి ఇదే కారణం. కానీ ఇది ప్రతిసారీ జరగకపోవచ్చని, కంపెనీ నుంచి వచ్చిన అప్‌డేట్స్ వెంటనే చేయడం మంచిదంటున్నారు టెక్ నిపుణులు.




# ఈ వాచ్‌లతో మణికట్టుకు మరింత అందం.. అమెజాన్‌లో బెస్ట్ స్మార్ట్ వాచ్‌లు



మీ చేతి మణికట్టుకు అందాన్నిచ్చే స్మార్ట్ వాచ్ లలో ఆపిల్ వాచ్ ముందుంటుంది. సన్నని, తేలికపాటి, సౌకర్యవంతమైన డిజైన్ తో దీన్ని రూపొందించారు. పెద్ద డిస్ ప్లే కారణంగా సెట్టింగ్ లను చక్కగా చేసుకోవచ్చు. త్వరగా చార్జింగ్ అవ్వడం, 18 గంటల బ్యాటరీ బ్యాకప్, కాల్స్ మాట్లాడడం, సంగీతం వినడం, నోటిఫికేషన్లు చూసుకోవడం దీని ప్రత్యేకతలు, ముఖ్యంగా ఈ స్మార్ట్ వాచ్ ను ఉపయోగించి ఈసీజీ కూడా తీసుకోవచ్చు. రుతుచక్రం, హార్టుబీటుతో పాటు ఫాల్, క్రాష్ డిటెక్షన్ వంటి భద్రతా ఫీచర్లు ఉన్నాయి. ఈ వాచ్ ధరించిన వ్యక్తి పడిపోయినా, జారినా వెంటనే మెసేజ్ రూపంలో సమాచారం వెళుతుంది. అమెజాన్ తో రూ.38,999కి ఈ వాచ్ ను అందుబాటులో ఉంచారు. బోట్ కంపెనీ నుంచి విడుదలైన ఈ స్మార్ట్ వాచ్ లో 5.10 సెంటీమీటర్ల హెచ్ డీ డిస్ ప్లే ఆకట్టుకుంటోంది. స్పష్టమైన విజువల్స్, సులభమైన నావిగేషన్ ను అందిస్తుంది. ఇంటిలోనూ, బయట కూడా చక్కగా వినియోగించుకోవచ్చు. టర్న్ బై టర్న్ నావిగేషన్, ఏడు రోజుల బ్యాటరీ బ్యాకప్, దుమ్ము, చెమట నుంచి రక్షణ వ్యవస్థ, గేమ్ లు, వ్యాయామం కోసం 700 పైగా యాక్టివ్ మోడ్ లు దీనిలో ఉన్నాయి. సుమారు 2 గంటల్లో బ్యాటరీని చార్జింగ్ చేసుకోవచ్చు. అమెజాన్ లో దీని ధర రూ.1.999 మాత్రమే. బోట్ బ్రాండ్ నుంచి విడుదలైన ఎక్స్‌టెండ్ సిరీస్ స్మార్ట్ వాచ్ లో 1.69 అంగుళాల ఎల్సీడీ డిస్ ప్లే ఏర్పాటు చేశారు. దీని ద్వారా సమయాన్ని స్పష్టంగా చూడడంతో పాటు సెట్టింగ్ లలో సర్దుబాట్లు కూడా చక్కగా చేసుకోవచ్చు. అంతర్నిర్మిత అలెక్సా వాయిస్ అసిస్టెంట్ చాలా ఉపయోగంగా ఉంటుంది. ఏడు రోజుల బ్యాటరీ బ్యాకప్, ఫిట్నెస్ ట్రాకర్, పెడో మీటర్, క్యాలెండర్, అలారం తదితర ఫీచర్లు ఉన్నాయి. దీనిలోని యాంబియంట్ లైట్ డిస్ ప్లే కారణంగా వాచ్ లైటింగ్ బయటి వాతావరణానికి అనుగుణంగా మారుతుంది. సుమారు రెండు గంటల్లో బ్యాటరీ ఫుల్ చార్జింగ్ అవుతుంది. అమెజాన్ లో రూ.1799కి ఈ వాచ్ అందుబాటులో ఉంది. ఆండ్రాయిడ్, ఐవోఎస్ ఆపరేటింగ్ సిస్టమ్ పై ఫాసిల్ స్మార్ట్ వాచ్ పనిచేస్తుంది. మాగ్నెటిక్ డాక్ స్నాప్ లతో కూడిన యూఎస్ బీ డేటా కేబుల్ ద్వారా చార్జింగ్ చాలా త్వరగా చేసుకోవచ్చు. నిద్ర, గుండె వేగం, రక్త ఆక్సిజన్ తదితర వాటిని ఎప్పటికప్పుడు ట్రాకింగ్ చేసుకోవచ్చు. అత్యంత తేలికైన ఈ వాచ్ బ్యాటరీ జీవితం 24 గంటలు. లిథియం - అయాన్ బ్యాటరీ, స్టెయిన్ లెస్ స్టీల్ మెటీరియల్, బ్లూటూత్ కనెక్టివిటీ అదనపు ప్రత్యేకతలు. ఈ వాచ్ ను అమెజాన్ లో రూ.12,498కి కొనుగోలు చేయవచ్చు. సామ్సంగ్ నుంచి విడుదలైన ఈ వాచ్ పురుషులకు బాగా నప్పుతుంది. దీనిలో 1.47 అంగుళాల సూపర్ అమోలెడ్ డిస్ ప్లే ఏర్పాటు చేశారు. ప్రకాశవంతమైన కాంతిలో కూడా చ్హాలా స్పష్టంగా అక్షరాలు కనిపిస్తాయి. 3 ఎన్ఎం ప్రాసెసర్ తో బ్యాటరీ జీవితాన్ని తెలుసుకోవచ్చు. బయోయాక్టివ్ సెన్సార్ మీకు ఆరోగ్యం, ఫిట్ నెస్ విషయాలను అందిస్తుంది. డ్యూయల్ జీపీఎస్ ఫీచర్ తో లొకేషన్ ను ట్రాకింగ్ చేసుకోవచ్చు. కెమెరా, కాల్స్, పాల్ డిటెక్షన్ తదితర ఫీచర్లు ఉన్నాయి. ఈ వాచ్ ను అమెజాన్ లో రూ.32,499కి కొనుగోలు చేయవచ్చు.







# సినిమా చిత్రం



సౌత్‌లో పాపులరై, బాలీవుడ్ ని ఏలాలని కలలు గంది ప్రగ్య జైశ్వాల్. ఈ బ్యూటీ ఇటీవల కొంతకాలంగా ముంబైలో సెటిలైంది. అక్కడ తన స్నేహితురాళ్లు మంచు లక్ష్మీ ప్రసన్న, రకుల్ ప్రీత్ లతో కలిసి కెరీర్ వేటలో బిజీ బిజీగా ఉంది. ఇదే సమయంలో హైదరాబాద్ కనెక్షన్స్ ని ప్రగ్య విడిచిపెట్టడం లేదు. తెలుగు పరిశ్రమలో అంది వచ్చే ఏ అవకాశాన్ని వదులుకోవడం లేదు. నటిగా తనను తాను నిరూపించుకునేందుకు ఈ భామ ఇప్పటికే చాలా దూరం ప్రయాణించింది. పోరాటం సాగించింది. దశాబ్ధ కాలంగా అనుకున్నది సాధించడమే ధ్యేయంగా ముందుకు సాగుతోంది. టాలీవుడ్ లో తనదైన ముద్ర వేయాలని తపించిన ఈ భామ కొన్ని అరుదైన అవకాశాలను అందుకుంది. ఆరంభం కంచెలో నటనకు ఆస్కారం ఉన్న పాత్రను అందుకుంది. వరుణ్ తేజ్ డెబ్యూ మూవీకి ప్రగ్య ప్రధాన ఆకర్షణగా మారింది. కానీ ఆ తర్వాత దానిని మరో స్థాయికి తీసుకెళ్లాల్సి ఉండగా, అగ్ర హీరోల సినిమాల్లో గ్లామరస్ పాత్రలకు పరిమితమైంది. ఎన్బీకే సరసన అఖండ, డాకు మహారాజ్ లాంటి భారీ చిత్రాలలో నటించిన ప్రగ్య జైశ్వాల్,

## మైండ్ బ్లాక్ చేసిన ప్రగ్య బ్యాక్ లెస్ ఫోజ్



సల్మాన్ తో కిసీ కా భాయ్... లాంటి పరిధి తక్కువ ఉన్న పాత్రల్లో మెరిసింది. బాలయ్యతో రెండు సినిమాలు కమర్షియల్ విజయాలు అందుకున్నా బోల్డ్ పెర్ఫామర్ గా తన గుర్తింపును పరిమితం చేసాయి. తన ఎంపికల గురించి నిజాయితీగా అంగీకరించే ప్రగ్య జైశ్వాల్ తదుపరి మరో పెద్ద అవకాశం కోసం ప్రయత్నిస్తోంది. ఈ గ్యాప్ లో అభిమానులకు సోషల్ మీడియాల ద్వారా టచ్ లో ఉంది. ప్రగ్య నిరంతర బోల్డ్ ఫోటోషూట్లు ఇన్‌స్టాలో వైరల్ గా దూసుకెళు తున్నాయి. తాజాగా ఈ భామ బ్యాక్ లెస్ ఫోజ్ లో చెలరేగిపోయిన ఫోటోగ్రాఫ్స్ ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి.



ప్రగ్య ఖరీదైన బ్లేజర్ ధరించి, తనదైన స్టైల్ లో వీపందం ప్రదర్శించింది. చూపులు తిప్పుకోనివ్వని ఈ లుక్ కుర్రకారు గుండెల్ని మరిగిస్తోంది. అఖండ 2 , టైసన్ నాయుడు లాంటి భారీ చిత్రాల్లో ప్రగ్య నటిస్తోంది.

## దీ ప్యారడైజ్ స్టన్నింగ్ లుక్.. వైల్డ్ నాని వెనక్కి తగ్గేలా లేడు

నేచురల్ స్టార్ నాని, 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో రూపొందుతున్న సినిమా ది ప్యారడైజ్. మ్యాడ్ మ్యాక్స్ స్టైల్ షేడ్స్‌తో మిక్స్ చేసిన మాస్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమాపై మొదటి నుంచి ఆసక్తి నెలకొంది. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతోన్న ఈ చిత్రాన్ని మేకర్స్ భారీ స్థాయిలో ప్లాన్ చేస్తుండటంతో, ప్రతి చిన్న అప్డేట్ మీదా ప్రేక్షకుల్లో, అభిమానుల్లో ప్రత్యేక ఉత్కంఠ నెలకొంటోంది. లేటెస్ట్ గా విడుదలైన నాని లుక్ పోస్టర్ ఆ ఆసక్తిని రెట్టింపు చేస్తోంది. మిషన్ గన్ తో, వీరుడిలా ముక్తంగా వర్షాన్ని తట్టుకుని నిలబడి ఉన్న నాని లుక్ సినిమాపై ఊహించని ఇంటెన్సిటీని పెంచింది. ఈ విజువల్స్‌కి వెండితెరపై హై వోల్టేజ్ వైబ్ ఇవ్వడం గ్యారెంటీ. 1980ల కాలాన్ని బేస్‌గా తీసుకుని మ్యాడ్ మ్యాక్స్ శైలిలో తెరకెక్కుతోన్న ఈ మూవీకి విజువల్ మాసివ్ ఎక్స్‌పీరియన్స్ అనే ట్యాగ్ ఇప్పటికీ చక్కగా సెట్ అయ్యింది. %సూశ్రీంశీ =ఖుంఎ - ూ2జు%: సినిమా టోటల్ బడ్జెట్ ఎంతంటే.. ఈ సినిమాను ప్రొడక్షన్ పరంగా ఎంతో గ్రాండ్‌గా డిజైన్ చేస్తున్నారు. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల, నిర్మాత సుధాకర్ చెరుకూరి ఇద్దరూ సినిమా విజువల్ రిచ్‌గా ఉండేలా ఎక్కువ బడ్జెట్‌ను కేటాయించినట్లు సమాచారం.

బజ్ ప్రకారం ఈ సినిమా బడ్జెట్ సుమారు 110-120 కోట్లు వరకు ఉండే అవకాశం ఉంది. అన్ని భాషల్లో విడుదలవుతుండటంతో బిజినెస్ పరంగా కూడా భారీ ఆశలు పెట్టుకున్నారు. నాని ఇంతవరకు చేసిన సినిమాల్లో ఇదే అతిపెద్ద బడ్జెట్ ప్రాజెక్ట్ అవుతుందని టాక్. అయితే ఇటీవల ఓ



గాసిప్ హల్‌చల్ చేసింది. ఈ చిత్రం రిలీజ్ డేట్‌గా ప్రకటించిన 2026 మార్చి 26న మరో బడా ప్రాజెక్ట్.. రామ్ చరణ్-బుచిబాబు దర్శకత్వంలో తెరకెక్కనున్న సినిమా కూడా విడుదల కావచ్చని ప్రచారం జరిగింది. అంతే కాదు, అదే వారానికి ముందు రణ్‌బీర్ కపూర్ లవ్ అండ్ వార్, యశ్ 'టాక్సిక్' సినిమా కూడా రిలీజ్ కావడం వల్ల నాని తమ రిలీజ్ డేట్‌ను మార్చవచ్చునని చర్చ మొదలైంది. ఈ పోటీలో నిలబడటం కష్టమైపోతుందనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. అయితే మేకర్స్ ఆ గాసిప్స్‌కు నేటితో ఫుల్ స్టాప్ పెట్టారు. ఇంకా 365 రోజులు అంటూ నాని కొత్త పోస్టర్‌తో పాటు రిలీజ్ డేట్‌ను మరోసారి గుర్తు చేస్తూ అఫీషియల్‌గా 26.3.26 అని ప్రకటించారు. అంటే, ప్యారడైజ్ పోటీలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని స్పష్టమైంది. ఈ పోస్టర్ చూసిన తర్వాత నాని లుక్‌కి మెచ్చిపోయిన నెటిజన్లు నాని షాక్ ఇచ్చేలా ఉన్నాడు.. యాక్షన్‌తో మాస్ మసాలా ప్యారడైజ్ బాంబ్.. ఈసారి వైల్డ్ బాడితో అంటూ కామెంట్లు చేస్తున్నారు. మొత్తంగా చెప్పాలంటే, ప్యారడైజ్ నాని కెరీర్‌లోనే ఒక డిఫరెంట్ స్టెప్ అవుతుందని ఈ పోస్టర్ మరోసారి స్పష్టం చేసింది. రిలీజ్ డేట్‌పై గాసిప్స్ వచ్చినా, మేకర్స్ క్లారిటీ ఇచ్చారంటే సినిమా మీద ఎంత నమ్మకంతో ఉన్నారో అర్థం అవుతుంది. మరి, ఈ యాక్షన్ ఫెస్టివల్ ఎలా ఉంటుందో వచ్చే అప్డేట్స్ ను బట్టి అర్థమవుతుంది.

## మామ- అల్లుడుకి 2025 భలే కలిసొచ్చిందే!



2025 మామ-అల్లుడి కెరీర్ లో గొప్ప ఏడాదిగా మిగిలి పోతుందా? జీవితాంతం గుర్తు పెట్టుకునే గొప్ప సంవత్సరమా? అంటే అవుననే అనాలి. ఇంతకీ ఎవరా మామా అల్లుడు. ఏంటి వారి ప్రత్యేకత అంటే వివరాల్లోకి వెళ్లాల్సిందే. వాళ్లే విక్టరీ వెంకటేష్..అక్కినేని వార సుడు నాగచైతన్య. విక్టరీ వెంకటేష్ హీరోగా నటించిన -సంక్రాంతికి వస్తున్నాం -% పండగ సీజన్లో రిలీజ్ అయి ఎంత పెద్ద విజయం సాధించిందో తెలిసిందే. / వెంకటేష్ కెరీర్ లోనే తొలి సెంచరీ నమోదు చేయడమేగాకుండా ఆయన్ని ఏకంగా 300 కోట్ల క్లబ్ లో చేర్చింది. ఒక్క విజయం తో ఏకంగా చిరంజీవి, బాలయ్య, నాగార్జున లాంటి స్టార్లనే వెంకీ వెనక్కి నెట్టేసారు. అప్పటి వరకూ వెంకీ సినిమాలంటే 60-70 కోట్లు రావడం కూడా కష్టం ఉండేది. వెంకటేష్ తో సినిమా అంటే? మార్కెట్ పరంగా ఎన్నో అంశాలు పరిగణలోకి తీసుకోవాల్సి వచ్చేది.కానీ ఒక్క విజయంతో వెంకటేష్ స్టార్ డమ్ మూడింతలు రెట్టింపు అయింది. దీంతో ఆయన పారితోషికం కూడా భారీగా పెరిగింది. ఇక అల్లు నాగాచైతన్య కూడా - తండేల్ - తో 100 కోట్ల క్లబ్ లో కి అడుగు పెట్టిన సంగతి తెలిసిందే. రిలీజ్ కి ముందే సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. చైతన్య తొలి పాన్ ఇండియా రిలీజ్ కావడంతో? అతడు ఎంతో ఎగ్జైట్ మెంట్ తో ఎదురు చూసాడు. రిలీజ్ అనంతరం అతడి నమ్మకం నిలబడింది. ఇప్పటి వరకూ చైతన్య చాలా సినిమాలు చేసాడు. కానీ ఏవీ 80 కోట్లు వసూళ్లు టి వరకూ చైతన్య చాలా సినిమాలు చేసాడు. కానీ ఏవీ 80 కోట్లు వసూళ్లుదాటలేదు. - తండేల్ - ఏకంగా 100 కోట్లకు పైగా వసూళ్లు తేవడంతో అతడి ఆనందానికి అవధుల్లేవ్. ఈ సినిమా విజయం విషయంలో నాగార్జున ఎంత సంతోషంగా ఉన్నారు? అన్నది చెప్పాల్సిన పనిలేదు. అలా వెంకీ-చైతన్య 2025లో సెంచరీలో నమోదు చేసారు.

## మిరాయ్.. ఇదేం మ్యాజిక్ సజ్జా!

తెలుగు సినిమాల్లో చిన్న సినిమాలు పెద్ద సినిమాల్లా మారిపోతున్న ట్రెండ్‌కు తాజా ఉదాహరణగా నిలుస్తోంది 'మిరాయ్'. తేజా సజ్జా హీరోగా వస్తున్న ఈ సూపర్ యోధ కథపై, అఫిషియల్ టీజర్ రాకముందే ఓ మోస్తరు బజ్ కలగడమేకాదు, బుక్ మై షో లో 25 వేల మందికి పైగా ఇంటరెస్ట్ చూపించడం సినీ పరిశ్రమను కూడా ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇది ప్రమోషన్లు లేకుండా వచ్చిన ప్రీ రిలీజ్ హైప్ అనడం అతిశయోక్తి కాదు. / ఈరోజుల్లో పెద్ద హీరోల సినిమాలు సైతం రిలీజ్ తేదీ దగ్గర పడినా ఆసక్తిని రేపలేక పోతున్న తరుణంలో, ఓ చిన్న హీరో చేస్తున్న సినిమా ఇలా దూసుకుపోతుండటం వెనుక ఓ స్ట్రాంగ్ కాన్సెప్ట్, మంచి టైటిల్, అలాగే సైలెంట్ కానీ మార్మోగేలా డిజైన్ చేసిన ప్రెజెంటేషన్ ఉంది. గతేడాది రిలీజ్ అయిన టైటిల్ గ్లింప్స్‌లోనే ఇది సాధారణ సినిమా కాదన్న ముద్ర పడిపోయింది. అంతే కాదు, అప్పటి నుంచే 'ఇది వేరే లెవెల్ మూవీ అయిపోతుంది' అన్న నమ్మకం మొదలైంది. తేజా సజ్జా క్రేజ్ కు మరొక ముఖ్య కారణం 'హనుమాన్'. ఆ సినిమా తో అతను పెద్దగా ప్రమోషన్స్ లేకుండానే బ్లాక్ బస్టర్ కొట్టేశాడు. ఇప్పుడు ఆ రూట్లోనే మిరాయ్ కూడా సైలెంట్ గానే తన మార్క్ ను చూపెడుతోంది. తక్కువ ఖర్చుతో, అధిక నమ్మకంతో చేసిన సినిమా ఎలా హైప్ క్రియేట్ చేయాలో చూపించిన 'హనుమాన్' తరహా హిట్, మళ్లీ రిపీట్ కావొచ్చన్న టాక్ ఇండస్ట్రీలో స్పష్టంగా వినిపిస్తోంది. సినిమాలో ఏ పాత్రలు ఎలా ఉంటాయో అధికారికంగా బయటకు రాకపోయినా, 'సూపర్ యోధ' కాన్సెప్ట్ చుట్టూ మలచిన ప్రెజెంటేషన్ ఒక అడుగు ముందే ఉంది. సాధారణ సూపర్ హీరోలతో పోల్చుకుంటే మిరాయ్ ఓ ప్రాచీన భావనతో మిక్స్ చేసిన కథగా




వుంటుందనే ఊహలు ఇప్పటికే సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. వీటికి తోడు, తేజా ఎంచుకుంటున్న స్క్రిప్ట్ లైన్ చాలా ఇంట్రెస్టింగ్ గానే ఉండటం వల్ల ప్రేక్షకుల్లో ఈ ఫిల్మ్ పై ఒక ఆసక్తి పెరుగుతోంది. ఇక మిరాయ్ 2025లో బాక్సాఫీస్ వద్ద సైలెంట్ గానే వచ్చి సెన్సేషన్ క్రియేట్ చేస్తుందా అన్నది హాట్ టాపిక్ గా మారింది. 'ద రాజాసాబ్', 'వార్ 2' లాంటి పెద్ద సినిమాల మధ్య ఓ చిన్న హీరో సినిమా ఇలా తన స్థానం సంపాదించుకోవడం మామూలు విషయం కాదు. ఇది ఇండస్ట్రీలో కథల ఆధారిత విజయాలకు మార్గం చూపించగల శుభ సంకేతంగా కూడా చెప్పొచ్చు. అయితే టీజర్ విడుదలయ్యాక ఈ హైప్ నిలబడుతుందా? పెరుగుతుందా అనేది మరో కీలకం విషయం. మరి తేజా సజ్జా కష్టానికి అదృష్టం ఎంతవరకు సహకరిస్తుందో చూడాలి.

## ఎన్టీఆర్ మూవీ వాయిదా... నీల్ పబ్లిసిటీ స్టంటా?



ఎన్టీఆర్ ప్రస్తు తం 'దేవర'ను జపాన్‌లో ప్రమోట్ చేస్తున్నాడు. గత మూడు రోజులుగా ఎన్టీఆర్ అక్కడ బిజీ బిజీగా ఉన్నాడు. ఇప్పటికే వేసిన పలు ప్రివ్యూ షో లకు పాజిటివ్ రెస్పాన్స్ దక్కింది. దాంతో దేవర సినిమాను భారీ ఎత్తును జపాన్‌లో విడుదల చేయబోతున్నారు. మరోవైపు ఎన్టీఆర్ తదుపరి సినిమాను ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో చేస్తున్న విషయం తెల్సిందే. ఈ సినిమాకు డ్రాగన్ అనే వర్కింగ్ టైటిల్‌ను ఖరారు చేశారనే వార్తలు వస్తున్నాయి. కొన్ని రోజుల క్రితం డ్రాగన్ సినిమాను ప్రశాంత్ నీల్ ప్రారంభించాడు. భారీ యాక్షన్ సన్నివేశంను ఎన్టీఆర్ లేకుండానే షూట్ చేశాడు. రామోజీ ఫిల్మ్ సిటీలో వేసిన భారీ సెట్‌లో డ్రాగన్ యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ జరిగింది. త్వరలో కొత్త షెడ్యూల్‌ను ప్రారంభించబోతున్నారు. ప్రశాంత్ నీల్, ఎన్టీఆర్ కాంబోలో మూవీ కోసం దాదాపు ఐదేళ్లుగా అభిమానులు ఎదురు చూస్తున్నారు. కేజీఎఫ్, సలార్ సినిమాలతో ప్రశాంత్ నీల్ పాన్ ఇండియా స్టార్ దర్శకుడిగా మంచి గుర్తింపు దక్కించుకున్నాడు. అందుకే ఎన్టీఆర్‌తో చేస్తున్న డ్రాగన్ సినిమాకు అంచనాలు భారీగా ఉన్నాయి. సినిమా షూటింగ్ ప్రారంభించకుండానే ఎన్టీఆర్ డ్రాగన్ సినిమాను 2026 సంక్రాంతి కానుకగా జనవరి 9న విడుదల చేయబోతున్నట్లు ప్రశాంత్ నీల్ అధికారికంగా ప్రకటించాడు. కానీ తాజాగా సినిమా సంక్రాంతి బరి నుంచి తప్పుకుందనే వార్తలు వస్తున్నాయి. ఎన్టీఆర్ వంటి పెద్ద స్టార్‌తో భారీ బడ్జెట్ సినిమాను తీయాలని అనుకున్నప్పుడు కనీసం ఏడాది మేకింగ్‌కే పడుతుంది. అలాంటప్పుడు ఎలా ప్రశాంత్ నీల్ ఈ సినిమాను 2026 జనవరిలో విడుదల చేస్తామని ప్రకటించాడని ప్రశ్నిస్తున్నారు. మరికొందరు మాత్రం ఇది అంతా పబ్లిసిటీ స్టంట్ అంటూ వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రశాంత్ నీల్ కేజీఎఫ్ సినిమా నుంచి తీసుకుంటే ప్రతి సారి వాయిదా వేస్తూ వచ్చాడు. కేజీఎఫ్ 2తో పాటు సలార్ 1 ను వాయిదాలు వేసిన తర్వాతే విడుదల చేశాడు. సలార్ 2 ను ఎప్పుడు విడుదల చేసేది క్లారిటీ ఇవ్వడం లేదు. ఎప్పటికి సినిమాను విడుదల చేసేది ప్రశాంత్ నీల్ నుంచి స్పష్టత లేకపోవడంతో ప్రభాస్ అభిమానులు జుట్టు పీక్కుంటున్నారు. సలార్ 2 గురించి ఎలాంటి అప్డేట్ లేకుండానే ఎన్టీఆర్ డ్రాగన్‌ను సంక్రాంతికి అంటూ ప్రశాంత్ నీల్ నుంచి వచ్చిన ప్రకటనను చాలా మంది విశ్వసించలేదు. ఎన్టీఆర్ అభిమానులు ఆశలు పెట్టుకున్నా ఎక్కువ శాతం మంది ఆ తేదీకి ఎన్టీఆర్ సినిమా రావడం అంటే కచ్చితంగా అద్భుతం అనే అభిప్రాయంను వ్యక్తం చేశారు. ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ సినిమాను జనవరి బరి నుంచి తప్పించడానికి విజయ్ జన నాయగన్ అంటూ ప్రచారం చేస్తున్నారు. ఇప్పటి వరకు ఎన్టీఆర్ షూటింగ్ లో జాయిన్ కాలేదు. భారీ యాక్షన్ సన్నివేశాలతో పాటు, పాటలు, కీలక టాకీ పార్ట్ షూటింగ్ చేయాల్సి ఉంది. ఇంత షూటింగ్ ఉండగా జనవరిలో సినిమాను విడుదల చేయడం సాధ్యం కాదని ప్రశాంత్ నీల్‌కి తెలుసు. అయినా ఆయన పబ్లిసిటీ కోసమే ఇలా సినిమాల విడుదల తేదీలను ప్రకటిస్తాడు అంటూ కొందరు కామెంట్ చేస్తున్నారు. అసలు విషయం ఏంటి అనేది ఆ ప్రశాంత్ నీల్‌కే తెలియాలి. ఈ సినిమా కొత్త విడుదల తేదీ ఎప్పుడు అనేది చూడాలి.

## 100కోట్ల డిజాస్టర్ తరువాత మరో లక్కీ ఛాన్స్?

సౌత్‌లో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటిగా గుర్తింపు పొందిన కీర్తి సురేష్‌కు బాలీవుడ్ ఎంట్రీ పెద్ద నిరాశను మిగిల్చింది. అట్లీ దర్శకత్వం వహించిన తమిళ బ్లాక్‌బస్టర్ 'తెరి' ఆధారంగా తెరకెక్కించిన హిందీ చిత్రం బేబీ జాన్. అయితే ఈ సినిమా ద్వారా ఆమె హిందీ పరిశ్రమలోకి అడుగుపెట్టింది. ఇందులో ఆమెకు వన్ ఆఫ్ ది లీడ్ పాత్రే అయినా, సినిమా ఫెయిల్యూర్‌తో పాటు ఆమె నటన కూడా విమర్శలు ఎదుర్కొంది. / వరుణ్ ధవన్, జాకీ ష్రాఫ్ లాంటి స్టార్‌లతో కూడిన భారీ బడ్జెట్ మూవీ అయినా, కేవలం రూ.39.28 కోట్లే వసూలు చేయడం అందరికి షాక్ ఇచ్చింది. ఇక దాదాపు రూ.160 కోట్ల బడ్జెట్ ఉన్న ఈ చిత్రానికి భయంకరమైన లాస్ కలిగించింది. ముఖ్యంగా కీర్తి సురేష్ పోషించిన డాక్టర్ మీర వర్మ పాత్ర ప్రేక్షకులలో ఎమోషనల్ కనెక్షన్ రాకపోవడం గమనార్హం. ఆమె నటనపై కూడా విమర్శలు వచ్చాయి. మహానటితో మెప్పించిన ఆమె ఈ సినిమాలో మెరుగ్గా కనిపించలేదన్న అభిప్రాయం స్పష్టంగా వ్యక్తమైంది. ఈ నేపథ్యం చూస్తే, బాలీవుడ్‌లో ఆమె ప్రయాణం ప్రారంభమవకముందే ముగిసినట్టేనా అనే అనుమానాలు కలుగడం సహజం. గతంలో కొంతమంది సౌత్ బ్యూటీలు బాలీవుడ్ లో క్లిక్కయిన కూడా ఎక్కువ కాలం నిలవలేదు. అలాంటిది ఫస్ట్ సినిమాకే 100 కోట్లు నష్టాలు రావడంతో అమ్మడిపై ఎవరు ఫోకస్ చేయరని కథనాలు వచ్చేశాయి. కానీ తాజాగా వస్తున్న ఓ వార్త మాత్రం ఆమె కెరీర్ పై కొత్త ఆసక్తిని రేకెత్తిస్తోంది. బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్‌తో కీర్తి కలిసి నటించే అవకాశం ఉందట. ఇది తుది అఫీషియల్ కాకపోయినా, ఇందుకు సంబంధించి బాలీవుడ్ వర్గాల్లో చర్చ సాగుతోందని




సమాచారం. రణబీర్ కపూర్ ప్రస్తుతం లవ్ అండ్ వార్, రామాయణం, ధూమ్ 4 వంటి భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నా, ఒక కొత్త ఎమోషనల్ లవ్ స్టోరీ కోసం నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారని టాక్.

### ఆ ప్రాజెక్ట్‌కి కీర్తి ఎంపిక కావడం జరిగితే, ఆమెకు :

సినిమా టోటల్ బడ్జెట్ ఎంతంటే.. ఆ ప్రాజెక్ట్‌కి కీర్తి ఎంపిక కావడం జరిగితే, ఆమెబాలీవుడ్‌లో రెండో అవకాశం లభించనుంది. ఈసారి మాత్రం బలమైన స్క్రిప్ట్, మల్టీ లేయర్డ్ పాత్రతో ప్రేక్షకులను ఆకట్టుకునే అవకాశముంది. దక్షిణాదిలో తన ప్రూవన్ స్కిల్స్ ఉన్నప్పటికీ, బాలీవుడ్ ప్రేక్షకులకు కీర్తి సురేష్ నటన సరైన కాన్వాస్‌లో చూపించాల్సిన అవసరం ఉంది. రణబీర్ లాంటి వెర్సటైల్ నటుడితో కలిసి నటించడం ఆమె కెరీర్‌కు మళ్లీ ఊపునిస్తే ఆశ్చర్యం లేదు. ఇక బాలీవుడ్‌లో ఆమె మళ్లీ బౌన్స్ బ్యాక్ అవుతుందో లేదో చూడాలి.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com web:www.localguidenews.com,contact:8977761499